

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

కర్నూలు fb.com/vaartha

Published from Kurnool, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

21-10-2024 సోమవారం సంపుటి: 30 సంచిక: 263 పేజీలు: 10+4 వెల: 6.50




దిగ్గజ నేతలందరూ తొలిజాబితాలోనే

స్లీపర్ బస్, ఆటో ఢీ: 12 మంది మృతి

5లో


# నాలుగు నదుల అనుసంధానం

## • దక్షిణాది రాష్ట్రాలన్నింటికి ప్రయోజనం • విశ్వనగరంగా అమరావతి అభివృద్ధి • నిర్దిష్ట వ్యవధిలో పోలవరం పూర్తి • అవే ప్రభుత్వ లక్ష్యాలు: సిఎం చంద్రబాబు



**విజయవాడ అక్టోబరు 20 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో నాలుగు నదులను అనుసంధానిచ నున్నట్లు సిఎం చంద్రబాబు నాయుడు పునరుద్ఘాటించారు. రాష్ట్రంతో పాటు మొత్తం దక్షిణాధి రాష్ట్రాలన్నిటికీ సాగునీటి అందించే దిశలో ఈ ప్రయత్నం చేస్తామన్నారు. ఎక్స్ వేదికగా ఆయన పలు అంశాలను వెల్లడించారు. విశ్వ నగరంగా అమరావతిని అభివృద్ధి చేయటం, పోలవరాన్ని నిర్దిష్ట వ్యవధిలో పూర్తి చేయటం పారిశ్రామిక రంగంలో ఏపీని దిగ్గజంగా నిలబెట్టడం పేదరికం లేని పరిస్థితులను సృష్టించటం తమ ప్రభుత్వ లక్ష్యాలని స్పష్టం చేశారు. అమరావతి పునర్నిర్మాణ పనులను ప్రారంభించామని, వేగంగా వీటిని పూర్తి చేస్తామన్నారు. 1631 రోజులు పాటు రాజధానిని కాపాడుకోవడం కోసం రైతులు ఉద్యమం చేశారు. విధ్వంసం పోయింది. నిర్మాణం ప్రారంభమైంది. విధ్వంసం శాశ్వతం కాదు అరాచకం శాశ్వతం కాదు. మనం చేసే మంచి పనులే శాశ్వతం. దేశ చరిత్రలో అమరావతి ఒక్కటే సుందరంగా ఉంటుంది.

గత పాలకులు చేసిన విధ్వంసంతో నిలిచిన పనుల వల్ల రూ.7వేల కోట్లతో పనులు ప్రారంభిస్తాం. కేంద్రం రూ.15 వేలకోట్లు అందించేందుకు ముందు కొచ్చింది. మంత్రులు, ఎమ్మెల్యేలు ఆల్ ఇండియా అధికారులు న్యాయమూర్తుల కోసం రెసిడెన్షియల్ టవర్స్ పూర్తి చేస్తాం. అనుకున్న సమయానికి నిర్మాణాలు పూర్తి చేస్తాం. 8603 కి.మీ సీఆర్డీయే 217 చ.కి.మీ పరిధిలో రాజధాని ఉంటుంది. 16.9 చ.కి పరిధిలో కోర్ కేపిటల్‌న ఉంటుంది. ఇదంతా అభివృద్ధి చేసేందుకు అమరావతి ప్రాంతంలో 183 కి.మీతో ఒఆర్ఆర్ వస్తుంది. దేశంలో ఎపి నెంబర్ వన్‌గా ఉండాలన్నది నాకల. కష్టాలు చూసి పారిపోయేవాడిని కాదు. రాష్ట్రంలో అభివృద్ధిని పట్టాలెక్కిస్తున్నాం. ఇందులో అమరావతిని ప్రారంభించాం. పోలవరం 72 శాతం పూర్తి చేస్తే వాళ్లొచ్చాక డయాఫ్రం వాల్ దెబ్బతీశారు. గోదావరి కృష్ణా పెన్నా నదులును అనుసంధానం చేస్తాం. రాష్ట్ర భవిష్యత్తుకు 2047 విజన్ డాక్యుమెంట్ తయారు చేస్తున్నాం. 2000 సంవత్సరం కంటే ముందు విజన్ 2020 అంటే ఎగతాళి చేసి 420 అన్నారు. కానీ విమర్శించిన వాళ్లే 420లు అయ్యారు. నావిజన్ ఏంటో 420 లకు అర్థంకాదు. తెలీదు.

ప్రపంచంలోనే తెలుగువారు అగ్రగామిగా ఉండాలన్నది నా ధ్యేయం, మీ ఆదాయాలు పెంచుతాం. ప్రతి ఇంటి నుండి ఒక పారిశ్రామిక వేత్త రావాలి. ఒకప్పుడు థింక్ గ్లోబల్ యాక్ట్ లోకల్ ఇప్పుడు థింగ్ గ్లోబల్ యాక్ట్ గ్లోబల్ గా ఉండాలి. గత ఐదేళ్లు ఏ రాక్షసుడు ఎప్పుడు వస్తాడో తెలియక ప్రజలు భయంతో బతికారు. కానీ ఇప్పుడు ప్రజల స్వేచ్ఛగా ఆనందంగా ఉన్నారు. ప్రజలు ఇచ్చిన గెలుపుతో రాష్ట్ర పరపతి పెరిగింది. టిడిపి, జనసేన, బిజెపికలిసి పోటీచేశాయి. మేం ఆలోచించింది కేవలం రాష్ట్రాన్ని పరిరక్షించుకోవాలని. రాష్ట్ర భవిష్యత్తు కాపాడుకోవాలని నిర్ణయం తీసుకున్నాం. నా రాజకీయ జీవితంలో చూడని విజయాన్ని ప్రజలు ఇచ్చారు. రాష్ట్రం నుండి భూతం పోయిందని ఏమరపాటుగా ఉండకుండా ఆ భూతాన్ని శాశ్వతంగా దూరం చేయాలి అని సిఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు.



ఆదివారం ప్రకాశం బ్యారేజీ 70 గేట్లు ఎత్తివేసి నీటిని విడుదల చేస్తున్న దృశ్యం

# కృష్ణమ్మ వరద పరవళ్లు

## ప్రకాశం బ్యారేజ్ 70 గేట్లు ఎత్తి నీటి విడుదల

**విజయవాడ అక్టోబరు 20 ప్రభాతవార్త ప్రతినిధి:** ఎగువ ప్రాంతాల్లో కురిసిన వర్షాలతో కృష్ణానదికి వరద పోటెత్తుతోంది. దీంతో అధికారులు ప్రకాశం బ్యారేజీ 70 గేట్లను ఎత్తిదిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. మొత్తం 1.18 లక్షల క్యూసెక్కుల నీరు విడుదలవుతోంది. భారీ మొత్తంలో నీటి ప్రవాహం ఉండటంతో నదీ పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. ఎపిలో పలు జిల్లా మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి, బంగాళా ఖాతం మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది.

# చర్చకు నేను రెడీ.. మీరు?

## వైసిపి నాయకులకు మంత్రి కొండపల్లి సవాల్

### గొర్లలో డయేరియాతో మరణించింది ఒక్కరే

### జగన్ పాలనలో ఆరోగ్యశ్రీకి నిధులే లేవు: మంత్రి కొండపల్లి శ్రీనివాస్



ఆదివారం మీడియాతో మంత్రి కొండపల్లి శ్రీనివాస్

**విజయనగరం, అక్టోబరు 20 ప్రభాతవార్త ప్రతినిధి:** వైద్య రంగంలో గత ఐదేళ్ల వైఎస్సార్సీ పాలనలో జగన్ ఏం చేశారో, ఇప్పుడు ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఏం చేసిందో, ఏం చెయ్యగలుగుతోందో అనే దానిపై చర్చించేందుకు తాను రెడీగా ఉన్నానని, ఎవరైనా రాగలరా అని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ వైఎస్సార్సీ నాయకులను ఛాలెంజ్ చేశారు. గొర్ల మండలం గొర్ల గ్రామంలో డయేరియాకి సంబంధించి వైఎస్సార్సీ నాయకులు చేస్తున్న విమర్శలు, ఆరోపణలపై మంత్రి కొండపల్లి తీవ్రంగా స్పందించారు. ఈమేరకు ఆదివారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగన్‌తో పాటు వైఎస్సార్సీ నాయకుల తీరును దుయ్యబట్టారు. నిజానికి గొర్ల గ్రామంలో డయేరియాతో మృతి చెందినది కేవలం ఒక్కరేనని ఆయన పునరుద్ఘాటించారు. కానీ పక్క గ్రామాల్లో వేర్వేరు కారణాలతో మృతి చెందిన వారిని కూడా గుర్ల డయేరియా ఖాతాలో వేసేస్తున్నారని కొండపల్లి విమర్శించారు. గొర్లలో డయేరియాతో పదకొండు మంది మృతి చెందారని వైఎస్సార్సీ నాయకులు అబద్ధాలు చెబుతున్నారని ఆయన ఆక్షేపించారు.

కూటమి ప్రభుత్వం వైద్య సేవలకు సంబంధించి 18 వందల కోట్ల బకాయి ఉందని జగన్ అంటున్నారని, నిజానికి ఈ బకాయి ఆయన నిర్వాకమేనని కొండపల్లి ఎద్దేవా చేశారు. జగన్ పాలనలో ఆరోగ్యశ్రీకి నిధులు విడుదల చేయలేదని, ఆ కారణంగానే ప్రైవేటు ఆస్పత్రులు ఆరోగ్యశ్రీ సేవలు నిలిపివేశాయని పేర్కొన్నారు. అంతేకాకుండా ప్రభుత్వ ఆస్పత్రుల్లో పనిచేసే ఉద్యోగులకు జగన్ ప్రభుత్వం జీతాలు కూడా ఇవ్వలేదని ఆరోపించారు. వాస్తవాలు ఇలా ఉంటే జగన్ దానికి మసి పూసి మారేడుకాయ చేస్తూ తన చేతికి మట్టి అంటకుండా తన పాపాన్ని కూటమి ప్రభుత్వంపై నెడుతున్నారని విమర్శించారు. జగన్ పాలనలో 15వ ఆర్థిక సంఘం ద్వారా వచ్చినదెంత, ఖర్చు పెట్టినదెంత అని కొండపల్లి ఈ సందర్భంగా ప్రశ్నించారు.

గుర్ల గ్రామంలో నెలకొన్న పరిస్థితులపై సిఎం >>2

## గొర్లలో మరణాలపై ఐఎఎస్ విచారణ

**విజయవాడ అక్టోబరు 20 ప్రభాతవార్త ప్రతినిధి:**వి జయనగరం జిల్లా చీపురుపల్లి నియోజకవర్గం గొర్లలో అతిసారంతో 8 మంది చనిపోయిన ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు మరోసారి సమీక్ష నిర్వహించారు. ప్రస్తుతం గ్రామంలో ఉన్న పరిస్థితిని, బాధిత ప్రజలకు అందుతున్న వైద్య సాయాన్ని అధికారుల ద్వారా తెలుసుకున్నారు. డయేరియా వల్లనే మరణాలు అనే అంశంపై వైద్య శాఖ అధికారులతో మాట్లాడారు. వైద్య శిబిరాలు ఏర్పాటు చేశామని సురక్షిత తాగు నీరుఅందజేస్తున్నామని జిల్లా అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. >>2

# కొండపై అనధికార 'పిఆర్‌ఒ'ల హవా!

## పట్టుకుంటే దొంగలు... లేకుంటే దర్జా దొరలు

### ప్రైవేట్ పిఆర్‌ఒల కట్టడి ఏదీ!?

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** దేవుని దర్శనాలకు తమ వారికి, అనుచరులకు సిఫార్సు చేసే ప్రజాప్రతినిధులు,ప్రముఖుల లేఖలను తిరుమల తిరుపతి దేవస్థానం సంబంధిత కార్యాలయంలో సమర్పించేందుకు పలువురు ఘనాపాఠి వ్యక్తులు 'పిఆర్‌ఒ'ల పేరుతో తిరుమలలో చలామణి అవుతున్నారు. కొన్ని సందర్భాల్లో ఈ పిఆర్‌ఒలు చెప్పిందే వేదంగా కూడా ఇక్కడ జరిగిపోతోంది. వీరికి ఎలాంటి గుర్తింపు కార్డులుగానీ, అధికారికంగా నియామకాలు గానీ వుండవు. అయినా పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపిలు, ఎంఎల్‌సిల పేరుపై వీరు పెత్తనం చేస్తుంటారు. సిఫార్సుచేసిన వ్యక్తులకు వసతి గదులు ఇప్పించడంనుండి చివరకు దర్శనాల టిక్కెట్లు మంజూరు చేయించడం, దేవుని ప్రసాదాలు ఇవ్వడం తిరిగి వాళ్లు వెళ్లే వరకు వీరిదే పైచేయిగా కనిపిస్తుంటుంది. ఇంతకీ వీరెవరికైనా తమవారే అని సర్టిఫికెట్ ఇచ్చే ప్రజాప్రతినిధులు చాలా తక్కువే అని చెప్పాలి. ఏదో తమను కలిసి టిక్కెట్లు,దర్శనాలు వ్యవహారం మేం చూసుకుంటాం అని చెబితే చాలు.. ఆ ప్రముఖులకు నమ్మకస్తులుగా మెలగి ఆ తరువాత వీరివ్యవహారం చక్కబెట్టుకోవడంలో సిద్ధహస్తులుగా తయారైపోతున్నారు. ఇలాంటి వాళ్లు గత కొన్ని దశబ్ధాలుగా తిరుమలకొండపై పెత్తనం చేస్తూనే ఉన్నారు. గతంలోనూ పిఆర్‌ఒల పేరుతో కొందరు సిఫార్సు >>2

## ఏటికొప్పాక, కొండపల్లి కళాకారులకు

# తగిన సాయం

## డిప్యూటీ సిఎం పవన్ హామీ

### అంకుడు, తెల్లపాణి చెట్లు విరివిగా పెంచాలని సూచన



**విజయవాడ,అక్టోబరు 20,ప్రభాతవార్త ప్రతినిధి:** ఏటికొప్పాక బొమ్మల తయారీకి ముడి సరుకు అయిన అంకుడు కర్ర,కొండపల్లి బొమ్మలకు అవసరమయ్యే తెల్లపొణికిచెట్లను విస్తారంగా పెంచా లని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అధికారులను ఆదేశించారు. బొమ్మల తయారీదారులు కర్ర లభ్యత సమస్యను పవన్ దృష్టికి తీసుకెళ్లారు. కళాకారులకు అందుబాటులో ఉండేలా అంకుడు,తెల్ల పొణికి చెట్లు పెంచడానికి తగిన ప్రణాళికలు సిద్ధం చేయాలని పంచాయితీరాజ్,గ్రామీణాభివృద్ధి శాఖల అధికారులకు సూచించారు. ఆయన అధికారులతో వర్చువల్‌గాను, అందుబాటులో ఉన్నవారితో నేరుగా మాట్లాడారు.

ఉపాధి హామీ పథకం పనుల్లో భాగంగా అంకుడు, తెల్ల పొణికి చెట్లు పెంచాలన్నారు. ఏటికొప్పాక, కొండపల్లి పరసరాల్లోఉన్న ప్రభుత్వ అటవీ, సామాజిక స్థలాల్లో వీటి పెంపకంపై దృష్టి సారించాలన్నారు. ఉప ముఖ్యమంత్రి ఆదేశాలకనుగుణంగా భవిష్యత్తు అవసరాలను పరిగణలోకి తీసుకొని కనీసం రెండు మూడుతరాలకు సరిపడా అంకుడు, తెల్ల పొణికి చెట్లను పెంచేలా పంచాయితీ రాజ్ శాఖ కమీషనర్ కృష్ణతేజ ఆదేశాలు జారీ చేశారు. ఆంధ్రప్రదేశ్ హస్త కళలను ప్రోత్సహించే దిశగా పవన్ పలు చర్యలు తీసుకొంటున్నారు. రాష్ట్ర అతిథులను సత్కరించేసందర్భంలో కళాకారులు తీర్చిదిద్దిన కళాకృతులను వారికి >>2

# కిరాతకుడి చేతిలో బలైన బాలిక



నిందితుడు విఘ్నేష్

## నిందితుడిని కఠినంగా శిక్షించాలంటున్న తల్లిదండ్రులు

### దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన సిఎం చంద్రబాబునాయుడు

**బద్వేలు, అక్టోబరు 20 ప్రభాతవార్త:** కడపజిల్లా, బద్వేలు పట్టణం రామాంజనేయనగర్‌కు చెందిన దస్తగిరమ్మపై విఘ్నేష్ అనే యువకుడు పెట్రోలు పోసి నిప్పంటించిన ఘటనలో చికిత్స పొందుతూ బాలిక మృతి చెందింది. రామాంజనేయనగర్‌కు చెందిన దంపతుల కుమార్తె దస్తగిరమ్మపై అదేవీధికి చెందిన జక్కల చంద్రశేఖర్, లక్ష్మిదేవమ్మల కుమారుడైన విఘ్నేష్‌లు ఇరువురికి పరిచయముండేది. అయితే బద్వేలు పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో విద్యాబోధన చేస్తున్న సమయంలో జక్కల విఘ్నేష్ తన చెల్లెలిని నిత్యం పాఠశాలకు తీసుకెళ్లేవాడు. అలా తీసుకెళుతున్న సమయంలో దస్తగిరమ్మను పరిచయం చేసుకున్నాడు. ఆ పరిచయం కొన్నిసంవత్సరాలుగాఉన్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో దస్తగిరమ్మతో పరిచయం పెంచుకున్న అతను ఇంట్లోవారికి తెలియకుండా రహస్యంగా మాట్లాడుతున్నట్లు తెలుస్తోంది. దస్తగిరమ్మ 10వ తరగతి పూర్తి అయిన తర్వాత పట్టణంలోని బీజేఎస్ఆర్ కళాశాలలో ఇంటర్మీడియట్ చదువుతోంది. దస్తగిరమ్మను ప్రేమిస్తున్నానని వెంటపడేవాడని, ఈ నేపథ్యంలో విఘ్నేష్ మరొక అమ్మాయిని ప్రేమ వివాహం చేసుకున్నట్లు తెలుస్తోంది. అయితే తర్వాత కూడా దస్తగిరమ్మతో మాట్లాడుతూ వచ్చేవాడని వీరిరువురి మధ్య పెళ్లి అనే అంశం తెరపైకి రావడంతో ఒక పథకం ప్రకారమే దస్తగిరమ్మను చంపాలని పథకం పన్నినట్లు ఎస్పీ తెలిపారు. దీని ప్రకారం కడప పెట్రోలు బంక్‌లో పెట్రోలు తీసుకుని బద్వేలుకు వచ్చి ఇరువురు కలుసుకునేందుకు గోపవరం సెంచరీ ప్లైవుడ్ వద్దకు వెళ్లారు. ముందు ఆలోచనతోనే వచ్చిన విఘ్నేష్ దస్తగిరమ్మపై లైంగిక దాడిచేసి అనంతరం పెట్రోలు పోసి నిప్పంటించినట్లు కడప జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు తెలిపారు. అక్కడి నుంచి విఘ్నేష్ పరారు కావడంతో అతనికోసం వేట మొదలు పెట్టి ఆదివారం అదుపులోకి తీసుకోవడం జరిగిందని,సంఘటనా స్థలంలో దొరికిన కొన్ని ఆధారాలు సేకరించామని పేర్కొన్నారు. నిందితుడిని కోర్టుకు హాజరు పరుస్తున్నట్లు ఆయన తెలిపారు.

**నిందితుడిని కఠినంగా శిక్షించాలి: బాధితురాలి తల్లిదండ్రులు**

దస్తగిరమ్మ మృతిపట్ల తల్లిదండ్రులు తీవ్ర ఆవేదనకు గురయ్యారు. నా బిడ్డను అనవసరంగా పొట్టన పెట్టుకున్నాడని అలాంటి వాడిని కఠినంగా శిక్షించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

**దిగ్భ్రాంతికి గురైన ముఖ్యమంత్రి చంద్రబాబు**

కడపజిల్లా, బద్వేలులోఇంటర్మీడియట్ విద్యార్థి మృతి చెందిన ఘటనపై సిఎం చంద్రబాబు దిగ్భ్రాంతికి గురయ్యారు. ఎంతో భవిష్యత్తు ఉన్న విద్యార్థిని ఒక దుర్మార్గుడి చేతిలో బలికావడం ఆవేదనకు గురిచేసిందన్నారు. ప్రత్యేక కోర్టులో కేసు విచారణ పూర్తిచేసి శిక్షపడేలా చూడాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు.

# డ్రోన్ సమ్మిట్‌కు అంతా రెడీ

## పున్నమి ఘాట్‌వద్ద భారీగా ఏర్పాట్లు

### విజయవాడలో రేపు, ఎల్లుండి ఘనంగా నిర్వహణ

### రానున్న జాతీయ, అంతర్జాతీయ నిపుణులు



**విజయవాడ అక్టోబరు 20 ప్రభాతవార్త ప్రతినిధి:** అభివృద్ధి,ఆర్థికాభివృద్ధికి కొత్త సాంకేతిక పరిజ్ఞానం ఎంతో తోడ్పడుతుంది అందులో భాగంగా ప్రపంచ వ్యాప్తంగా అన్ని రంగాల్లో విరివిగా వాడుతున్న సాధనం డ్రోన్లు. డ్రోన్లు పరిశ్రమలను విప్లవాత్మకంగా మారుస్తున్నాయి. ఇప్పుడు ఏదైనా వస్తువు ఆహారం కావాలంటే కేవలం ఒక క్లిక్ దూరంలోనే ఇంటికి వచ్చే కాలంలో ఉన్నాం. భవిష్యత్తులో ఇంటి కిందికి వెళ్లి వస్తువులు తెచ్చుకోవాల్సిన పని ఉండదు. అవే మన దగ్గరకి రియల్‌టైమ్‌లో వచ్చే సమయం వచ్చింది. ఇప్పటికే కొన్ని బహుళ జాతి సంస్థలు వస్తువుల డోర్ డెలివరీకి డ్రోన్‌లను అభివద్ధి చేస్తున్నాయి. తమ గిడ్డంఢి నుండి వస్తువులను కస్టమర్ ఇంటి వద్దకు పంపిణీ చేసే విధంగా డ్రోన్లను అభివృద్ధి చేస్తున్నాయి. డ్రోన్ల ద్వారా మన దైనందిన జీవితంలో అన్ని సేవలు ఎంతో సులభతరంగా అందే విధంగా సాంకేతికత అందుబాటులోకి వచ్చింది. ఇప్పటికే ప్రభుత్వాలు సమస్యాత్మక ప్రాంతాల్లో డ్రోన్లను వాడుతున్నారు. విజయవాడ వరదల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం విరివిగా డ్రోన్లను వాడి ఆహారం, మందులు పాలు, వాటర్ బాటిల్స్ తదితరమైన వస్తువులను ప్రజల ఇంటి వద్దనే అందించారు.

డ్రోన్లు వ్యవసాయం విపత్తు నిర్వహణ మరియు విభిన్న రంగాల్లోవిప్లవాత్మక మార్పులు తీసుకువస్తున్నాయి. డ్రోన్‌లు వ్యవసాయం నుండివిపత్తు నిర్వహణ వరకు అన్ని రంగాల్లో కొత్త అధ్యాయాన్ని ప్రారంభించాయి. ఊహించలేని వేగంతో పనిని పూర్తి చేస్తూ మన జీవితాలను సులభతరం చేస్తున్నాయి. సాంకేతికతను అందిపుచ్చుకోలేకపోతే వ్యక్తులైనా దేశాలైనా వెనుకబడిపోతాయనడంలో సందేహం లేదు. ఆ విధంగా అందిపుచ్చుకున్న వ్యవస్థలు ముందుకెళుతూ అభివృద్ధిని దిశా నిర్దేశం చేస్తున్నాయి. నేడు ఆ విధంగా చేస్తున్న వాటిలో డ్రోన్లు నేడు ముఖ్యపాత్ర వహిస్తున్నాయి. అందుకే ప్రపంచ వ్యాప్తంగా అన్ని రంగాల్లో విరివిగా వాడుతున్నారు. భారతదేశంలో డ్రోన్‌లక కేంద్రంగా అమరావతి అవతరిస్తుంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం డ్రోన్‌ల అభివృద్ధికి అన్ని విధాలా ప్రోత్సహించేందుకు ఎంతో ప్రాధాన్యత ఉన్న దృష్ట్యా ప్రభుత్వం ఈ నెల 22,23 తేదీల్లో అమరావతిలో జాతీయ స్థాయి వేదికగా అమరావతి డ్రోన్ సమ్మిట్ 2024ను పెద్ద ఎత్తున నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసింది. 22 న సాయంత్రం విజయవాడ పున్నమీ ఘాట్ బబ్బూరు గ్రౌండ్లో 5000 డ్రోన్లతో పెద్ద షోను నిర్వహిస్తున్నారు. ఈ సదస్సుకు జాతీయ అంతర్జాతీయ స్థాయిలో పేరొందిన వంద లాది మంది నిపుణులు రానున్నారు.వివిధ >>2


కర్నూలు వైద్యకళాశాలలో ఓపెన్ కేటగిరీ సీటొకటి ఖాళీగా ఉంచండి: హైకోర్టు

2లో


# ఇద్దరు టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థులు వెల్లడి

**విజయవాడ,అక్టోబరు20,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో రెండు పట్టభద్రుల శాసనమండలి నియోజకవర్గాల అభ్యర్థులను తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ప్రకటించారు. ఉమ్మడి కృష్ణా,ఉమ్మడి గుంటూరు జిల్లాల నియోజకవర్గ అభ్యర్థిగా మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్‌ను ప్రకటించారు.సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి అభ్యర్థిగా తెనాలి నియోజకవర్గం నుంచి పోటీ చేయాలని ఆలపాటి ఆశించారు, అయితే అధినేత ఆదేశాలమేరకు పోటీనుంచి తప్పుకున్నారు. ఈ సీటును జనసేనకు కేటాయించారు. ఈక్రమంలో ఆలపాటి శాసన >>2

## అమరావతి నిర్మాణానికి

# కేంద్ర సాయం

**విజయవాడ అక్టోబరు 20 ప్రభాతవార్త ప్రతినిధి:** రాజధాని అమరావతి నిర్మాణానికి నిధుల కేంద్ర ప్రభుత్వమే సమకూర్చనుంది. సిఆర్డీఎ వర్గాల సమాచారాన్ని అనుసరించి ఆ మొత్తంలో సుమారు రూ.13440 కోట్లు ప్రపంచ బ్యాంకు ఎడిబిల నుంచి కేంద్ర ఆర్థికశాఖ రుణంగా తీసుకుని సిఆర్‌డిఎకు ఇస్తుంది. రూ.15వేల కోట్ల ఆర్థిక సాయాన్ని అమరావతికి ఇస్తుంది.ఆ రెండు బ్యాంకులు చెరో 80 కోట్ల డాలర్ల చొప్పున రుణం ఇస్తున్నాయి. రూ.15వేల కోట్లలో బ్యాంకులు ఇచ్చేదిపోగా మిగతా మొత్తాన్ని కేంద్రం సమకూరుస్తుంది. బ్యాంకులకు రుణాన్ని కేంద్ర ప్రభుత్వమే తిరిగి చెల్లిస్తుంది. అమరావతి కేపిటల్ సిటీ డెవలప్‌మెంట్ ప్రొగ్రాంపేరుతో ప్రపంచబ్యాంకు, ఎడిబి ఆరుణం ఇస్తున్నాయి. దానికి సంబంధించిన వివరాలతో కూడిన పత్రాల్ని ప్రపంచ >>2



ఆదివారం వారణాసిలో జరిగిన కార్యక్రమంలో కంచి పీఠాధిపతి విజయేంద్ర సరస్వతి ఆశీర్వాదం అందుకుంటున్న ప్రధాని మోడీ

# తగిన సాయం

>> బహుమతులుగా అందిస్తున్నారు. ఏటి కొప్పాక, కొండపల్లి కళాకారులకు ముడిసరుకుతో పాటుగా, వారి ఉత్పత్తులకు జాతీయ స్థాయిలో మార్కెటింగ్ సదుపాయాన్ని కల్పిస్తామన్నారు. ఇంకా గిరిజన ప్రాంతాల ఆదివాసీ కళ, అలంకరణ వస్తువులకు చేయూతను అందిస్తామన్నారు. గతంలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కొండపల్లి బొమ్మల తయారీ పరిశ్రమకు అండగా నిలబడ్డారన్నారు. అతిథులకు అందించేందు కదిలే బొమ్మల తయారీ ప్రోత్సహించారన్నారు. అయితే 2019 నుంచి 2024 వరకు ఇప్పటి మాజీ సీఎం జగన్ హయాంలో కొండపల్లి, ఏటి కొప్పాక బొమ్మల తయారీ పరిశ్రమలకు తగిన ప్రోత్సాహం లేదన్నారు. తమ ప్రభుత్వంలో వారికి మంచి రోజులు చూపిస్తామన్నారు.

**ఎన్టీఆర్ జిల్లా జనసేన అధ్యక్షునిగా సామినేని ఉదయభాను**

ఎన్టీఆర్ జిల్లా జనసేన అధ్యక్షునిగా జగ్గయ్యపేట మాజీ ఎంఎల్ఏ, ప్రభుత్వ మాజీ విప్ సామినేని ఉదయభానును నియమించారు. ఈ మేరకు ఆదివారం జనసేన పార్టీ కార్యాలయంలో సామినేని ఉదయభానుకు నియామక ఉత్తర్వులు జెనసేన అధ్యక్షుడు, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ అందజేశారు. సుదీర్ఘ రాజకీయానుభవం ఉన్న సామినేని కాంగ్రెస్ పార్టీలో ఉన్నప్పుడు జగ్గయ్యపేట నియోజకవర్గం నుంచి రెండుసార్లు, వైకాంగ్రెస్ పార్టీలో ఒక పర్యాయం ఎంఎల్ఏ గెలుపొందారు. ఇటీవల సార్వత్రిక ఎన్నికల్లో వైకాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. తరువాత ఆయన జనసేనలోకి వచ్చారు. ఆదివారం సామినేని ఆధ్వర్యంలో ఎన్టీఆర్ జిల్లాకు చెందిన జగ్గయ్యపేట, నందిగామ, మైలవరం, విజయవాడ పశ్చిమ, తూర్పు నియోజకవర్గాలకు చెందిన భాను అనుచరులు భారీగా జనసేనలో చేరారు. ఎన్టీఆర్ జిల్లాలో భాను జనసేన అధ్యక్షునిగా పార్టీ పటిష్టతకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మంత్రి నాదెండ్ల మనోహర్, ఎంఎల్సి హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



ఆదివారం ఢిల్లీలో పర్యావరణ కాలుష్య నివారణకు తీసుకుంటున్న చర్యలను సమీక్షించిన ముఖ్యమంత్రి అతిశీ

# ఐఎఎస్ విచారణ

>> అయితే అసలు ఘటనకు కారణాలపై పూర్తి స్థాయి విచారణ జరపాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయించారు. దీనిలో భాగంగా సీనియర్ ఐఎఎస్ అధికారి కె.విజయానంద్‌తో మొత్తం ఘటనపై విచారణ జరిపించాలని సిఎం నిర్ణయించారు. మరణాలకు అసలు కారణం ఏంటి, ఆయా ప్రభుత్వ శాఖల పరంగా ఉన్న సమస్యలు ఏంటి అనేది తెలుసుకునేందుకు సమగ్ర విచారణ జరపాలని సిఎం భావిస్తున్నారు. ఆ ప్రాంతంలో నీటిని ఎప్పటికప్పుడు పరీక్షలకు సరఫరా చేయాలని సిఎం ఆదేశించారు. వైద్య శిబిరాలు కొనసాగించాలని సిఎం సూచించారు. వైద్య ఆరోగ్య శాఖ పంచాయతీ రాజ్ ఆర్ డబ్ల్యుఎస్ శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని సిఎం ఆదేశాలు ఇచ్చారు. ప్రజలకు ధైర్యం చెప్పి సమస్య పరిష్కారం అయ్యేవరకు వారికిఅండగా ఉండాలని సీఎం అధికారులను సూచించారు.

# చర్చకు నేను రెడీ.. మీరు?

>> చంద్రబాబు నిరంతరం తమను సంప్రదించడమే కాకుండా తగిన సూచనలు, సలహాలు ఇస్తున్నారని, ఇలాంటి పరిస్థితి గతంలో ఉందా అనికూడా ప్రశ్నించారు. లేనిపోని అబద్ధాలు, అవాస్తవాలతో ప్రజలను భయభ్రాంతులకు గురిచేసే వారిపై చర్యలు తీసుకునే అంశాన్ని కూడా పరిశీలిస్తామని ఆయన ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. గుర్ల గ్రామంలో డయేరియాతో మృతి చెందిన సదరు వ్యక్తి కుటుంబానికి నష్ట పరిహారం ఇచ్చే విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళతానని ఆయన పేర్కొన్నారు. గత పాలనలో డయేరియా వచ్చినప్పుడు ఎంత మంది ఎమ్మెల్యేలు, ఎంత మంది మంత్రులు వచ్చారు. వచ్చి ఏంచేశారు. ఏం చెయ్యగలిగారు అనే విషాలను కూడా పిలిస్తే ప్రజలకు మరింత వివరంగా పరిస్థితిని వివరిస్తామని మంత్రి కొండపల్లి తెలిపారు. టీడీపీ విజయనగరం పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షుడు కిమిడి నాగార్జున, విజయనగరం ఎమ్మెల్యే పూసపాటి అదితి గజపతి రాజు కూడా పాత్రికేయుల సమావేశంలో పాల్గొన్నారు.

# 'పిఆర్ఒల' హవా!

>> లేఖలను విఐపి బ్రేక్ దర్శనాలు, సుప్రభాతం, సుపథం దర్శనాల వ్యాపారం చేస్తూ విజిలెన్స్‌కు పట్టుబడిన వాళ్లూ ఉన్నారు. తాజాగా వైసిపి ఎంఎల్సి జకియాఖానం సిఫార్సు లేఖను తిరుమలలో విక్రే పిఆర్ఓగా కృష్ణతేజ ఉంటున్నాడనేది సమాచారం. ఆ వ్యక్తి బెంగుళూరుకు చెందిన చంద్రశేఖర్, శశికుమార్ అనే వ్యక్తులకు 6 విఐపి బ్రేక్‌దర్శనాలను 65వేలకు విక్రయించడం, ఆదివారం ఉదయం టిటిడి విజిలెన్స్ వింగ్ అధికారులు పట్టుకోవడం తెలిసిందే. అధికధరకు దర్శన టిక్కెట్లు అమ్ముడంతో స్వయంగా భక్తులే విజిలెన్స్‌కు ఫిర్యాదు చేయడం విశేషం. అయితే ఇలాంటి కేసులు దాదాపు తరచూ నమోదవుతూనే ఉంటాయి. ఇప్పుడు తిరుమలలో పిఆర్ఒల పేరుతో పెత్తనం చలాయించే వారిపై మరింతగా నిఘా ఉంచాల్సిన అవసరం ఉందని అధికార వర్గాల్లో చర్చ మొదలైంది.

**విఐపి బ్రేక్‌కు ఎంతో డిమాండ్!:**

సాధారణంగా కలియుగప్రత్యక్షదైవం ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని ప్రతిరోజూ దేశవిదేశాల నుండి లక్షలాదిమంది భక్తులు వచ్చి దర్శనం చేసుకుంటున్నారు. పలు రకాల దర్శనాల పేరుతో తిరుమలకు వస్తున్న శ్రీవారి భక్తులు వేకువజామున జరిగే సుప్రభాతం, తోమాల, అర్చన సేవలు ఆ తరువాత విఐపి బ్రేక్, శ్రీవాణి ట్రస్ట్ బ్రేక్ దర్శనాలకు మాత్రమే ఏడుకొండలవేంకటేశ్వర స్వామిని దగ్గరగా వీక్షించే భాగ్యం కలుగుతుంది. మిగిలిన అన్ని ఆర్జితసేవలు, సర్వదర్శనం, 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శనాలు, ఇతర ప్రత్యేక దర్శనాలు అన్నీ కూడా రాములవారిమేడ (లఘుదర్శనం), జయవిజయులు (మహాలఘు దర్శనం) లోనే దేవుని క్షణకాలం దర్శనం చేసుకుంటారు. మరి దేవుని దగ్గరగా దర్శనం చేసుకోవాలంటే విఐపి సిఫార్సులు తప్పనిసరి. దీన్ని అవకాశంగా తీసుకున్న కొందరు పిఆర్ఒల పేరుతో దళారీ అవతారాలు ఎత్తి తమ పబ్బం గడుపుకుంటున్నారు. దేవుని దగ్గరగా చూడాలని ప్రతి భక్తుడు తపన పడుతుంటాడు. అలాంటి అవకాశం వస్తే కొంత మొత్తం ఇచ్చుకునేందుకు సిద్ధపడుతుంటారు. విఐపి బ్రేక్ దర్శనం టిక్కెట్ 500రూపాయలు ఒక భక్తునికి చెల్లించాలి. అయితే దీన్ని పదిరెట్లు పెంచి విక్రయిస్తున్నారంటే దళారీల బాగోతం ఏంటనేది అర్థమవుతుంది. మరి తిరుమలకొండపై పదులసంఖ్యలో పిఆర్ఒల పేరుతో అనధికారికంగా పెత్తనం చేస్తున్న వారి ఆగడాలకు చెక్‌పెట్టడం ప్రస్తుతం టిటిడిలో నిజాయితీ, సేవాదృక్పధంతో వ్యవహరిస్తున్న ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి చేతుల్లోనే ఉందనేది భక్తుల్లో వినిపిస్తున్న వ్యాఖ్యలు. మరీ కొండపై ప్రైవేట్ పిఆర్ఒల పెత్తనం ఇలాగే కొనసాగిస్తారా?లేక వారికి గుర్తింపుకార్డులుంటేనే తగిన గౌరవం ఇస్తారా అనేది కూడా చూడాల్సిందే.

# ఢిల్లీలో పెరిగిపోతున్న వాయుకాలుష్యం

## హర్యానా, యుపిలే కారణమంటున్న ఢిల్లీ సర్కార్

**న్యూఢిల్లీ, అక్టోబరు 20:** దేశరాజధాని, పరిసర ప్రాంతాల్లో వాయుకాలుష్యం మరింతగా పెరుగుతోందని కేంద్ర కాలుష్యనివారణ సంస్థ ప్రకటించింది. నగరంలో వాయునాణ్యత అధ్వాన్న స్థితికి పడిపోయిందని, ఎయిర్ క్వాలిటీ సూచీ 292 పాయింట్లకు చేరిందని హెచ్చరించింది. ప్రధాని ప్రిన్సిపల్ కార్యదర్శి డాక్టర్ పికె మిశ్రా ఇందుకు సంబంధించి తక్షణ కార్యాచరణ అవసరమని హెచ్చరించారు. రోడ్లు, పాత్‌వేలు, బహిరంగప్రాంతాలు, రోడ్డుపక్కల దుమ్ముధూళి పెరుగుతుండటాన్ని కట్టడిచేయాలని ఆదేశించారు. వాయునాణ్యత క్షీణిస్తుండటంపై ఢిల్లీపర్యావరణశాఖ అత్యవసర సమీక్షను ఏర్పాటు చేసింది. ఢిల్లీ ఎన్సీఆర్‌ప్రాంతంలో వాయునాణ్యత అధ్వాన్న స్థితికి పడిపోయింది. మొత్తం 13 ప్రాంతాల్లో వాతావరణ కాలుష్యకారక హాట్ స్పాట్‌లు ఉన్నాయని గుర్తించారు. పర్యావరణ శాఖ ఏర్పాటుచేసిన గ్రీన్‌వార్‌రూమ్ ఈ హాట్ స్పాట్‌లను గుర్తించింది. ప్రభుత్వ ప్రజాపనుల శాఖ రోడ్లపై కళ్లాపి చల్లుతోంది. దుమ్ముధూళిని కట్టడిచేసేందుకే ప్రజాపనులశాఖ ప్రత్యేక వాహనాలను ఏర్పాటుచేసి నీళ్లతోకళ్లాపి చల్లుతూ వాయునాణ్యతను పెంచేందుకుకృషిచేస్తున్నది. ఈ వాయునాణ్యత పడిపోవడానికి కారణం యుపివైపునుంచి వస్తున్న వాహనాలేనని ఆమ్‌ఆద్మీపార్టీ ఆధ్వర్యంలోని ఢిల్లీప్రభుత్వం విమర్శించింది. ప్రత్యేకించి ఆనంద్ విహార్‌ప్రాంతంలో మరింతగా అధ్వాన్నంగా ఉందని వెల్లడించింది. ఈ ప్రాంతంలోనే ఆదివారం ఉదయానికి 454 పాయింట్లకు పెరిగిపోయిందని పర్యావరణ మంత్రి గోపాల్ రాయ్ పేర్కొన్నారు.

# అభ్యర్థులు వెల్లడి

>> మండలికి పోటీ చేసే అవకాశం కల్పించారు. ఇక ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాలకు పేరాబత్తుల రాజశేఖర్‌ను అభ్యర్థిగా ఖరారు చేసినట్లు టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు తెలిపారు. ఈ రెండు నియోజకవర్గాల నుంచి పార్టీ అభ్యర్థులను అత్యధిక మేజార్టీతో గెలిపించాలని ఆయన టిడిపి శ్రేణులకు విజ్ఞప్తి చేసారు.

# కర్నూలు వైద్యకళాశాలలో ఓపెన్ కేటగిరీ సీటొకటి ఖాళీగా ఉంచండి: హైకోర్టు

**విజయవాడ అక్టోబరు 20 ప్రభాతవార్త ప్రతినిధి:** కర్నూలు ప్రభుత్వ వైద్య కళాశాలలో ఓపెన్ కేటగిరీ చెందిన ఎంబిబిఎస్ సీటు ఒకటి మూడో రౌండ్ కౌన్సెలింగ్‌లో భర్తీ చేయకుండా ఉంచాలని ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం అధికారులను హైకోర్టు ఆదేశించింది. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్, జస్టిస్ చీమలపాటి రవితో కూడిన ధర్మాసనం ఉత్తర్వులిచ్చింది. హైకోర్టున్యాయవాది వై.నాగూర్ యాదవ్ తెలిపిన సమాచారాన్ని అనుసరించి షేక్ సానియా అఙా అనే యువతి నీట్ పరీక్షలో 626 మార్కులు సాధించారు. బిసి–ఇ కేటగిరి కింద వైద్యవిద్యలో ప్రవేశానికి దరఖాస్తు చేసుకున్నారు. ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం జారీ చేసిన సీట్ మ్యాట్రిక్స్ ప్రకారం, కర్నూలు ప్రభుత్వ వైద్య కళాశాలలో బిసి–ఇ సీట్లు 8 ఉన్నాయని, అందులో 7 సీట్లను మాత్రమే భర్తీ చేశారని, మిగిలిన సీటును జనరల్ ఓపెన్ మెరిట్ కేటగిరికి మళ్లించారంటూ ఆమె తనవారా హైకోర్టులో అత్యవసరంగా పిటిషన్ వేశారు. పిటిషనర్ తరఫున న్యాయవాది నాగూర్ యాదవ్ వాదనలు వినిపిస్తూ సీట్ల కేటాయింపు ప్రారంభమయ్యాక సీట్ మ్యాట్రిక్స్ మార్చడానికి వీల్లేదన్నారు. ఓపెన్ కేటగిరీ కింద అనంతపురం ప్రభుత్వ వైద్య కళాశాలలో పిటిషనర్‌కు సీటు వచ్చిందన్నారు. అయితే మూడో రౌండ్ కౌన్సిలింగ్‌లో కర్నూలు కళాశాలలో ఓపెన్ కేటగిరీలో సీటు పొందే అవకాశాన్ని కల్పించాలని కోరారు. మూడో రౌండ్ కౌన్సెలింగ్‌లో కర్నూలు మెడికల్ కళాశాలలో ఓపెన్ కోటా సీటు ఒకటి ఖాళీగా ఉంచాలని ఆదేశించిన ధర్మాసనం విచారణను ఈ నెల 22 కి వాయిదా వేసింది.

# కేంద్ర సాయం

>> బ్యాంకు వెబ్‌సైట్‌లో ఉంచింది. కేంద్ర ఆర్థికశాఖను రుణ గ్రహీతగా సీఆర్‌డీఏను ప్రాజెక్టు అమలు ఏజెన్సీగా ప్రపంచ బ్యాంకు పేర్కొంది. ప్రోగ్రామ్ ఫర్ రిజల్ట్స్ ఫైనాన్సింగ్ విధానంలో రుణం సమకూరుస్తున్నట్లు తెలిపింది. అంటే రూ.15వేల కోట్లలో రాష్ట్ర ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా తిరిగి చెల్లించాల్సిన అవసరం లేదు. దీన్ని బట్టి రూ.15వేల కోట్లు కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్రానికి గ్రాంట్‌గానే రానున్నట్లు సమాచారం. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే అమరావతి రాజధాని పునః నిర్మాణానికి శ్రీకారంచుట్టింది మూడేళ్లలో రాజధాని నిర్మాణాన్ని పూర్తి చేయాలని ప్రభుత్వం ఆలోచన చేస్తోంది.

THE GOVERNMENT OF BODOLAND
Results of 20/10/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:16
1st Prize Rs.100000/- 334599
2nd Prize Rs.7000/- 01383
3rd Prize Rs.3500/-
03403 29488 31159 40197 53967
55227 69771 80348 81172 90573
4th Prize Rs.200/-
0301 1048 1461 1640 1943
2847 3208 4500 7011 9344
5th Prize Rs.100/-
1564 1798 5254 5278 5505
6205 7723 8611 9054 9126
6th Prize Rs.50/-
0017 1880 4253 5740 7572 8795
0313 2031 4355 5990 7638 8923
0465 2159 4503 6079 7668 8955
0564 2277 4676 6259 7688 9121
0572 2671 4850 6575 7720 9138
0591 2809 4854 6681 7875 9239
0714 2916 4869 6697 7927 9288
0806 3383 4966 6731 7997 9347
0830 3398 5094 6890 8307 9381
0996 3413 5224 6911 8390 9453
1069 3656 5243 7007 8503 9475
1139 3791 5412 7023 8538 9837
1161 3837 5491 7039 8599 9906
1256 3852 5517 7176 8654 9952
1694 3941 5548 7212 8671 9998
1712 4061 5599 7233 8727
1731 4112 5709 7301 8793

SINGAM SERIES Dr No:16
1st Prize Rs.100000/- 199266
2nd Prize Rs.7000/- 94777
3rd Prize Rs.3500/-
02739 04745 24074 39318 40715
55513 56540 68616 82750 95920
4th Prize Rs.200/-
0990 1037 1705 1791 2631
2812 4540 6910 7253 7843
5th Prize Rs.100/-
1416 2506 2824 4410 5303
5604 7424 8167 8500 8891
6th Prize Rs.50/-
0063 1865 3959 5666 7071 8417
0202 1926 3985 5715 7085 8673
0229 1940 4039 5848 7161 9002
0241 2032 4044 5989 7309 9125
0568 2165 4061 6047 7409 9439
0657 2476 4377 6090 7410 9625
0745 2552 4427 6096 7414 9633
0775 2559 4438 6135 7455 9669
0830 2565 4813 6247 7513 9699
1010 2579 4833 6327 7525 9741
1041 2945 4846 6443 7585 9803
1195 3120 4878 6656 7691 9817
1196 3402 4938 6736 7694 9845
1218 3441 4943 6739 7769 9856
1517 3548 5074 6779 7828 9887
1560 3694 5077 6936 7895
1809 3752 5408 6950 8066

KUIL SERIES Dr No:16
1st Prize Rs.100000/- 398763
2nd Prize Rs.7000/- 68953
3rd Prize Rs.3500/-
03176 10484 18003 40747 51976
52619 56061 58770 73270 73917
4th Prize Rs.200/-
0351 1464 1736 2703 2718
4485 5310 6031 7278 9379
5th Prize Rs.100/-
1369 2241 3587 4414 4612
5341 7340 7536 7747 9443
6th Prize Rs.50/-
0114 2288 4000 5622 7785 8856
0228 2336 4006 5855 7801 8884
0256 2496 4085 6013 7859 8965
0616 2532 4164 6095 8032 9052
0618 2728 4192 6350 8089 9116
0710 2731 4415 6519 8174 9268
0752 2785 4541 6550 8176 9273
0849 2878 4562 6651 8240 9336
0987 3263 4740 6665 8248 9427
1050 3338 4858 7059 8287 9431
1228 3346 4910 7104 8336 9540
1254 3408 4946 7210 8348 9642
1429 3477 5133 7550 8413 9704
1446 3482 5195 7610 8455 9919
1489 3487 5314 7624 8501 9989
1811 3508 5585 7693 8736
1958 3655 5602 7700 8758

ROSA SERIES Dr No:16
1st Prize Rs.100000/- 419948
2nd Prize Rs.7000/- 91785
3rd Prize Rs.3500/-
08124 16702 18286 30792 31179
59344 81096 89494 91067 97978
4th Prize Rs.200/-
0625 1940 2361 2440 2766
2927 2969 2980 4553 6014
5th Prize Rs.100/-
0824 0974 2068 3005 4867
5010 7551 7758 7903 9689
6th Prize Rs.50/-
0054 1922 3669 4934 6751 7997
0111 1982 3721 5165 6770 8032
0128 2012 3746 5384 6834 8092
0146 2026 3796 5441 6905 8173
0508 2140 3861 5468 7079 8298
0523 2171 4034 5597 7114 8497
0559 2312 4138 5623 7153 8607
0670 2405 4167 5997 7176 8785
0693 2443 4197 6081 7198 8960
0854 2849 4246 6112 7219 9361
0930 2967 4433 6178 7284 9558
1164 3118 4436 6315 7380 9649
1646 3280 4662 6403 7547 9749
1654 3341 4671 6579 7616 9820
1662 3345 4723 6606 7745 9837
1792 3393 4805 6676 7768
1847 3566 4822 6686 7803

DEAR SERIES Dr No:16
1st Prize Rs.100000/- 687426
2nd Prize Rs.7000/- 14326
3rd Prize Rs.3500/-
13243 28150 32592 40653 41423
54052 56022 69988 73294 86735
4th Prize Rs.200/-
0258 0808 1899 3208 3613
5791 6181 7514 7834 8400
5th Prize Rs.100/-
3672 4868 5622 6993 7564
7683 7806 7921 8340 9556
6th Prize Rs.50/-
0044 2149 4054 5839 7419 8970
0051 2204 4116 5867 7434 8979
0109 2300 4138 5911 7632 9224
0159 2392 4191 5946 7651 9228
0316 2450 4364 5963 7691 9242
0333 2616 4569 5981 7821 9279
0417 2878 4623 6180 7901 9352
0422 2984 4897 6303 8063 9375
0727 3038 4912 6343 8066 9433
1015 3071 4995 6609 8116 9477
1096 3190 5108 6695 8358 9584
1102 3232 5146 6758 8537 9739
1260 3242 5166 6779 8582 9749
1403 3268 5290 6791 8661 9774
1823 3552 5638 6979 8665 9997
1945 3577 5693 7095 8896
2087 3906 5767 7228 8939

THANGAM SERIES Dr No:16
1st Prize Rs.100000/- 527813
2nd Prize Rs.7000/- 83462
3rd Prize Rs.3500/-
12630 22725 39694 46504 46606
58848 59515 69230 95941 99787
4th Prize Rs.200/-
0294 0390 1228 1588 1977
4695 5287 6587 8806 9116
5th Prize Rs.100/-
1593 2429 2592 3339 4372
4668 4880 6110 8001 9881
6th Prize Rs.50/-
0024 1719 3277 4772 6324 8419
0072 1805 3310 4849 6685 8433
0076 1841 3347 4946 6708 8463
0278 1842 3348 5111 6966 8779
0421 1843 3590 5301 7068 8803
0570 1998 3786 5322 7088 9021
0573 1999 3791 5398 7117 9286
0620 2041 3844 5440 7250 9336
0741 2100 3952 5473 7288 9572
0788 2138 4005 5567 7385 9670
0798 2215 4046 5667 7519 9794
0810 2525 4053 5746 7926 9809
1116 2768 4124 5864 8053 9936
1130 2975 4285 5973 8208 9970
1217 3020 4313 5976 8297 9975
1585 3220 4379 6135 8322
1677 3245 4546 6248 8325

THE GOVERNMENT OF BODOLAND
Results of 20/10/2024
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:16
1st Prize Rs.100000/- 198288
2nd Prize Rs.7000/- 28671
3rd Prize Rs.3500/-
10719 13524 34099 49251 56135
65933 68910 71542 73595 95189
4th Prize Rs.200/-
0263 0724 0817 2100 7167
7310 7704 9028 9616 9773
5th Prize Rs.100/-
1019 1657 1743 5481 6265
7047 7404 7649 8906 9225
6th Prize Rs.50/-
0129 1569 2994 4368 7079 8511
0160 1653 3326 4575 7082 8513
0393 1840 3498 4653 7161 8628
0542 1868 3592 4794 7181 8690
0636 1993 3642 5107 7489 8945
0981 2091 3662 5118 7531 8993
1120 2102 3793 5260 7658 9034
1123 2119 3798 5282 7897 9115
1136 2142 3812 5318 7935 9211
1184 2405 3861 5570 8048 9396
1224 2673 3862 5689 8065 9519
1283 2733 3873 5883 8083 9547
1286 2789 3936 5898 8152 9570
1393 2826 3985 6060 8168 9819
1406 2878 4154 6148 8263 9935
1547 2932 4308 6481 8434
1557 2951 4359 6649 8508

NALLANERAM SERIES Dr No:16
1st Prize Rs.100000/- 346319
2nd Prize Rs.7000/- 89135
3rd Prize Rs.3500/-
01428 11624 14334 16167 18624
18685 19158 32334 37769 84511
4th Prize Rs.200/-
1430 2053 2104 2667 4150
5172 5204 6034 7721 8763
5th Prize Rs.100/-
0122 0492 0712 0892 3329
6957 7709 8479 9076 9441
6th Prize Rs.50/-
0150 2590 3857 5400 7146 8872
0155 2682 4068 5468 7376 8881
0159 2849 4191 5517 7554 8948
0487 2906 4192 5574 7763 9356
0493 2935 4404 5622 7872 9388
1070 3027 4423 5894 7884 9431
1109 3181 4557 5900 8123 9494
1480 3228 4584 6002 8157 9500
1578 3360 4787 6013 8166 9626
1717 3492 4894 6080 8192 9722
1722 3496 4930 6271 8237 9799
1858 3568 4931 6390 8386 9822
2135 3572 4945 6476 8481 9838
2300 3594 4967 6632 8504 9901
2383 3648 5102 6895 8681 9933
2423 3748 5126 7044 8704
2516 3776 5317 7048 8716

KUMARAN SERIES Dr No:16
1st Prize Rs.100000/- 453697
2nd Prize Rs.7000/- 14886
3rd Prize Rs.3500/-
13088 14619 39504 54302 73277
85785 89474 90527 97871 99374
4th Prize Rs.200/-
0597 2451 4561 4658 4713
5766 6328 6422 6634 8087
5th Prize Rs.100/-
1748 1869 2057 2173 3121
4828 5092 6473 7528 7617
6th Prize Rs.50/-
0005 1564 2794 4265 6046 7891
0050 1666 2837 4664 6175 7968
0246 1744 2841 4711 6198 7984
0330 1838 2848 4943 6335 8251
0760 1851 2860 4951 6625 8276
0769 1872 3173 4978 6666 8286
0813 1983 3247 4996 6724 8304
0903 2070 3250 5083 6830 8466
0946 2110 3268 5097 6851 8638
1238 2223 3347 5273 7060 8720
1277 2264 3358 5293 7426 8829
1296 2286 3579 5348 7467 9037
1340 2382 3619 5573 7546 9048
1350 2424 3695 5740 7570 9535
1457 2600 3988 5854 7613 9886
1533 2747 4037 5900 7776
1544 2759 4092 5911 7837

VISHNU SERIES Dr No:16
1st Prize Rs.100000/- 554185
2nd Prize Rs.7000/- 41337
3rd Prize Rs.3500/-
15843 18070 21312 32209 42009
46073 55111 84180 89310 91991
4th Prize Rs.200/-
0477 0737 1718 2754 3516
4349 6978 7059 7898 9488
5th Prize Rs.100/-
1237 1965 1993 2614 2918
3146 3390 5434 8661 8895
6th Prize Rs.50/-
0067 1115 2884 4182 5911 7764
0093 1210 3095 4207 5952 7857
0143 1219 3121 4325 6066 7919
0169 1356 3189 4428 6407 8002
0222 1388 3252 4463 6495 8036
0242 1576 3393 4523 6753 8118
0274 1640 3416 4647 6934 8227
0333 1701 3428 4811 6942 8278
0448 1875 3448 5150 7102 8340
0484 2010 3476 5169 7230 8355
0757 2023 3482 5258 7265 8543
0856 2084 3702 5270 7317 8601
0868 2134 3755 5403 7341 8702
0975 2234 3906 5674 7388 9330
1010 2318 4031 5777 7421 9441
1020 2615 4110 5780 7468
1053 2631 4151 5873 7682

SWARNALAXMI SERIES Dr No:16
1st Prize Rs.100000/- 843503
2nd Prize Rs.7000/- 54865
3rd Prize Rs.3500/-
19880 21289 32746 54236 65354
65651 76640 76967 87858 98741
4th Prize Rs.200/-
1455 1501 3418 4691 5849
5955 6801 7561 8116 9186
5th Prize Rs.100/-
0260 2322 3609 4798 6577
6968 8307 8335 9131 9974
6th Prize Rs.50/-
0049 1261 2340 4839 6988 8794
0056 1368 2354 4963 7165 8835
0097 1387 2411 5159 7235 8893
0117 1438 2721 5431 7300 8918
0326 1774 2828 5474 7398 8950
0558 1788 2853 5528 7543 8995
0617 1848 3154 5534 7852 9170
0667 1945 3388 5683 7910 9207
0677 1971 3538 5753 7965 9212
0681 1977 3837 5825 8101 9219
0837 2064 3871 5921 8347 9324
1006 2113 3945 5960 8380 9456
1025 2126 3987 6417 8474 9641
1036 2133 4004 6684 8481 9661
1072 2155 4331 6819 8511 9780
1237 2262 4457 6876 8664
1242 2284 4820 6919 8751

LION SERIES Dr No:16
1st Prize Rs.100000/- 218731
2nd Prize Rs.7000/- 86878
3rd Prize Rs.3500/-
18160 29548 31354 42359 53271
53729 64157 64960 75504 86426
4th Prize Rs.200/-
1009 1886 5265 5685 5780
6559 6694 7755 8111 8672
5th Prize Rs.100/-
0334 0565 1001 5202 5933
6425 8603 8767 9931 9932
6th Prize Rs.50/-
0100 1207 3024 4347 5973 7866
0108 1514 3217 4470 6102 8385
0139 1615 3458 4710 6291 8430
0198 1672 3483 4768 6394 8612
0254 1883 3487 4834 6456 9069
0278 2237 3500 4849 6497 9120
0300 2341 3597 4870 6512 9207
0356 2350 3613 4909 6742 9251
0359 2490 3670 5090 6969 9322
0394 2517 3824 5123 6995 9361
0428 2659 3866 5222 7050 9417
0454 2755 3889 5279 7070 9468
0455 2873 3957 5350 7112 9606
0738 2881 4100 5352 7606 9672
0798 2935 4130 5435 7768 9920
0864 2976 4152 5779 7815
0883 2990 4304 5813 7848

# బిఐఎస్ విజయవాడ బ్రాంచ్ ఆధ్వర్యంలో క్వాలిటీ వాక్

**విజయవాడ, అక్టోబరు 20, ప్రభాతవార్త :** బిఐఎస్ విజయవాడ బ్రాంచ్ ఆఫీస్ ఆధ్వర్యంలో అవర్ షేర్డ్ విజన్ ఫర్ ఏ బెటర్ వరల్డ్ సుస్థైనబుల్ డెవలెప్‌మెంట్ గోల్ 9 ఇండస్ట్రీ, ఇన్నోవేషన్ మరియు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అనే అంశంపై క్వాలిటీ వాక్ నిర్వహించింది. క్వాలిటి వాక్‌లో వివిధ విద్యాసంస్థలు, వినియోగదారుల సంస్థలు మరియు ప్రభుత్వ మరియు పోలీస్ విభాగాల నుండి సుమారు 400 మంది పాల్గొంటున్నారు. కార్యక్రమంలో మన జీవితాల్లో ప్రమాణాల ప్రాముఖ్యతను సైంటిస్ట్ డి/జాయింట్ డైరెక్టర్ ఎం రమాకాంత్ సాగర్ మరియు బిఐఎస్ విజయవాడలోని సైంటిస్ట్ సి/ డిప్యూటి డైరెక్టర్ డి వివేక్ వర్ధన్ రెడ్డి వివరించారు. ప్రామాణిక ఉత్పత్తులను ఉపయోగించడం వల్ల కలిగే ప్రయోజనాలు మరియు వినియోగదారుల భద్రత కోసం వివిధ ఉత్పత్తుల నాణ్యత మరియు ప్రమాణాలను ఏర్పాటు చేయడం బిఐఎస్ ధృవీకరించబడిన వాటి యొక్క ప్రామాణికతను తనిఖీ చేయడంపై బిఐఎస్ యొక్క ప్రయత్నాలు, బిఐఎస్ కేర్‌యాప్ ద్వారా ఉత్పత్తులు అంశంపై ప్రసంగించారు. కార్యక్రమంలో సెక్షన్ ఆఫీసర్ ఎస్‌విఎస్ భావనారాయణ, మరియు బిఐఎస్ నుండి స్టాండర్డ్స్ ప్రమోషన్ ఆఫీసర్ డి కృష్ణవీర్ వర్మ మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# పెట్రోల్ దాడికి గురైన విద్యార్థిని మరణం విషాదకరం

## - హోంమంత్రి వంగలపూడి అనిత

**విజయవాడ అక్టోబరు 20 ప్రభాతవార్త ప్రతినిధి:** పెట్రోల్ పోసి నిప్పంటించిన ఘటనలో తీవ్రంగా గాయపడి కోలుకోలేక ఆసుపత్రిలో మృతి చెందడం చాలా దిగ్భ్రాంతికి లోను చేసిందని ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత వ్యాఖ్యానించారు.

అత్యంత పాశవికంగా బాలికను చంపడం తనను తీవ్రంగా కలిచివేసిందన్నారు. బాలికపై దాడి అనంతర దృశ్యాలు, పరిస్థితులు నన్ను తీవ్రంగా కలచివేశాయి. పెట్రోల్ పోసి నిప్పంటించిన విఘ్నేష్ అనే నిందితుడిని అదుపులోకి తీసుకున్నాం. జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు నేతృత్వంలో 4 బృందాలు ముమ్మర గాలింపు చర్యలు చేపట్టి అరెస్ట్ చేశాం. ఇంతటి దారుణానికి ఒడిగట్టిన నిందితుడిని, అందుకు సహకరించిన వారిని చట్టప్రకారం వెంటనే కఠిన శిక్షపడేలా చేస్తాం. బాధితురాలి కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటామన్నారు.

# డ్రోన్ సమ్మిట్‌కు అంతా రెడీ

>> విశ్వవిద్యాలయాల నుంచి 400 మంది వరకు హాజరవుతున్నారు. ప్రభుత్వం కొత్త సాంకేతికతను ప్రోత్సహించి, రాష్ట్రాభివృద్ధికి దోహదం చేసేలా అడుగులు వేస్తోంది. ఈ సమ్మిట్‌తో డ్రోన్‌ల ఉపయోగాలు వాటితో సాధ్యమయ్యే అద్భుతాలు ప్రజలకు తెలియజేయడంతో పాటు రాష్ట్రంలో డ్రోన్‌ల అభివృద్ధికి మరింత బలాన్ని చేకూర్చేలా ఏర్పాటు చేస్తోంది. డ్రోన్‌ల రంగంలో భారీగా పెట్టుబడులు పెట్టడం ద్వారా లక్షలాది కొత్త ఉద్యోగాల సృష్టించవచ్చు. దీని వల్ల రాష్ట్ర ఆర్థిక వృద్ధికి మరింత బాటలు వేసేందుకు సుగమం అవుతుంది. డ్రోన్ సమ్మిట్‌లు పోటీలు, శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా యువత ఈ రంగంవైపు ఆకర్షితులు అయ్యే అవకాశాలు ఉన్నాయి. అందుకేవారికి ప్రోత్సాహకంగా ఈ కార్యక్రమాలు చేపట్టింది. ఆంధ్రప్రదేశ్‌లోని విశాలమైన భూభాగం డ్రోన్‌లను విస్తృతంగా ఉపయోగించడానికి అనువైనది. డ్రోన్‌లు భవిష్యత్తును ఆక్రమించే సాంకేతికత మన యువత అందుకుంటే ఆంధ్రప్రదేశ్ వేగంగా అభివృద్ధి సాధిస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషితో ఆంధ్రప్రదేశ్ డ్రోన్‌ల హబ్‌గా మారడం ఖాయం. ఈ సాంకేతికతను సమర్థవంతంగా యువత ఉపయోగించుకోవడం ద్వారా రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందడం ఖాయం. గ్లోబల్ డ్రోన్ మార్కెట్ 2027 నాటికి దాదాపు 51.4 బిలియన్ల యూఎస్ డాలర్లకు చేరుకుంటుందని ఒక అంచనా ఈ రంగంలో డ్రోన్లు గణనీయమైన వృద్ధి సామర్థ్యాన్ని నమోదు చేస్తున్నాయి. ఈ విస్తరణ మార్కెట్ పరిణామాన్ని నొక్కిచెప్పడమే కాకుండా, డ్రోన్‌లు భవిష్యత్తును శాసించే బలీయమైన శక్తిగా తయారవుతాయని నిరభ్యంతరంగా చెప్పొచ్చు. డ్రోన్ టెక్నాలజీ వివిధ రంగాల్లో ముఖ్యమైన పర్యావరణ ప్రయోజనాలను కాపాడుతుంది.

**విజయవాడ పున్నమీ ఘాట్ వద్ద డ్రోన్ షో..**

ఈ నెల 22-23వ తేదీల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న అమరావతి డ్రోన్ సమ్మిట్ 2024 కు ఏర్పాట్లు యుద్ధ ప్రాతిపదికన జరుగుతున్నాయి. రెండు రోజుల సదస్సు సరిగే మంగళగిరి సీకే కెన్వన్షన్‌లోనూ ఇటు 22వ తేదీ సాయంత్రం విజయవాడ కృష్ణానది తీరాల ఉన్న పున్నమీ ఘాట్ వద్ద మెగా డ్రోన్ షో నిర్వహణకు ఏర్పాట్లు చకచకా జరిగిపోతున్నాయి. పున్నమీ ఘాట్ వద్ద నిర్వహించే డ్రోన్ షోకు సంబంధించిన ఏర్పాట్లను జిల్లా అధికారులతో కలిసి డ్రోన్ కార్పొరేషన్ ఎండీ కె.దినేష్ కుమార్ పరిశీలించారు.

## వారం - వర్జ్యం

తేది : 21-10-2024, సోమవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఆశ్వయుజమాసం, దక్షిణాయనం,
శరదృతువు, కృష్ణపక్షం,
పంచమి రా.2.30
రోహిణి ఉ.6.49, మృగశిర తె.5.51
వర్జ్యం : మ.12.12-1.44
దు.మ.12.24-1.11 (2)మ.2.44-3.31
శుభసమయం:ఉ.6.00-7.00,సా.3.40-4.15
రాహుకాలం - ఉ.7.30-9.00

## వార్తాఫలం

**మేషం :** నిరుద్యోగులకు అనుకోని అవకాశాలు లభిస్తాయి. అతిథుల నుండి శుభవార్తలు అందుకొంటారు.

**వృషభం :** కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు అనుకోని సమస్యలు ఎదురైనా అధిగమించి ముందుకు సాగుతారు.

**మిథునం:** గృహనిర్మాణ ఆలోచనలు కలిసి రావు. తొందరపాటు నిర్ణయాలు వద్దు.

**కర్కాటకం :** సంతానం నుండి కీలక సమాచారం అందుకొంటారు. ఆర్థిక లావాదేవీలు సంతృప్తికరంగా వుంటుంది.

**సింహం:** వ్యవహారాలలో ఆటంకాలు చికాకు పరుస్తాయి. ఎంత కష్టించినా ఫలితం ఉండదు.

**కన్య :** సన్నిహితుల సాయంతో పనులు పూర్తి చేస్తారు. ఉద్యోగ, వివాహ యత్నాలు మందకొడిగా సాగుతాయి.

**తుల :** వాహనాల విషయాలలో మెలకువ ఉండండి. ఇంటా బయటా ఒత్తిడులు ఎదురైనా చికాకులు పెడతాయి.

**వృశ్చికం:** ఇంటర్వ్యూలు, పోటీపరీక్షలలో పాల్గొంటారు. నూతన పెట్టుబడుల విషయంలో తొందరపాటు వద్దు.

**ధనుస్సు:** స్థిరాస్తి వివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి. వృత్తి, వ్యాపారాలు విస్తరిస్తారు.

**మకరం:** ఆరోగ్యం పట్ల జాగ్రత్త అవసరం. కళా, రాజకీయరంగాలలో వారికి అనుకోని అవకాశాలు పొందుతారు.

**కుంభం:** ప్రయాణాలలో నూతన మిత్రుల పరిచయాలు. సంతానం సాంకేతికావకాశాలు పొందుతారు.

**మీనం :** ఇతరుల విషయాలలో జోక్యం తగదు. పనులలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# రూ.264 కోట్ల సీనరేజ్ ఆదాయాన్ని వద్దనుకున్నాం: మంత్రి కొల్లు

**విజయవాడ అక్టోబరు 20 ప్రభాతవార్త ప్రతినిధి:** ఉచిత ఇసుక విధానాన్ని పక్కాగా అమలు చేసేందుకు సామాన్యులకు మరింత సౌకర్యంగా ఉండేందుకు సీనరేజ్ ద్వారా వచ్చే రూ.264 కోట్ల ఆదాయాన్ని కూడా వద్దనుకున్నట్లు ఎక్సైజ్ గనులశాఖ మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు. కేవలం ఆపరేషన్ చార్జీలు మాత్రమే తీసుకో నున్నట్టు వెల్లడించారు. గతంలో ఎడ్లబండితో మాత్రమే ఉచితంగా ఇసుక తీసుకెళ్లగలిగేవారని, ఇప్పుడు ట్రాక్టర్‌కు కూడా ఆ అవకాశం ఇచ్చినట్టు తెలిపారు. కావాలంటే మాజీ ముఖ్యమంనరతి జగన్ స్వయంగా వచ్చి ట్రాక్టర్‌తో ఇసుకను తాడేపల్లి ప్యాలెస్‌కు తీసుకువెళ్లొచ్చన్నారు.



ఆయన పాలనలో ఇసుక, మద్యం ద్వారా విచ్చలవిడిగా రూ.వేల కోట్లు దోచుకుని నేడు దోపిడీ అంటూ మొసలికన్నీరు కారుస్తున్నారని మండిపడ్డారు. వైకాపా నేతలు ఇసుకలోనే రూ.వెయ్యి కోట్లు దోచుకున్నది. ఇసుక అక్రమ తవ్వ కాలపై జాతీయ హరిత ట్రిబ్యునల్ రూ.వంద కోట్ల జరిమానా విధించింది నిజం కాదా అని జగన్‌ను నిలదీశారు. శనివారం మంగళగిరిలోని తెదేపా కేంద్ర కార్యాలయంలో మంత్రి విలేకర్లతో మాట్లాడారు. వైకాపా వాళ్ల నిర్వాకంతో 130 రీచ్‌లను సీజ్ చేశారు. రాష్ట్రంలో ఎన్డీయే ప్రభుత్వం వచ్చే నాటికి 35 లక్షల టన్నుల ఇసుక మాత్రమే అందుబాటులో ఉంది. ఆన్‌లైన్ పోర్టల్‌లో ఏపీ శాండ్ మేనేజ్‌మెంట్ సిస్టం పెట్టి గ్రామ సచివాలయాల ద్వారా ఇసుక అందిస్తున్నాం. 8 జిల్లాల్లో డీసిలికేషన్ పాయింట్లు ప్రారంభించాం. గత ప్రభుత్వంలో కల్తీ మద్యం విక్రయాలపై 856 కేసులు, ప్రభుత్వ మద్యం దుకాణాల్లో ఎమ్మార్పీ కంటే అధిక ధరకు విక్రయించడంపై 930 కేసులు నమోదయినట్టు కొల్లు రవీంద్ర వివరించారు. ఆ ఐదేళ్లలో సుమారు 40 లక్షల మంది కల్తీ మద్యం కారణంగా అనారోగ్యం పాలయ్యారని గుర్తుచేశారు. విశ్రాంత న్యాయమూర్తితో ఓ కమిటీ వేసి మద్యం ధరల్ని నిర్ణయిస్తామని కల్లుగీత కార్మికులకు కేటాయించిన 340 దుకాణాలకు త్వరలో దరఖాస్తులు ఆహ్వానిస్తామని మంత్రి చెప్పారు.

## క్లీన్ ఎనర్జీ పాలసీతో రాష్ట్రం ముందడుగు

### ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్



**విజయవాడ అక్టోబరు 20 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నూతనంగా ప్రకటించిన ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ - 2024 కోసం పెట్టుబడి పారిశ్రామిక అభి వృద్ధితో పాటు దాదాపు 7.5 లక్షల నిరుద్యో గులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేం దుకు ఈ పాలసీ దోహదపడుతుందని ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ తెలిపారు. భారతదేశ ఆర్థిక వ్యవస్థ బలపడే లక్ష్యం దిశగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కూడా దోహదపడేలా చేయడంతో పాటు రాబోయే 5 ఏళ్లలో దాదాపు రూ.67000 కోట్ల ఆదాయం సాధించే దిశగా ఐసీఈపాలసీ -2024 అమలుకు ఏపీ విద్యుత్ సంస్థలు సమిష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉందని కె.విజయానంద్ సూచించారు. ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీకి సంబంధించిన అంశాలు అమలుచేసే చర్యలపై ఏపీ జెన్కో ఎండీ, నెడ్ క్యాప్ అండ్ ఎండీ కెవిఎన్ చక్రధర్ బాబు, ఏపీ ట్రాన్స్కో జేఎండీ కీర్తి చేకూరి డిస్కమ్‌ల సీఎండీలు పట్టన్ శెట్టి రవి, ఐ.పృథ్వి తేజ్, కె.సంతోషరావు, సోలార్ పవర్ కార్పొరేషన్ ఎండి ఎం.కమలాకర్ బాబుతో ఆదివారం టెలికాన్ఫరెన్స్ ద్వారా ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి విజయానంద్ సమీక్షించారు. ఇంధన ఉత్పాదక రంగంలో మంచి ఫలితాలు సాధించే దిశలో అధికారులుండాలన్నారు.క్లీన్ ఎనర్జీ పాలసీ అనుగుణంగా కార్యచరణ ఉండాలన్నారు.

## రాష్ట్రంలో క్షీణించిన శాంతి భద్రతలు

### బద్వేల్ ఘటనపై జగన్

**విజయవాడ అక్టోబరు 20 ప్రభాతవార్త ప్రతినిధి:** బద్వేల్‌లో కాలేజీ విద్యార్థిని హత్యాచారం చేసిన ఘటనపై వైకాంగ్రెస్ ,అధినేత, మాజీ ముఖ్య మంత్రి జగన్ ఎక్స్‌వేదికగా స్పందించారు. రాష్ట్రం ప్రభుత్వ విధానాలతో లా అండ్ ఆర్డర్‌ను కాపాడలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. ఆడబిడ్డలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. ఇదేమి రాజ్యం చంద్రబాబు? మహిళలకు బాలికలకు రక్షణ కూడా ఇవ్వలేకపోతున్నారు. ఇదేమి రాజ్యం? ప్రతిరోజూ ఏదో చోట హత్యా చారాలు హత్యలు, వేధింపులు సర్వసాధారణ మైపోయాయి. బద్వేలులో కాలేజీ విద్యార్థినిపై పెట్రోలు పోసి, నిప్పుపెట్టి ప్రాణాలు తీసిన ఘటన అత్యంత హేయం, దుర్మార్గం. వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తున్నాను. ఈ ఘటన వెనుక రాష్ట్ర ప్రభుత్వం, పోలీసు వ్యవస్థల వైఫల్యం కూడా ఉంది. ఒక పాలకుడు ఉన్నాడంటే ప్రజలు ధైర్యంగా ఉండాల్సింది పోయి నిరంతరం



భయపడే స్థాయికి రాష్ట్రాన్ని తీసుకెళ్లారు అని ట్వీట్ చేశారు. దిశ చట్టాన్ని ,ఆ వ్యవస్థను చంద్ర బాబు ప్రభుత్వం నీరు కార్చిందన్నారు. నాలుగు నెలల ఎన్డీఏ పాలనలో అమానవీయ ఘటనలు అధికంగా చోటు చేసుకున్నాయన్నారు,శాంతి భద్రతలను కాపాడమంటే ఎదురుదాడి చేయడం తప్పించి, ఎన్డీఏ ప్రభుత్వం తమ అసమర్ధతను అంగీకరిచడంగాని, బద్వేలు వంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు,

## ఇప్పటికైనా మర్డర్ మిస్టరీ వీడేనా!

### మాజీ మంత్రి తనయుడే ప్రధాన సూత్రధారి?

### వాలంటీర్ హత్య కేసుపై మౌనం వీడని పోలీసులు

### వైసిపికి చెందిన మాజీ మంత్రి తనయుడే ప్రధాన నిందితుడు అంటూ సోషల్ మీడియాలో హల్చల్

### ఖండించని మాజీ మంత్రి వర్గం

### ధ్రువీకరించని పోలీసులు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, అక్టోబరు 20, ప్రభాతవార్త:** కోనసీమ జిల్లా వ్యాప్తంగా ఒక సంచలన వార్త హల్చల్ చేస్తుంది. వైసిపి హయాంలో వాలంటీర్‌గా పనిచేసిన దుర్గా ప్రసాద్ అనే యువకుడి హత్య వెనుక మాజీ మంత్రి కొడుకే ప్రధాన సూత్రధారి, పాత్రధారి అంటూ జిల్లా వ్యాప్తంగా సోషల్ మీడియాలో సైతం ఒక వార్త చెక్కర్లు కొడుతుంది. అయితే రాష్ట్ర మంత్రి సుభాష్ ఇటీవల రాష్ట్ర డీజీపిని సైతం కలిసి పక్కన పడేసిన ఈ కేసును ఓపెన్ చేసి అసలు నిందితులను వీలైనంత త్వరగా పట్టుకోవాలంటూ డిజిపి ద్వారకా తిరుమల రావును మంత్రి సుభాష్ కోరారు. మరొక ప్రక్క దళిత సంఘాలు కూడా ఈ కేసులో అసలు నిందితులను పట్టుకోవాలని ధర్నాలు, వినతి పత్రాలు కూడా అందించిన నేపథ్యంలో డిజిపి ఆదేశాల మేరకు వెంటనే విచారణ ప్రారంభించారు. కొత్తపేట డిఎస్పి గోవిందరావును విచారణాధికారిగా నియమించారు. దీంతో విచారణ చేపట్టిన పోలీసులు దుర్గా ప్రసాద్‌కు సన్నిహిత స్నేహితుడిగా ఉన్న ధర్మేష్‌ను పోలీసులు అరెస్టు చేసి గట్టిగా విచారించగా మాజీ మంత్రి తనయుడు శ్రీకాంత్ ఆదేశాల మేరకే ఆయన మిత్రుడు ధర్మేష్ దుర్గా ప్రసాద్‌ను తీసుకెళ్లి కోటిపల్లి వద్ద కొంతమంది యువకులకు అప్పగించినట్లు విచారణలో తేలింది.



మృతుడు దుర్గాప్రసాద్(ఫైల్)

దాదాపు రెండున్నరేళ్ళ పాటు రాజకీయ ఒత్తిళ్ళ మేరకు పోలీసులు ఈ కేసు విచారణను పక్కన పెట్టినప్పటికీ మంత్రి సుభాష్ చొరవతో కేసు కొలిక్కివచ్చినట్లు పబ్లిక్ టాక్. అయితే ధర్మేష్‌ను పోలీసులు అదుపులోకి తీసుకోవడంతో అతని కుటుంబ సభ్యులు హైకోర్టును ఆశ్రయించి హెబియస్ కార్పస్ రిట్ పిటీషన్ దాఖలు చేశారు. దీంతో ధర్మేష్‌ను శుక్రవారం అర్థరాత్రి తర్వాత మేజిస్ట్రేట్ ముందు హాజరుపర్చగా అతనికి మేజిస్ట్రేట్ రిమాండ్ విధించారు. 2022 జూన్ 6వ తేదీన జరిగిన అయినవిల్లికి చెందిన వాలంటీర్ దుర్గా ప్రసాద్ హత్య ఉదంతంకు ఒకటి, రెండు రోజుల్లోనే పులుస్టాప్ పడనుంది. ఈ కేసులో కొంతమంది నిందితులు పరారీలో



నిందితుడు ధర్మేష్‌తో మాజీ మంత్రి తనయుడు శ్రీకాంత్

ఉండటం వలనే పోలీసులు ఈ కేసుకు సంబంధించిన సమాచారాన్ని గోప్యంగా ఉంచినట్లు తెలియ వస్తుంది.

## స్వచ్ఛతాహి సేవపై అవగాహన పెరగాలి: సినీనటుడు సుధీర్‌బాబు

### విజయవాడలో ఆదాయపు పన్ను శాఖ ఆధ్వరంలో వాక్‌థాన్

**విజయవాడ అక్టోబరు 20 ప్రభాతవార్త ప్రతినిధి:** స్వచ్ఛతా హీ సేవ అనేది కేవలం వాక్ థాన్‌తో ముగిసిపోకుండా మనందరి నిత్య జీవితంలో ఒక భాగంగా కొనసాగాలని సినీ హీరో సుధీర్ బాబు పిలుపునిచ్చారు. ఆదాయ పన్ను శాఖ స్వచ్ఛతా హీ సేవలో భాగంగా ఆదివారం నిర్వహించిన వాక్‌థాన్ ర్యాలీనీ ముఖ్య అతిథిగా బ్యాడ్మింటన్ క్రీడాకారుడు మరియు సినీ హీరో సుధీర్‌బాబు పాల్గొన్నారు. నగరాలను, పల్లెలను స్వచ్ఛంగా ఉంచుతామని ఆదాయపు పన్ను శాఖ అధికారులు,క్రీడాకారులతో కలిసి ప్రతిన చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయవాడలో విద్యార్థులతో వాక్‌థాన్ పాల్గొనటం సంతోషంగా ఉందని వీళ్లందర్నీ చూస్తుంటే ఎంతో ఎనర్జిటిక్ గా కూడా ఉందని తెలిపారు. మంచి ఉద్దేశ్యం కోసం మనందరం స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో పాల్గొనటం సంతోషంగా ఉందన్నారు. భవిష్యత్ తరాల కోసం ఒకడుగు ముందుకు వేసి మన ఇంటితోపాటు పరిసరాలను చుట్టుపక్కల ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. స్వచ్ఛతా హీ సేవ గురించి




స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో వాక్‌థాన్ ప్రారంభంలో ప్రతిన చేస్తున్న సిని నటుడు సుధీర్‌కుమార్,ఆదాయపు పన్ను శాఖ అధికారులు

మన చుట్టుపక్కలవారికి ఫ్యామిలీ మెంబర్స్ కి ఫ్రెండ్స్‌కి తెలిసిన వారికి తెలియజెప్పాలన్నారు. నేను పుట్టి పెరిగింది. విజయవాడలోనే అని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. విజయవాడ వీధులు అప్పటికి ఇప్పటికి చూస్తే ఇప్పుడు చాలా క్లీన్‌గా ఉన్నాయన్నారు. విద్యార్థులు ఇలాంటి మంచి కార్యక్రమాల్లో పాల్గొనటం చాలా సంతోషమన్నారు. ప్రతి ఒక్కరూ ఇందులో పాల్గొనాల్సిన బాధ్యత ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గుంటూరు ఆదాయపు పన్ను శాఖ అదనపు కమిషనర్ సుప్రియ, విజయవాడ ఆదాయపు పన్నుశాఖ జాయింట్ కమిషనర్ అభినయ, ఎన్,ఆదాయపు పన్ను శాఖ అసిస్టెంట్ కమిషనర్ దోనేపూడి విజయ్ బాబు,ఆదాయపు పన్నుశాఖ అధికారులు శ్యామలాదేవి, ఈశ్వర రావు రామ్‌ప్రసాద్ , రాఘవులు,విపిఐబి డీసీ రాజేంద్ర చౌదరి విద్యార్థులు ఎన్‌ఎస్‌ఎస్, ఎన్ సీసీ విద్యార్థులు,ఇతరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎపి స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ 33వ ఆవిర్భావ వేడుకలు



స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ 33వ ఆవిర్భావ దినోత్సవం వేడుకల్లో భాగంగా క్రీడాపోటీల ప్రారంభ దృశ్యం

**విజయవాడ అక్టోబరు 20 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆ సంస్థ అధినేత డీజీ డాక్టర్ త్రివిక్రమ వర్మ, ఐపీఎస్ ఆధ్వర్యంలో ఐజి. బి.వెంకటరామిరెడ్డి ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో ఆదివారం ఎపిఎస్‌పిఎఫ్ స్పోర్ట్స్ మీట్ 2024ను ఘనంగా ప్రారంభించారు. ఈ వేడుకలు అక్టోబరు 20 నుండి 23 వ తేదీ వరకు నాలుగు రోజుల పాటు కొనసాగనున్నాయి. మొదటి మూడు రోజులు 202 మంది సిబ్బందికీ క్రీడలు ఆటలు ః క్రికెట్, వాలీబాల్ బ్యాడ్మింటన్, 100 మీటర్ల , 400 మీటర్లు మరియు 5000 మీటర్ల పరుగు పందాలు నిర్వహించబడి. చివరి రోజున ముగింపు కార్యక్రమంలో విజేతలకు రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత , హోం ప్రిన్సిపల్ సెక్రటరీ కుమార్ విశ్వజిత్, ఐపిఎస్ మరియు ఆచార్య నాగార్జున యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్స్ ప్రొఫెసర్ కంచర్ల గంగాధర్ వార్ల చేతుల మీదుగా బహుమతుల ప్రధాన కార్యక్రమం జరగనుంది.

ఈ కార్యక్రమంకు విజయవాడ జోన్ కమాండెంట్ ఎం.శంకర్రావు అసిస్టెంట్ కమాండెంట్లు కె. కృష్ణమూర్తి బి.శ్రీనివా సరావు, పి. వి.ఎస్.ఎన్. మల్లికార్జునరావు, టి.కృష్ణమాచారి, కె.శ్రీనివాసులు మరియు టి.కామేశ్వరరావు తదితరులు హాజరయ్యారు. అలాగే ఇన్స్పెక్టర్లు,సబ్ ఇన్స్పెక్టర్లు కూడా పాల్గొన్నారు.

### ఆంధ్రా-తెలంగాణ సరిహద్దులో రోడ్డు ప్రమాదం

## తల్లి, కుమారుడు అక్కడికక్కడే మృతి



హైవేపై ప్రమాద దృశ్యం

**జగ్గయ్యపేట, అక్టోబరు 20, ప్రభాతవార్త :** సెప్టెంబర్ 1వ తేదీన సంభవించిన భారీ వర్షాలతో కూలిపోయిన హైవే బ్రిడ్జి వద్ద ఆదివారం రెండు కార్లు ఢీకొన్న ప్రమాదంతో తల్లి, కుమారుడు అక్కడికక్కడే మృతి చెందగా, భర్త, రెండో కుమార్డు తీవ్ర గాయాలతో ప్రమాదం నుండి బయటపడ్డారు. పాలేటిపై బ్రిడ్జి కొంతభాగం కూలిపోయి 50 రోజులవుతున్నా సంబంధిత హైవే నిర్మాణ అథార్టీ బ్రిడ్జి మరమ్మతులను పూర్తిచేయటంలో జరుగుతున్న నిర్లక్ష్యం కారణంగా వారంలో రెండు, మూడు రోడ్డు ప్రమాదాలు ఇక్కడ సంభవిస్తున్నాయి. శనివారం రాత్రి, నాలుగు రోజుల క్రితం కూడా ఇదే ప్రాంతంలో జరిగిన వేర్వేరు ప్రమాదాల్లో ఇరువురు టూ వీలర్ దారులు దుర్మరణం చెందారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండల పరిధిలోని గరికపాడు పాలేటి బ్రిడ్జి వద్ద ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రాష్ట్ర సరిహద్దులో విజయవాడ-హైదరాబాద్ జాతీయ రహదారిపై (ఎన్‌హెచ్-65) ఈప్రమాదం జరిగింది. కారులో విజయవాడ నుండి హైదరాబాద్‌కు ప్రయాణిస్తున్న ఒక కుటుంబం ఎదురుగా వస్తున్న మరోక కారును ఢీకొనటంతో ఇరువురు మృతి చెందారు. విజయవాడకు చెందిన నర్ల నాగలక్ష్మి (57), ఆమె కుమారుడు నర్ల శ్రీకాంత్ (32) అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. నాగలక్ష్మి భర్త, రెండో కుమారుడికి తీవ్రగాయాలు కాగా ప్రధమ చికిత్స అనంతరం విజయవాడ జిజిహెచ్ ఆసుపత్రికి తరలించారు. ప్రమాదంలో గుల్లగుల్ల అయిన కారు బ్రిడ్జిపైకి ఎక్కిందంటే ప్రమాద తీవ్రత ఎంతగా ఉందో అర్థం అవుతుంది. చిల్లకల్లు సమీపంలో టోల్‌గేట్ నిర్వహిస్తున్న జిఎంఆర్ సంస్థ హైవేపై రోడ్డు మరమ్మతులు నిర్వహించటంలో చేస్తున్న నిర్లక్ష్యం కారణంగానే ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. గత నెలలో సంభవించిన వరదల కారణంగా పాలేటిపై గల రెండు బ్రిడ్జిలలో ఒకటి దెబ్బతినటంతో ఈబ్రిడ్జిపై రాకపోకలు నిలిచిపోయాయి. ఉన్న ఒకే బ్రిడ్జిపై వాహనాలు ఎదురెదురుగా ప్రయాణిస్తున్న నేపథ్యంలో ప్రమాదాలు సంభవిస్తున్నాయి. అలాగే జగ్గయ్య పేట పట్టణ శివారులోని ఫుడ్‌ప్లాజా వద్ద రోడ్డు క్రాసింగ్ అత్యంత ప్రమాద కేంద్రంగా మారింది. తరచుగా ఇక్కడ కూడా ప్రమాదాలు జరుగుతూ వాహనదారులు ప్రాణాలు కోల్పోతున్నారు. ఇక్కడ రోడ్ క్రాసింగ్‌ను సీజ్ చేయాలని ప్రజలు కోరుతున్నా ప్రభుత్వం నుండి ఇంత వరకు ఎలాంటి స్పందన లేదు. కాగా గరికపాడు వద్ద జరిగిన ప్రమాదంపై చిల్లకల్లు పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టారు.

# తిరుమల సమాచారం

## ఎంఎల్‌సి సిఫార్సులేఖతో విఐపి బ్రేక్ వ్యాపారం

### ఆరు టిక్కెట్లకు రూ.65వేలు వసూలు: విజిలెన్స్‌కు ఫిర్యాదుతో వెలుగులోకి

**తిరుమల,అక్టోబరు 20ప్రభాతవార్తప్రతినిధి:** ఓ ఎంఎల్‌సి సిఫార్సులేఖపై విఐపి బ్రేక్ దర్శన టిక్కెట్లుపొంది,పదిరెట్లు అధిక ధరకు విక్రయించిన పిఆర్‌ఒపై భక్తులు తిరుమల విజిలెన్స్‌వింగ్‌కు ఫిర్యాదు చేశారు. భక్తులే స్వయంగా ఫిర్యాదుతో పిఆర్‌ఒ దళారీ వ్యాపారం వెలుగుచూసింది. కడపజిల్లాకు చెందిన ఎంఎల్‌సి జకియాఖానం పేరుతో తిరుమలలో పిఆర్‌ఒగా చలామణి అవుతున్న కృష్ణతేజ బెంగళూరుకు చెందిన సాయికుమార్ విఐపి బ్రేక్ దర్శనాలకు తిరుమలలోని అదనపు ఇఒ కార్యాలయంలో లేఖను సమర్పించాడు. ఆ లేఖపై 6మందికి విఐపి బ్రేక్ దర్శనాలు జారీ అయ్యాయి. ఈ టిక్కెట్లను భక్తులైన సాయికుమార్‌కు కృష్ణతేజ 65వేల రూపాయలకు విక్రయించాడు. ఆదివారం ఉదయం భక్తులు వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్‌లో దర్శనానికి వెళ్ళే సమయంలో విఐపి బ్రేక్ అధిక ధరలకు కొనుగోలుచేసిన విషయాన్ని విజిలెన్స్‌వింగ్ అధికారులకు ఫిర్యాదు చేశారు. దీనిపై భక్తుల నుండి ఫిర్యాదు స్వీకరించి విఐపి బ్రేక్‌దర్శన టిక్కెట్లను విక్రయించిన కేసులో ఏ1గా చంద్రశేఖర్, ఏ2గా ఎంఎల్‌సి జకియాఖానం, ఏ3గా పిఆర్‌ఒ కృష్ణతేజపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై తిరుమల 1టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు. తదుపరి విచారణ చేపట్టేందుకు ఉన్నతాధికారులకు తెలిపారు. ఎంఎల్‌సి సిఫార్సులేఖ బ్లాక్‌లో టిక్కెట్లు పట్టుబడటంతో ఏకంగా తనకు పిఆర్‌ఒ కృష్ణతేజ తెలియదని, చంద్రశేఖర్ కూడా ఎవరో తెలియదని ఎంఎల్‌సి వివరణ ఇచ్చారు. ఇదంతా తనపై కుట్రతోనే వైసిపికి చెందిన నాయకులు ఇలా చేశారని కూడా ఆవేదన చెందారు.




**నాలుగేళ్లలో ఎలాంటి అక్రమాలకు పాల్పడలేదు:** కడపజిల్లాకు చెందిన ఎంఎల్‌సిగా తాను టిడిఏలో చేరుతున్నానని, ఈ కారణంతోనే వైసిపి నేతలు తనపై కుట్రపన్నారని ఎంఎల్‌సి ఖానం తెలిపారు. గత నాలుగేళ్ళలో తన సిఫార్సు లేఖలు ఎప్పుడూ కూడా డబ్బులకు ఇచ్చిన విషయం లేదన్నారు. నిజాయితీగా ఉండేవారికి వైసిపిలో గౌరవం లేదని అన్నారు. అసలు మైనార్టీ మహిళలకు వైసిపిలో తగిన గౌరవం ఇవ్వడంలేదని ఆవేదన చెందారు. మా పిఆర్‌ఒ సెలవులో వెళ్ళాడని, ఆ లేఖను కూడా ఎవరు, ఎవరికి ఇచ్చారో తెలియదని ఎంఎల్‌సి జకియా వెల్లడించారు.







## తెలుగురాష్ట్రాల ప్రజలు సంతోషంగా ఉండాలి

### శ్రీవారి సేవలో ప్రముఖులు

**తిరుమల,అక్టోబరు 20ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో తెలుగుప్రజలు సంతోషంగా ఉండాలని శ్రీవారిని వేడుకున్నట్లు ప్రముఖులు తెలిపారు. ఆదివారం ఉదయం తిరుమల ఆలయంలోనికి తెలంగాణా హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నామవరపు రాజేశ్వరరావు, చెన్నై హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సుధీర్‌కుమార్, సిసిఎఫ్ చిరంజీవిచౌదరి, మాజీకేంద్రమంత్రి పల్లంరాజు తదితరులు కటుంబసభ్యులతో కలసి వేర్వేరుగా పాల్గొన్నారు. టిటిడి అధికారులు స్వామివారి దర్శనం



చేయించారు. రంగనాయకుల మండపంలో వేద పండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## మొదటిఘాట్‌లో ప్రమాదం: తమిళనాడు భక్తులకు గాయాలు



**తిరుమల,అక్టోబరు 20ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల నుండి తిరుపతికి దిగుతున్న వాహనం అదుపుతప్పి మొదటిఘాట్‌లో 15వ మలుపువద్ద డివైడర్‌ను ఢీ కొంది. ఆదివారం ఉదయం జరిగిన ఈ సంఘటనలో తమిళనాడు తిరువవళ్ళూరుకు చెందిన నలుగురు భక్తులు స్వల్పగాయాలకు గురయ్యారు. వాహనాన్ని మలుపు వద్ద తిప్పుతుండగా అదుపుతప్పి రెయిలింగ్‌ను ఢీ కొనడంతో ప్రమాదం జరిగింది. ట్రాఫిక్ స్తంభించింది. సమాచారం అందుకున్న విజిలెన్స్ అధికారులు అక్కడకు చేరుకుని వాహనాన్ని తొలగించడంతో వాహనాలు కదిలాయి.

## తిరుమలలో భక్తుడు ఆత్మహత్య

**తిరుమల,అక్టోబరు 20ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలలో ఓ భక్తుడు ఉరిపోసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు.ఈ సంఘటన ఆదివారం ఉదయం తిరుమలలోని కర్ణాటక భవన సముదాయంలో నూతనంగా నిర్మితమవుతున్న కల్యాణమండపం పై అంతస్థులో చోటుచేసుకుంది. ఆత్మహత్య చేసుకున్న భక్తుడు (50-55) గుండుగీయించుకుని స్వామివారిని దర్శనం చేసుకున్నట్లు తెలుస్తోంది. చీరతో ఉరిపోసుకున్నాడు. కుటుంబ కారణాలుగానీ, ఆర్థిక సమస్యలతో ఈ అఘాయిత్యానికిపాల్పడివుండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నరు. తెలుపురంగు చొక్కా, చేతికి డిజిటల్‌వాచ్, ఎడమచేతికి మోచేయిపై భుజం క్రింద నలుపు, ఎరుపు రంగు వినాయకుని పచ్చ బొట్టు, కుడిచేతిపై హనుమంతుని పచ్చబొట్టు, ఓం అని రాసి ఉంది. బంగారురంగు ఉంగరం



ధరించివున్నాడు. మృతుని వివరాలు లేకపోవడంతో తిరుమల 1టౌన్ పోలీసులు మృతదేహాన్ని అశ్వనీకి తరలించారు. ఈ మృతుని వివరాలు తెలిసిన వారు తిరుమల 1టౌన్ పోలీసులను 0877-2289027 నంబర్‌కుగానీ, 9440796749,9440796771,9966812223 నంబర్లకు వివరాలు తెలియజేసి, సంప్రదించాలని కోరారు.

### నరసన్నపేట హైవేపై ఘోర రోడ్డు ప్రమాదం

## ఇరువురు దుర్మరణం



**నరసన్నపేట (శ్రీకాకుళం జిల్లా) అక్టోబరు 20 ప్రభాతవార్త:** నరసన్నపేట మండల కేంద్రానికి ఆనుకుని ఉన్న జాతీయ రహదారిపై ఆదివారం సాయంత్రం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ద్విచక్ర వాహనంపై వెళ్తున్న పోలాకి మండలం జిల్లేడువలస గ్రామానికి చెందిన నక్క రామారావు (45), తియ్యల భవ్యశ్రీ (16)లకు వెనుక నుంచి వస్తున్న లారీ బలంగా ఢీకొనడంతో అక్కడికక్కడే ఇరువురు మరణించారు. ప్రమాదం జరిగిన తీరుపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాలను పోస్టుమార్టంకు పంపించారు.

## జనవరి 5న హైందవ శంఖారావం సభ

**విజయవాడ అక్టోబరు 20 ప్రభాతవార్త ప్రతినిధి:** తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు హిందువుల మనో భావాలు, సమస్యలు అర్థం చేసుకోవాలని విశ్వహిందూ పరిషత్తు కేంద్రీయ సంయుక్త ప్రధాన కార్యదర్శి డాక్టర్ సురేంద్ర జైన్ అన్నారు. హిందువుల ఆచార వ్యవహారాలను కించపరిచే చర్యలను అరికట్టాలన్నారు. వచ్చే జనవరి 5న విజయవాడలో హైందవ శంఖారావం పేరుతో బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. విజయవాడలో విడుదల చేసిన పత్రికా ప్రకటనలో తిరుమల లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి వ్యవహారం హిందువుల మనోభావాలు దెబ్బతీసిందన్నారు. భక్తుల విశ్వాసాలు, మనోభావాలే కాకుండా దేవాలయాల వ్యవస్థ పెను ప్రమాదంలో పడింది. అందుకే హైందవ శంఖారావం నిర్వహిస్తున్నాం. ఆలయాల్లో భక్తులు సమర్పించే ముడుపులు అధికారులు, పాలక మండళ్ళ ద్వారా దుర్వినియోగం అవుతున్నాయన్న వార్తలు కలవరానికి గురిచేస్తున్నాయి.

తితిదేతో సహా ఇతర దేవాల యాలకు స్వయం ప్రతిపత్తి హోదా కల్పించాలి. ఇందుకు దేశవ్యాప్తంగా ఉద్యమం ప్రారంభించబోతున్నాం అని తెలిపారు.

వార్త

తమ కాళ్ల మూలంగా పక్షులు వలలో చిక్కుకుంటాయి. అలాగే తమ మాటల మూలంగానే మనుషులు చిక్కుల్లో ఇరుక్కుంటారట.

-ట్రోయ్‌గార్డెన్

# ముగింపు లేదా?

ఇజ్రాయిల్‌పై దాడిచేసిన ఏడాది కాలంలోనే అంతర్జాతీయ ఉగ్రవాద సంస్థగా భావిస్తున్న హమాస్‌ను తుదముట్టించేందుకు ఇజ్రాయిల్ దృఢ సంకల్పంతో ఉన్న సంగతి తెలిసిందే. గాజాస్ట్రిప్‌తో మొదలైన యుద్ధకాండ హమాస్‌ను అంతమొందించేంత వరకూ కొనసాగుతున్న ఈ తరుణంలో ప్రస్తుతంహమాస్ కొత్త చీఫ్ ఎవరన్న ఉత్కంఠ పెరిగిపోయింది. రేసులో ఐదారుగురు ఉన్నప్పటికీ అసలు ఈ హమాస్‌పై ఇజ్రాయెల్‌కు ఎందుకింత కక్ష. ప్రతీకారేచ్ఛతో రగిలిపోయిందెందుకన్న ఆలోచనలు కలిగిన వారికి సుదీర్ఘ చరిత్రలే ముందు అధ్యయనం చేయాలి. ఇజ్రాయెల్ పొరుగుననే ఉన్న లెబనాన్,అటుగా ఉన్న గాజాస్ట్రిప్ పాలస్తీనా వంటి వాటితో ఇజ్రాయెల్‌కు సుదీర్ఘకాలంగా పోరు కొనసాగుతూనే ఉంది. ఈ భూభాగాలు మావంటే మావని ఒకరిపై ఒకరు దాడులుచేసుకుంటున్న తరుణంలో లెబనాన్ సరిహద్దులను స్థావరంగా చేసుకుని హమాస్ సంస్థ ఆవిర్భవించింది. అప్పటినుంచి పాలస్తీనా, సిరియాలకు మద్దతుగా కార్యకలాపాలు కొనసాగిస్తూవస్తోంది. అయితే ఇటీవలి కాలంలో ఇజ్రాయెల్ చేస్తున్న దాడులకు హమాస్ సేన కకావికలమైంది. ఉగ్రవాదంతో అభివృద్ధి శూన్యమనితరచూ శాంతివచనాలు పలుకుతున్న దేశాలుసైతం ఇప్పుడు ఇజ్రాయెల్ హమాస్ మధ్యజరుగుతున్న పోరును నిలిపే చర్యలు చేపట్టే సాహసం చేయడంలేదు. ఇక ఇజ్రాయెల్‌ను చూస్తుంటే తమను కాదని ఏసంస్థకూడా బతికి బట్టకట్ట లేదన్న భావనను కలిగించేలక్ష్యం ఆదేశ పాలకుల్లో కనిపిస్తోంది. ఇక హమాస్,అటుహెజ్‌బొల్లా అధినేతలను అంతం చేసిన తర్వాతకూడా యుద్ధవిరమణకు ఆంక్షలు,షరతులు విధిస్తున్న ఇజ్రాయెల్‌కు ప్రపంచ దేశాలు కూడానచ్చచెప్పే ప్రయత్నాలు చేయడంలేదు. హమాస్ అధినేత హతం కావడం ప్రపంచానికి ఎంతో శుభసూచకమని వల్లెవేసిన అగ్రరాజ్యాలుసైతం ఇజ్రాయెల్ కొనసాగిస్తున్న మారణ కాండను నిలిపివేయాలని సర్దుబాటు చేసే ప్రయత్నాలు చేయడంలేదు. ఇక ఇజ్రాయెల్‌కు మద్దతిస్తున్న దేశాల్లో ప్రధానంగా అమెరికా ఉందన్నసంగతి జగమెరిగినసత్యం. హమాస్ చెరలోఉన్న తమ బందీలను విడుదల చేయాలన్నది ఇజ్రాయెల్ ప్రధానషరతు. అంతేకాకుండా అదనంగా ఆయుధాలు వీడి తమకు లొంగిపోతే జనజీవనంలో కలిసేందుకు క్షమాభిక్ష ప్రసాదిస్తామని ఇజ్రాయెల్ పాలకులు ప్రకటిస్తే హమాస్ మాత్రం యుద్ధాన్ని ఇజ్రాయెల్ నిలిపివేసేంతవరకూ తాము బందీలను వదిలిపెట్టే ప్రసక్తి లేదని, అలాకాదని హమాస్‌పై ప్రతీకార దాడులకు పాల్పడితే బందీలపరంగా విపరీత పరిణామాలు తప్పవనిఅటు హమాస్ కూడా హెచ్చరికలు చేస్తోంది. ఈక్రమంలో ఇప్పుడు హమాస్‌వద్ద 23దేశాలకు చెందిన ఇజ్రాయెల్ పౌరసత్వం ఉన్న వ్యక్తులు బందీలుగా ఉన్నారు. వీరిని రక్షణ కవచంగా ఉపయోగించుకుని హమాస్ తన దాడులు కొనసాగిస్తోందని ఇజ్రాయెల్ వాదన. అంతేకాకుండా బందీలను విడుదల చేయకుంటే వెంటాడి మరీవేటాడుతామని ఇజ్రాయెల్ ప్రధాని తీవ్రస్థాయిలో హెచ్చరికలు చేసినాహమాస్ తొణకడం,బెణకడం లేదు. అదేస్థాయిలో హెచ్చరికలు చేసింది. గాజా నుంచి సైనికదళాలను ఉపసంహరించుకోవాలని, కాల్పులను నిలిపివేసి వెనక్కి వెళ్లినపక్షంలో మాత్రమే తాము బందీలను విడుదలచేస్తామని, లేనిపక్షంలో ఇజ్రాయిల్ తీవ్రపరిణా మాలు ఎదుర్కొనక తప్పదనే హమాస్ చీఫ్‌రేసులో ఉన్న ఖలీల్‌అల్ హయ్యా హెచ్చరించాడు. తమ అధినేత వీరమరణం పొందారని, శతృమూకలకు సైతం వెరవకుండా తుదిశ్వాసవరకూపోరాడుతూనే నిలిచాడని, ఆయన మరణం వృధాగా పోనీయబోమని గాజాకు న్యాయం జరిగేంతవరకూ తమ పోరాటం ఆగే ప్రసక్తిలేదంటూ స్పష్టం చేయడంతో ఇక ఇరువైపులా నరమేధం మళ్లీ మొదలవుతుందన్న ఆందోళనలు పెరిగాయి. మరోవైపు ఇజ్రాయెల్‌కూడా గాజాస్ట్రిప్‌లో పౌరులుఖాళీచేసి వెళ్లిపోవాలని లేదంటే తమకు బలికావాల్సి వస్తుందని హెచ్చరికలు పంపిస్తోంది. ఈకారణంగా పాలస్తీనా, గాజాస్ట్రిప్ వాసులుతమకు సానుకూలమయ్యే దేశాలు ప్రాంతాలకు వలసలు పోతున్నారు. ఇక ఈ సమస్యకు ముగింపు ఎప్పుడుఎవరు మధ్యవర్తిత్వం చేస్తారు? ఈ నరమేధం ఇలా కొనసాగాల్సిందేనా? అన్న ప్రశ్నలకు జవాబుల్లేవు. మద్దతు,వత్తాసు పలుకుతున్న దేశాలు కూడా ఇప్పుడు ఈ యుద్ధకాండపై మౌనంతో ప్రేక్షకపాత్ర వహిస్తున్నాయి. ఫలితంగా యధేచ్ఛగా మారణకాండ కొనసాగుతోంది. ముందు బందీల విడుదలకు తోడుకాల్పులవిరమణకు కూడా ఐక్యరాజ్యసమితి ముందడుగు వేయాలి. ఇజ్రాయెల్ సమితి జోక్యాన్ని వ్యతిరేకిస్తున్నా అమెరికా,ఫ్రాన్స్,బ్రిటన్ వంటి దేశాలు ముందుకురావాలి. బెదిరించో బతిమాలో, నయాన్నో భయాన్నో ఇటు ఇజ్రాయెల్‌తోపాటు హమాస్‌ను కూడా దారికి తీసుకురావాల్సిన గురుతర బాధ్యతలు తీసుకోవాలి. అదేవిధంగా అమెరికా ఎక్కడ ఉంటే అక్కడ ప్రత్యర్థిగా నిలిచే రష్యాకూడా ఇప్పుడు గాజాస్ట్రిప్ దమనకాండపరంగా జోక్యం చేసుకోవాలి. కాల్పుల విరమణ జరగాలి. బందీలు క్షేమంగా విడుదలకావాలి. ఆదిశగా ప్రయత్నాలు జరగకపోతే మళ్లీ మనం మరో ప్రపంచయుద్ధం తరహాపరిస్థితులను ఎదుర్కొనక తప్పదని ప్రపంచదేశాలు గుర్తించకపోతే భవిష్యత్తు మొత్తం యుద్ధోన్మాదంతో నిండిపోయే ప్రమాదం ఉంది. ఇరుగుపొరుగు దేశాలు సైతం నిత్యం భయంనీడన అభద్రతా వాతావరణంలో కొనసాగే విపత్కర పరిస్థితులు దాపురిస్తాయని నిస్సందేహంగా చెప్పవచ్చు. ఇప్పటికే అటు లెబనాన్, ఇటు పాలస్తీనా గాజాస్ట్రిప్‌వంటి ప్రాంతాలు మరుభూములుగా మారిపోయాయి. జనజీవ నానికి ఎంతమాత్రం అనువుగా లేవు. కుప్పకూలిన శిథిలాలే ఎటుచూసినా వెక్కిరిస్తున్నాయి. శాంతి చర్చలకంటే ముందు యుద్ధవిరమణ అత్యంత ముఖ్యం అన్నదిపెద్దన్న పాత్రపోషించే దేశాలు కీలక భూమిక పోషించాల్సిన బాధ్యతను గుర్తుచేస్తున్నాయి.

జీవితం అంటే ఒక సమస్య నుంచి మరొక సమస్యకు ప్రయాణం మాత్రమే. ఏ సమస్యలూ లేని జీవితం ఉండదు.



ఎమర్సన్

తక్కువ పదాల్లో ఎక్కువ విషయాలను చెప్పడం మేధావుల లక్షణమైతే చెప్పేదేమీ లేకపోయినా ఎక్కువ పదాలు వినియోగించడం మూర్ఖుల లక్షణం.



మహాత్మాగాంధీ

# ప్రజావాక్కు



## బాధితులు చాలా మంది ఉన్నారు!

గత ప్రభుత్వంలో నాకంటే బాధితులు ఎవరున్నారు అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రశ్నించడం వాస్తవాలకు దూరంగా ఉంది. మచ్చుకు కొన్ని పరిశీలిస్తే, వారి నివాసానికి కూతవేటు దూరంలో ఉన్న అమరావతి రాజధానిమహిళా రైతులు ఐదు సంవత్సరాలపాటు పాలకుల దమనకాండను భరించారు. వై.ఎస్. వివేకానంద రెడ్డిని అయినవాళ్లే కిరాతకంగా హత్య చేస్తే న్యాయం కోసం వారి కుమార్తె ఇప్పటికీ పోరాటం చేస్తున్నారు. న్యాయం లభించకపోగా ఎదురు కేసులు ఎదుర్కోవలసిన దుస్థితి. అలాగే ముంబాయి సినీ నటి కాదంబరీ జైత్వానిపై వేధింపులు అప్పటి ముఖ్యమంత్రి కార్యాలయం పర్యవేక్షణలో జరిగిన వైనం రాష్ట్ర ప్రజలందరినీ విస్తుగొలిపింది.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

## కాలుష్యం కోరల్లో 'యమునా' నది

ఒకప్పుడు యమునా నదిజలాలంటే పవిత్రమైనవిగా భావించేవారు. హిమాలయాల నుంచి వచ్చే స్వచ్ఛమైన జలాలు ఇవి. కానీ ఇప్పుడు యమునా జలాలంటే కాలుష్యానికి ఆలవాలం. జనాభా పెరగడం, స్వాతంత్ర్యానంతరం నదీ తీరాన పారిశ్రామికీకరణ విపరీతంగా జరగడంతో నది కాలుష్యం కాలక్రమేణా పెరుగుతూవచ్చింది. మానవ,పారిశ్రామిక వ్యర్థాలన్నీ నదిలోకి చేరి కాలుష్యానికి యమునా నది కేరాఫ్ అడ్రస్‌గా మారింది. ముఖ్యంగా దేశ రాజధాని ఢిల్లీ సమీపంలో యమునా నది మురుగు కాల్వను తలపిస్తుంటుంది. పారిశ్రామిక వ్యర్థాల కారణంగా నది నురగలు తేలుతూ దర్శనమిస్తోంది. ఢిల్లీ సమీపంలో ప్రవహించే ఈ నది నీటిని నేరుగాతాగడం, పంటలకు వాడటం ప్రమాదకరమని నిపుణుల పరిశీలనలో తేలింది. యమునా నది ప్రక్షాళనకు శాశ్వత ప్రాతిపదికన కార్యాచరణ రూపొందించాలి.

-అప్పన్న గొనప, విశాఖపట్నం

## అందరికి అందుబాటులో జన్ ఆరోగ్య యోజన

కేంద్రప్రభుత్వం ఎంతో ఉద్దత్తా ఆశయంతో ప్రారంభించిన జన్ ఆరోగ్య యోజన కేవలం కొంత మందికి మాత్రమే అందుతుండడం విచారకరం. అందరి అభివృద్ధి అని ప్రభుత్వం తమ విధాన ప్రకటనలోనే తెలిపినప్పుడు అది ఆక్షన్‌లోకి కూడా రావాలిగా కొందరికి మాత్రమే దక్కితే వారి ఆరోగ్యం మాత్రమే బాగుపడితే ఎలా?

-భారత అవినాష్, జనగామ

## మూసీని మించిన సమస్యలున్నాయి

రాష్ట్రంలో ఎన్నోరకాల సమస్యలతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. కానీ ముఖ్యమంత్రి, ప్రతిపక్ష నేత కెటిఆర్‌కు కేవలంమూసీనది మాత్రమే పెద్దసమస్యగా తయారైంది. మొదట మూసీ సుందరీకరణ అని హైడ్రాతో హడావిడి చేశారు. ఇప్పుడు పునర్జీవం పేరుతో కృషి చేస్తున్నారు. గత నెల రోజులుగా ఇదే అంశంపై కెటిఆర్ రేవంత్‌రెడ్డిల మధ్య తీవ్రస్థాయిలో వాదులాట జరుగుతోంది. ఒకరు ఎలాగైనా మూసీ నది ప్రక్షాళన చేసి తీరుతాం అని,ఎలా చేస్తారో చూస్తాం అని ఎవరి శక్తి మేరకు వారు మాటలతో తలబడుతున్నారు. సిఎం ఎన్నో విధాలుగాప్రజల్నిఇటు ప్రతిపక్షాలనుఒప్పించే ప్రయత్నాలు చేస్తున్నారు. అయినాకూడా ప్రతిపక్షంఎందుకు మొండివైఖరికిపోతుంది. ఇలాప్రతిపనికివాదులాడితే రాష్ట్రంఅభివృద్ధిఎలా జరుగుతుంది.

- శ్రిష్టి శేషగిరి, సికింద్రాబాద్

## ఇవిఎంల మాటేమిటి?

జమిలి ఎన్నికలను ఎదుర్కొందాం అని వైకాపా అధ్యక్షుడు వై.ఎస్. జగన్ పార్టీ శ్రేణులకు పిలుపు ఇచ్చారు. అయితే చాలా మంది వైకాపా నేతలు ఈవిఎంలపై సందేహాలు వ్యక్తం చేస్తూ ఎన్నికల్లో పోటీ చేయబోమని ప్రకటనలు ఇస్తున్నారు. మరి జగన్ ఈ అంశంపై కూడా కోర్టుకు పోతారా లేక పోటీ నుంచి తప్పుకుంటారో వెంటనే తేల్చాలి. ఇప్పటికే చాలా మంది నేతలు పార్టీకి భవిష్యత్తు లేదని పార్టీని వీడుతున్నారు. పార్టీ శ్రేణుల్లో నిరాశ, నిస్పృహలు చోటు చేసుకుంటున్నాయి. సజ్జల వంటి సలహాదారుల వలనేపార్టీ తీవ్రంగా నష్టపోయిందని ఇప్పటికే ఆగ్రహంతో ఉన్నారు. మరి ఈ మాజీ సలహాదారులను జగన్ దూరంగా పెడతారా లేక వారి సేవలను యధాతథంగా వినియోగించుకుంటారా జగన్ స్పష్టం చేయాలి.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

## పెరుగుతున్న రైలు ప్రమాదాలు

ఇటీవల రైలు ప్రమాదాలు, బోగీల్లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణాల వల్ల మంటలు తరచూ సంభవిస్తున్నాయి. కారణాలు అనేకంకావొచ్చు. మానవ తప్పిదంతోపాటు యాంత్రిక వ్యవస్థ, ఇంజిన్ సిబ్బందిపై తనిఖీ, ఉదాసీనత వగైరా మూల కారణం. కొత్త అధునాతన విధానాలు పెట్టినా, వాటి పనితీరు సమర్థనీయమైన శిక్షణ ఉన్నప్పుడు మాత్రమే కొంతైనా రక్షణ. సిబ్బంది కొరత ఏ మాత్రం ఉండరాదు. కొన్నివేల ప్రాణాలు విపత్కర సమయంలో తప్పించే అవకాశం ఉంటుంది.

-బొల్లోజు మేఘనాథం, విశాఖపట్నం

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# పోలీసులకు నిజమైన నివాళి లభించాలి

**ఆర్మీకి శత్రువులు ఎవరో తెలుసు! పోలీసులకు ఏ రోజుకారోజు శత్రువులు, మిత్రులు మారుతుంటారు. నిజానికి పోలీసులకు ప్రజలు శత్రువులు కానేకారు. అసాంఘిక శక్తులు, నేరస్తులు ప్రజలలోంచి వస్తారు కాబట్టి వారిని నియంత్రించడానికే పోలీసులని ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. తమ్ముడు తన వాడైనా ధర్మం తప్పని రీతిలో పోలీసులు వ్యవహరించిననాడు ప్రజలకు హితుడుగా, బంధువుగా ఒక్కొక్కప్పుడు మార్గదర్శిగా కూడా ఉండగలడు. ఆ రోజు రావాలని పౌరులు ఆశించడంలో తప్పులేదు. పోలీ సులు ఒక్క రోజు విధి నిర్వహణకు హాజరుకాకుంటే జన జీవనం అస్తవ్యస్తం అవుతుంది. పోలీసులు అందుకోసమే క్రమశిక్షణ తప్పకూడదు. ప్రజలు పోలీసుల విలువను అందుకే గుర్తించ తప్పదు. అమరులైన పోలీసుల విలువ, త్యాగం ప్రజలు గుర్తించాలంటే యూనిఫాంలో ఉన్న పౌరుడిగా నిరంతరం ఉండాలి.**



రావులపాటి సీతారాంరావు

బ్రిటిష్ దాస్య శృంఖలాల నుంచి విముక్తి పొందిన తర్వాత దేశంలోని దాదాపు అన్ని వ్యవస్థలనుమన దేశ అవసరాలకు అనుగుణంగా ప్రక్షాళించుకున్నాం కాని ఎందుకనో పోలీసు వ్యవస్థ మూలాల్లోకి వెళ్లి మార్పులను చేర్పులను అనుకున్న రీతిలో చేసుకోలేకపోయాం. రక్షణ, నేర పరిశోధన, శాంతిభద్రతల అవశ్యకత ప్రజలకు అవసరం అని అందరికీ తెలుసు. మన రాజ్యాంగం కూడా పోలీసు ఎంత అవసరమో పరిగణనలోకి తీసుకోబట్టే చట్టాలను అమలుచేసే బాధ్యత పోలీసులకు అప్పచెప్పింది. రాజ్యాంగం గుర్తించింది కానీ కాలక్రమేణా ఈ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికలద్వారా ఏర్పడిన ప్రభుత్వాలు మొక్కుబడి సంస్కరణలు తలపెట్టాయి. కానీ వాటిల్లో కొన్నిటినైనా మనసు పెట్టి అమలు చేసిన దాఖలాలు లేవు. కారణం ఎవరు, ఏ తప్పిదం చేసినా ప్రభుత్వాలకు పూర్వకాలం రాజదర్బారులోని ఒక దెబ్బల అబ్బాయివలె ఈ దేశ ప్రజాస్వామ్యవ్యవస్థలో పోలీసు వ్యవస్థ 'దెబ్బల అబ్బాయి'గా పనికి వస్తున్నదా అన్న చిన్నపాటి శంక మేధావులకు కలుగుతున్నది. ఆ విధంగా ఊహించడం కూడా పొరపాటే కానీ పోలీసులు కాలానుగుణంగా ఎందుకు ప్రజలకు దగ్గరకాలేక పోతున్నారు అన్న విమర్శ వెలికి వచ్చినప్పుడల్లా పదవుల్లో లేని రాజకీయ నాయకులు, అధికారంలో ఉన్న పాలకులను వీరే అన్నట్లుగా వేలెత్తి చూపుతారు. అధికారంలోని పాలకులు మాత్రం పోలీసుల మీద ఈగవాలనీయకుండా ప్రతిపక్షాల గడుసుతనాన్ని తప్పుపట్టడం పరిపాటిగా మారింది. అక్టోబరు 21 నాడు ప్రతి సంవత్సరం అమర పోలీసు సంస్మరణ దినం పాటిస్తూ నివాళులు పోలీసు వారు విధాయకంగా అర్పిస్తున్నారు కానీ ప్రజల మాన, ప్రాణాలను రక్షించే పోలీసుల్లో త్యాగం చేసిన వారిని గుర్తించి, హృదయపూర్వక నివాళులు ప్రజలు మొక్కుబడిగా అర్పిస్తున్నారేమో అన్న భావన ఎక్కువ మందిలో కలుగుతున్నది. దానికి కారణం పోలీసులా? ప్రజలా?ప్రజల చేత ఎన్నుకోబడ్డ ప్రభుత్వాలా? అన్న ప్రశ్నలకు 'అందరూ' అనే జవాబు వచ్చినా ఆశ్చర్యపడాల్సిన అవసరం లేనేలేదు. పోలీసులు చట్టాలకు బద్దులు! చట్టాలను అమలు చేయడానికి బాధ్యులు. నేరస్తులు ఎవరైనా సరే పోలీసులు వారికి సేకరించిన సాక్ష్యాల ద్వారా శిక్షపడేట్లు న్యాయస్థానాల్లో ప్రవేశపెట్టే బృహత్తరమైన బాధ్యతను అనేక కారణాల వల్ల నిర్వర్తించలేకపోతున్నారనే మాట ప్రజలలో గాఢంగా నాటుకొనిపోయింది. అందువల్ల ప్రజలు పైపై నివాళులే అమర పోలీసులకు అర్పిస్తున్నారేమో అన్న చర్చకూడా ఉంది. పాలకులు దురదృష్టవశాత్తు పోలీసులను అంగరక్షకులుగా, వారు చెప్పింది చేసే వారిగా కొండొకచో చట్టాలను అతిక్రమించి తమకు సహాయపడేవారిగా ప్రభుత్వంలో ఉన్నంత కాలం చూడటానికి అలవాటు పడ్డారు! అందుకనే పాలనలో ఉన్ననాళ్లు అడుగులకు మడుగులొత్తే విధంగాఉంటేనే బాగు అన్నరీతిలోవ్యవహరిస్తున్నారు. పోను పోను కాలక్రమేణా పొరపాటును అలవాటుగా పోలీసులలో కొంత మంది మార్చుకుండటం వల్ల ఈ విమర్శలకు తావిస్తున్నారు. తప్పని తెలిసిన చాలామంది పోలీసులు సరిదిద్ద లేని నిస్సహాయ స్థితిలోకి నెట్టబడుతున్నారు. ఇది పాలకులకు సౌకర్యంగానే ఉండటంతో పోలీసు సంస్కరణలను అటకెక్కించారు. చట్టాలను పాటించే ప్రజలకు పోలీసులతో సంబంధ బాంధవ్యాలు పెద్దగా ఉండవు. కానీ పోలీసుల రక్షణ వారికి నిరంతరం అవసరం. నేరాలు జరిగినప్పుడు, శాంతి భద్రతల పరిస్థితులు ఏర్పడినప్పుడు మత కల్లోలాలు చెలరేగినప్పుడు,మూకలు ఏదో కారణం వల్ల దాడులు చేస్తున్నప్పుడు ప్రజలకు పోలీసుల అవసరం, రక్షణ కచ్చితంగా ఉంటుంది. నిజానికి ప్రజలు ఒక్కొక్కప్పుడు శాంతి సంఘాలుగా ఏర్పడి, పోలీసులకు అలాంటి మతకల్లోలాను, దాడులను అణిచేందుకు సహాయసహకారాలు అందిస్తూనే ఉంటారు. కొన్ని సార్లు ట్రాఫిక్ నియంత్రణలో కూడా వలంటీర్లుగా ఏర్పడి స్వచ్ఛందంగా సహకారం అందించడం చూస్తూనే ఉంటాం. అయితే పౌరులు ముఖ్యంగా ఏదో పని మీద, తమ అవసరం మేరకు పోలీసుల సహాయం కోసం వెళ్లినప్పుడు సరిగా గౌరవాన్ని ఇవ్వరని చట్టాలను గౌరవించే పౌరులనూ, చట్టాలను ఉల్లంఘించే వారికంటే తక్కువగా ఈసడింపు ధోరణితో చూస్తారని అనవసర ఆర్భాటాన్ని ప్రదర్శిస్తూ భయంకలిగించే రీతిలో వ్యవహరిస్తారని కొన్ని విమర్శలు కూడా ఉన్నాయి. ఇప్పుడు అలాంటి ఆరోపణలు చాలా వరకు తగ్గాయి. అయినా ఈ అపప్రదను ప్రజల ఆలోచనల నుంచి తొలగించాల్సిన బాధ్యత కచ్చితంగా పోలీసు వ్యవస్థ మీద ఉంది. ప్రజలలో అయిదు శాతం కంటే ఎక్కువగా పోలీసు అవసరం ఎక్కువ మందికి ఉండనే ఉండదు. పండగలకూ, పబ్బాలకూ, క్రికెట్ మ్యాచ్‌లకూ, అలాంటి వాటికే పోలీసులను ప్రజలు దగ్గర్నుంచి చూస్తారు. వారిసహాయాన్ని అర్థిస్తారు. అలాంటి సందర్భాలలో ప్రజలకు స్నేహితులుగా పోలీసులు వ్యవహరిస్తే ప్రజలు నెత్తిమీద పెట్టుకుంటారు. ఈ మధ్యకాలంలో పోలీసులు స్నేహభావంతో ప్రజలతో వ్యవహరించాలని తాపత్రయపడటమేకాదు ఫ్రెండ్లీ పోలీసు నినాదంతో వారికి దగ్గరకావాలని ప్రయత్నిస్తున్నారు. మైత్రీ ప్రజా పోలీసు, కమ్యూనిటీ పోలీసింగ్ లాంటి ఎక్స్‌పరిమెంట్స్‌తో తమవంతు కృషి పోలీసులు చేస్తున్నారు. ప్రజలు వారిభావాలను సరైన రీతిలో అర్థం చేసుకొని తమలోంచి వచ్చిన వారే అనే సద్భావనతో దగ్గరవుతే నిజమైన స్నేహం ఏర్పడుతుంది? పోలీసులకు కావల్సింది నైతిక స్థైర్యం, చట్టానికి బాధ్యులుగా వ్యవహరిస్తున్నప్పుడు ప్రోత్సహించే పాలకులు, గౌరవప్రదమైన జీతభత్యాలు,మార్పుకు అనుగుణంగా శిక్షణ, మానవత్వం కోల్పోని పనితీరు, వారి కనీస సౌకర్యాల పట్ల పాలకుల శ్రద్ధ, ఆరోగ్య రక్షణలాంటివి చాలు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత పరిస్థితులు మెరుగవుతున్నాయి కానీ పోలీసుల పట్ల, ఇతర దేశాలలోని ప్రభుత్వాలు చూపించే ఆదరణ, కొరవడుతున్నట్లు పోల్చి చూస్తే ఎవరికైనా అవగతమవుతుంది. సమాజ రక్షణకే పోలీసులను వాడుకోవాలి. వ్యక్తిగత రక్షణలకు, సెక్యూరిటీ గార్డ్సు లాంటి దళాలను ప్రభుత్వాలు ఏర్పరుచుకోక తప్పదు. ఆర్మీ అవసరం దేశ సరిహద్దుల అవతల! సరిహద్దుల లోపల పోలీసుల అవసరం ఉంది. ఆర్మీకి శత్రువులు ఎవరో తెలుసు! పోలీసులకు ఏ రోజుకారోజు శత్రువులు, మిత్రులు మారుతుంటారు. నిజానికి పోలీసులకు ప్రజలు శత్రువులు కానేకారు. అసాంఘికశక్తులు, నేరస్తులు ప్రజలలోంచి వస్తారు కాబట్టి వారిని నియంత్రించడానికే పోలీసులని ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. తమ్ముడు తన వాడైనా ధర్మం తప్పనిరీతిలో పోలీసులు వ్యవహరించిననాడు ప్రజలకు హితుడుగా, బంధువుగా ఒక్కొక్కప్పుడు మార్గదర్శిగా కూడా ఉండగలడు. ఆ రోజు రావాలని పౌరులు ఆశించడంలో తప్పులేదు. పోలీసులు ఒక్క రోజు విధి నిర్వహణకు హాజరుకాకుంటే జన జీవనం అస్తవ్యస్తం అవుతుంది. పోలీసులు అందుకోసమే క్రమశిక్షణ తప్పకూడదు. ప్రజలు పోలీసుల విలువను అందుకే గుర్తించ తప్పదు. అమరులైన పోలీసుల విలువ,త్యాగం ప్రజలు గుర్తించాలంటే యూనిఫాంలో ఉన్న పౌరుడిగా నిరంతరం ఉండాలి. ●



# ప్రభుత్వ బడుల్లో విద్యార్థుల సంఖ్య పెరిగేదెలా?

తరిగోపుల నారాయణస్వామి

ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల సంఖ్య ప్రతి సంవత్సరం గణనీయమైన సంఖ్యలో తగ్గిపోతున్నది. దీనికి గల కారణాలను ప్రభుత్వాలు, విద్యాధికారులు కచ్చితమైన కారణాలను క్షేత్రస్థాయిలోకి వెళ్లి అన్వేషించవలసిన అత్యవసర పరిస్థితి ఉన్నది. దీనికి గల కారణాలను విశ్లేషించుకుంటే ప్రధానంగా విద్యాధికారులు, ఇతర స్వచ్ఛంద సంస్థలు, తల్లిదండ్రుల వద్దకు వెళ్లి ఏమి ఆశిస్తున్నారో మొదటిగా తెలుసుకోవాలి. ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండేలా బోధన అమరిక ఉండాలి. రెండు,మూడు తరగతులకు కలిపి ఒక ఉపాధ్యాయుడు ఉండే ఏకోపాధ్యాయ విధానాన్ని అమలు చేయకూడదు. ఉపాధ్యాయులకు విద్యార్థుల బోధించే విలువైన బోధన సమయంలో బోధనేతర పనులు ఇవ్వకూడదు. ఉపాధ్యాయులకు శిక్షణాతరగతులు తదితర కార్యక్రమాలు వేసవి సెలవుల్లో మాత్రమే నిర్వహించాలి. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు అదనపు ప్రోత్సాకాహాలు ఇవ్వాలి. ప్రభుత్వరంగంలో ఉన్న పాఠశాలల్లో విద్యార్థులను చదివించినట్లయితే మానసిక శారీరక వికాసం కలుగుతుంది అనే భావనను తల్లిదండ్రులకు, విద్యార్థులకు తెలపాలి. ప్రభుత్వరంగంలో ఉన్నసేవలను ఉపయోగించుకున్నట్లయితే అదనపు వ్యయాన్ని తగ్గించుకొని కుటుంబాలు ఆర్థిక పరిపుష్టిని కాపాడుకుంటారు అనే భావన ప్రతి కుటుంబం దగ్గరికి వెళ్లి తెలియ చేయాలి. విద్యకు సంబంధించి కావొచ్చు, లేదా ఆరోగ్యపరమైన సేవలు కావొచ్చు ప్రభుత్వరంగంలో మాత్రమే పొందితే ప్రభుత్వ రంగంలో ఉద్యోగ అవకాశాలు పొందవచ్చును అనే చైతన్యాన్ని తల్లిదండ్రులు, విద్యార్థుల్లో పెంపొందించాలి. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో ఒకేరకమైన కరికులంను అమలు చేయాలి. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో అన్ని రకాల పరీక్షలను ఒకే కాలంలో ప్రభుత్వరంగం ఆధ్వర్యంలో నిర్వహించి ఫలితాలను వెల్లడించాలి. ఇందులో ఎటువంటి




తప్పులతడకలు లేకుండా, పేపర్ లీకులు లేకుండా చూసుకోవాలి. ప్రైవేట్ రంగంలో పాఠశాలలకు అనుమతి ఇచ్చే విషయంలో కొంచెం నిర్దిష్ట సంఖ్యకు లోబడి అనుమతించవలెను. కనీసం ప్రాథమిక విద్య వరకు పూర్తిగా ప్రభుత్వ రంగంలో నిర్వహించేటట్లు చర్యలు తీసుకొనవలెను. ప్రాథమిక విద్యవరకు మాతృభాషలోనే బోధన జరిగేలా అన్ని రంగాలలో ఉన్నటువంటి పాఠశాలలో నిర్బంధంగా అమలు పరచాలి. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి తల్లిదండ్రులు ఉపాధ్యాయులు వివిధ రంగాలలో ఉన్నప్రముఖుల అభిప్రాయాలను తీసుకోవాలి. ప్రభుత్వ ప్రోత్సాహకాలు అన్ని ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు మాత్రమే అందేలా చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వరంగ పాఠశాలల్లో విద్యార్థుల, తల్లిదండ్రుల కోరిక మేరకు అన్ని మాధ్యమాలను అందుబాటులో ఉంచాలి. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య ఆధారంగా కాకుండా సబ్జెక్టుల ఆధారంగా ఉపాధ్యాయులను కేటాయించాలి. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు భవిష్యత్తులో జరిగే కాంపిటీటివ్ ఎగ్జామ్ పరిజ్ఞానాన్ని కూడా బోధించాలి. అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల శారీరక వికాసం కోసం ఆట స్థలాలను కేటాయించాలి. అలాగే ప్రతిపాఠశాలకు క్రీడా బోధకులను నియమించాలి. క్రీడలను ప్రోత్సహించే విధంగా నిధులను కూడా కేటాయించాలి. అలాగే వృత్తిపరమైన విద్యా విధానాన్ని కూడా కొనసాగించాలి. అంతేకాకుండా పనిపట్ల ఏకాగ్రత పెంపొందించే చర్యలకు శ్రీకారం చుట్టాలి. అంటే వ్యవసాయం, రకరకాల వృత్తిపనులపై పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులకు పరిజ్ఞానాన్ని పెంపొందించాలి. ప్రభుత్వ పాఠశాలల్లో తమ పిల్లలు చదివితే తక్కువ స్థాయి అనే భావన నేటి సమాజంలో ఎక్కువ మంది తల్లిదండ్రులకు ఉన్నది. ఈ భావనను వారి మది నుంచి వైదొలిగింప చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. ఈ విధంగా అనేక మెరుగైనటువంటి పద్ధతులను అన్వేషించి ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయడం నేటి ప్రజా ప్రభుత్వం బాధ్యత. చివరిగా విద్య, వైద్యం, న్యాయం, ప్రభుత్వరంగంలో ఉండుట ప్రజాస్వామ్యం మూల సూత్రం. ఈ మూల సూత్రాలను అమలుపరచటం ప్రజాప్రభుత్వ కర్తవ్యం. ●

# సమగ్ర కుటుంబ సర్వేపై సందేహాలు, సవాళ్లు!

చిలగాని జనార్ధన్

తెలంగాణలో మరోసారి చేపట్టే సమగ్ర కుటుంబ సర్వేపై సర్వత్రా చర్చ జరుగుతుంది. అసెంబ్లీ ఎన్నికల ముందు బిసిలకు కాంగ్రెస్ 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని ఇచ్చిన హామీ మేరకు అసెంబ్లీలో తీర్మానం చేపట్టడం, తాజాగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకుమారి జీవో 18 జారీ చేశారు. 60 రోజుల్లో గణన ప్రక్రియ పూర్తి చేసి స్థానిక ఎన్నికలకు వెళ్లాలన్నది సర్కారు ఉద్దేశం. బిసిల గణన చేపట్టాలంటే సమగ్ర సర్వే ద్వారానే సాధ్యమని నిర్ణయించిన కాంగ్రెస్ సర్కారు, ఆ దిశగా చర్యలు చేపట్టనుంది. సామాజిక, ఆర్థిక, ఉద్యోగ, ఉపాధి, రాజకీయ, కుల సర్వే చేపట్టనున్న సందర్భంలో అనేక సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ప్రజల్లో అనేక అనుమానాలూ వ్యక్తమవుతున్నాయి. సర్వే విధానం, ఆ తరువాత ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలపై ప్రజల్లో అనుమానాలు చోటు చేసుకుంటున్నాయి. ప్రధానంగా ప్రస్తుతం పొందుతున్న సంక్షేమాల్లో కోత విధించే అవకాశాలూ ఉంటాయనే అపోహలూ సహజమే. ఈ పరిస్థితుల్లో తెలంగాణలో చేపట్టే సర్వే రాష్ట్ర ప్రభుత్వానికి సవాల్‌గా మారింది. 2014 ఆగస్టు మాసంలో అప్పటి టిఆర్ఎస్ సర్కారు తెలంగాణలో సమగ్ర కుటుంబ సర్వే చేపట్టింది. ఒకే రోజు నాలుగు లక్షల మంది ఉద్యోగులచే ఇంటింటి సర్వే నిర్వహించింది. కుటుంబ వ్యక్తిగత వివరాలు, ఆర్థిక, సామాజిక, స్థిర, చర ఆస్తులు తదితరఅంశాల్లో సర్వే చేపట్టింది అప్పటి ప్రభుత్వం. అప్పుడు జనాభా గణనతోపాటు ఓసి 21 శాతం, బిసి 51, ఎస్సీ 18, ఎస్టీ 10 శాతంగా తేల్చారు. అన్నిఅంశాలను ఇందులో పొందుపర్చారు. ఇందుకు ఉమ్మడి జిల్లాకు సుమారు రూ.3కోట్ల చొప్పున మొత్తం రూ.33కోట్లు ఖర్చు చేసింది అప్పటి ప్రభుత్వం. ఇంత చేసినా అప్పటి నుండి ఇప్పటివరకు గత, ప్రస్తుత ప్రభుత్వాలేవీ ఈ లెక్కలను పరిగణనలోకి తీసుకోలేదు. సంక్షేమ పథకాలకు లబ్ధిదారుల ఎంపిక, రిజర్వేషన్లు తదితర అంశాలకు ఆ లెక్కలను పరిగణనలోకి తీసుకోవడం లేదు. గత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుని పెద్దఎత్తున చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేను పక్కన వేయడం, అప్పటి లెక్కలను మరుగున పడేయడం వల్ల లక్ష్యం కూడా నెరవేరలేదు. జనాభా దామాషా ప్రకారం ఆర్థిక, రాజకీయ, సామాజిక రంగాల్లో కేటాయింపులు చేయాలనే డిమాండ్ దశాబ్దాల కాలంగా ఉంది. అయితే ఆ దిశగా గత ప్రభుత్వం ఎలాంటి చర్యలూ చేపట్టలేదు. పైగా బిసిలకు అంతకుముందు స్థానిక సంస్థల్లోని రిజర్వేషన్లను తగ్గించి ఎన్నికలు నిర్వహించడం పట్ల ఆయావర్గాల్లో ఆందోళనలువ్యక్తమయ్యాయి. మొత్తం రిజర్వేషన్లు 50 శాతానికి మించరాదనే సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు గతంలో బిసిలకు స్థానిక సంస్థల్లో ఉన్న 34శాతం రిజర్వేషన్లను 22.79 శాతానికి తగ్గించింది అప్పటి టిఆర్ఎస్ సర్కారు. దీంతో బిసిలు పదిశాతం రిజర్వేష



న్లు కోల్పోవాల్సి వచ్చింది. గత అసెంబ్లీ ఎన్నికల ముందు బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని హామీ ఇచ్చింది కాంగ్రెస్. ప్రస్తుతం ఉన్న సుమారు 23శాతం బిసి రిజర్వేషన్లను 42 శాతానికి పెంచడం ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వానికి సవాలుగా మారింది. దీనివల్ల ప్రస్తుతం పొందుతున్న మిగతా సామాజిక వర్గాలు ఆయా రిజర్వేషన్లను తగ్గించుకోవాల్సి వస్తుంది. 50శాతానికిపైగా బిసిలు ఉన్నప్పటికీ వారికి 42 శాతం రిజర్వేషన్లు కల్పించాల్సిందేననే డిమాండ్ బలంగా వినిపిస్తుంది. ఇందులో భాగంగా సమగ్ర కుటుంబ సర్వేకు ఆదేశాలు జారీ చేసింది రేవంత్ సర్కారు. రిజర్వేషన్ల పెంపు ప్రస్తుత పరిస్థితుల్లో సర్వే చేపట్టడం ప్రభుత్వానికి సవాల్‌గా మారింది. ఇంటింటి సర్వే నేపథ్యంలో ప్రజల నుండి వివరాల సేకరణ అధికారులకు టాస్క్‌గా మారనుంది. కుటుంబ సభ్యులిచ్చే వివరాలు (ఆదాయం, ఆస్తులు, ఉద్యోగ, ఉపాధి) అంశాల నిర్ధారణ అధికారులకు పరీక్షగా మారే అవకాశాలున్నాయి. కుటుంబ డిజిటల్ కార్డు మంజూరు, ఇందిరమ్మ ఇల్లు, ఇతర సంక్షేమ పథకాలకు లబ్ధిదారుల ఎంపిక ఏ ప్రాతిపదికన చేపడుతారనే సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. వాస్తవాలు తెలిస్తే తమకు పథకాల్లో లబ్ధి చేకూరదనే ఉద్దేశంతో కొందరు తప్పుడు సమాచారాన్ని ఇచ్చే అవకాశాలూ లేకపోలేదు. గతంలో ఒకే రోజు నిర్వహించగా, ప్రస్తుత పరిస్థితుల్లో సాధ్యం కాదనే అభిప్రాయం ఉద్యోగుల్లో నెలకొంది. గత పదేళ్ల క్రితం చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేతో ప్రస్తుతం చేపట్టే సర్వేను పోల్చి సరిచూస్తే తెలంగాణలోని ఆయా వర్గాల పరిస్థితులూ తెలుస్తాయి. పదేళ్ల తరువాత చేపట్టే సర్వే వివరాల ప్రకారం తెలంగాణ ప్రభుత్వం సంస్కరణలు, సంక్షేమాలు చేపడుతుందా?అనే విషయాలపై ప్రభుత్వం నుండి క్లారిటీరావాల్సి ఉంది. దేశవ్యాప్తంగా జనాభా గనన చేపట్టాల్సి ఉంది. 2011 తరువాత మళ్లీ గణన చేపట్టలేదు. ప్రతి పదేళ్లకోసారి జనాభా గణనచేపట్టాల్సి ఉండగా,కరోనా కారణంగా2021లో చేపట్టే గణన వాయిదాపడింది. పార్లమెంటు ఎన్నికలనెపంతో కేంద్ర ప్రభుత్వం గణన వాయిదా వేసింది. దేశవ్యాప్త గణన ఎప్పుడు చేపడుతారనేది స్పష్టత లేకుండాపోయింది. కేంద్ర ప్రభుత్వం కులగణన చేపట్టాలనే డిమాండ్ కూడా వినిపిస్తోంది. కేంద్రప్రభుత్వం చేపట్టే గణనలో ఏయే అంశాలు పరిగణనలోకి తీసుకుంటుందనేది తేలడంలేదు. కేంద్రప్రభుత్వమే పూర్తి స్థాయిలో దేశవ్యాప్తంగా ఆర్థిక, సామాజిక, ఉద్యోగ, ఉపాధి రాజకీయ సర్వే చేపడితే ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టనున్న సర్వే అవసరం ఏమాత్రం ఉండేది కాదు. కోట్లాది రూపాయల ప్రజాధనం వృధా అయ్యేది కాదు. ప్రజలు ఆయా సామాజిక వర్గాల్లో నెలకొన్న అనేక సందేహాలు కూడా నివృత్తి అయ్యే అవకాశాలు ఉంటాయి. దీనివల్ల కేంద్రప్రభుత్వం కొత్తగా సంక్షేమ కార్యక్రమాలు చేపట్టే అవకాశాలు ఉంటాయి. పేదరిక నిర్మూలన, ఉద్యోగ, ఉపాధి కల్పన, ఇతర ఆయా సామాజిక వర్గాల్లో నెలకొన్న అసమానతల రూపకల్పనకు తగు చర్యలు తీసుకునే అవకాశాలు ఉంటాయి. కాని కేంద్రప్రభుత్వం ఈ అంశాలను దాటవేస్తూ వస్తుందనే విమర్శలున్నాయి. ఇప్పటికైనా కేంద్రప్రభుత్వం జనాభాగణనపై స్పష్టతనివ్వాల్సిన అవసరం ఉంది. ●


# దిగ్గజనేతలందరూ తొలి జాబితాలోనే..

## మహారాష్ట్రలో 99 మంది అభ్యర్థులను ప్రకటించిన బిజెపి



**ముంబయి, అక్టోబరు 20:** మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి భారతీయ జనతాపార్టీ ప్రకటించిన అభ్యర్థులు మొదటి జాబితాలోనే డిప్యూటీ ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ ఉన్నారు. మొత్తం 99 మందితో కూడిన బిజెపి అభ్యర్థుల జాబితాను ఆదివారం మధ్యాహ్నం హైకమాండ్‌ప్రకటించింది. మహారాష్ట్ర అసెంబ్లీలో 288 సీట్లకుగాను బిజెపి మొత్తం 151 స్థానాలకు పోటీచేస్తోంది. మిగిలిన సీట్లను బిజెపి మిత్రులు షిండే శివసేన, అజిత్‌పవార్ ఎన్సీపీ పార్టీలకు వదిలేసింది. నాగ్‌పూర్ పశ్చిమ నియోజకవర్గంనుంచి ఫడ్నవిస్ పోటీచేస్తున్నారు. 2009 నుంచి అదే స్థానంనుంచి ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్నారు. నాగ్‌పూర్ బిజెపికి మంచి పట్టున్న నియోజకవర్గం. కేంద్ర మంత్రి నితిన్‌గడ్కరీ నాగ్‌పూర్ లోక్‌సభ స్థానంనుంచే కొనసాగుతున్నారు. ఈ లోక్‌సభ సీటులోని నాలుగు అసెంబ్లీ స్థానాలు బిజెపి అభ్యర్థుల అధీనంలోనే ఉన్నాయి.రాష్ట్ర బిజెపి చీఫ్ చంద్రశేఖర్ బవాంకులేకూడా నాగ్‌పూర్ జిల్లాలోని కంతి నుంచి పోటీచేస్తారు. రాష్ట్రమంత్రి సుధీర్ ముంగంటివార్ బల్లాపూర్ స్థానంనుంచి కేంద్ర మంత్రి రావ్‌సాహెబ్ దన్వే కుమారుడు సంతోష్ భోకర్దాన్ స్థానంనుంచే పోటీలో ఉన్నారు. భోకర్‌ఖంచి బిజెపి శ్రీజయ చవాన్‌ను పోటీలోకి దించింది. మాజీ సీఎం అశోక్‌చవాన్ కుమార్తె అయిన ఆమె గెలుస్తుందని బజెపి నేతల అంచనా. ఇటీవలే చవాన్ కాంగ్రెస్‌నుంచి లోక్‌సభ ఎన్నికలకు ముందు బిజెపిలో చేరి రాజ్యసభ సభ్యునిగా ఎన్నికయ్యారు. ములుంద్ సిట్టింగ్ ఎమ్మెల్యేల మిహిర్ కోటేచాకూడా అదేస్థానంనుంచి పోటీచేస్తుంటే మూడు పర్యాయాల ఎమ్మెల్యేలు రామ్‌కదమ్ ముంబయిలోని ఘట్కోపర్ వెస్ట్‌నుంచి పోటీచేస్తారు. ఇక బిజెపి ముంబయి చీఫ్ అశీష్ షేలార్ వాండ్రేవెస్ట్‌నుంచి పోటీలో ఉంటే రాష్ట్రమంత్రి చంద్రకాంత్‌పాటిల్ కోథుర్డ్‌నుంచి పోటీలో ఉంటే అశిష్ షేలార్ సోదరుడు మలాడ్ వెస్ట్‌నుంచి పోటీకి దిగుతున్నారు. బిజెపి సోలాపూర్ అభ్యర్థిగా సుభాష్ దేశ్‌ముఖ్, కేంద్ర మాజీ మంత్రి నారాయణ్‌రాణే కుమారుడు నితీష్ రాణె కంకావ్లినుంచి పోటీకిటికెట్ సాధించారు. మొదటి జాబితాలో మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో 13 మంది మహిళా అభ్యర్థులు పోటీచేస్తున్నారు. ఆరుగురు ఎస్టీలు కాగా నలుగురు ఎస్సీ మహిళలు పోటీలో ఉన్నారు. అలాగే బిజెపి అనేకమంది సిట్టింగ్ ఎమ్మెల్యేలను మార్చకుండా పోటీకి దించింది. సహజంగానే ప్రభుత్వ వ్యతిరేకతను తగ్గించుకునేందుకుగాను బిజెపి సిట్టింగ్‌లను తరచూ మారుస్తుంటుంది. అటు అసెంబ్లీ అయినా ఇటు లోక్‌సభ ఎన్నికల్లో అయినా ఇదే సాధిస్తుంది. అంతకుముందు లోక్‌సభ ఎన్నికల్లో బిజెపి సేన ఎన్సీపీ మహాయుతి కూటమికి షాక్ తగిలింది. మొత్తం 48స్థానాల్లో కేవలం 17 మాత్రమే గెలిచింది. అదే మహా వికాస్ అగాధి కూటమి శివసేన కాంగ్రెస్, పవార్ ఎన్సీపీలు 30స్థానాలు గెలుచుకున్నాయి. 2019 ఎన్నికల్లో మహారాష్ట్రలో బిజెపి శివసేన మంచి విజయం సాధించింది. అయితే ముఖ్యమంత్రి పదవిపైనే రెండు చీలిపోయాయి. ఉద్ధవ థాకరే కాంగ్రెస్, ఎన్సీపీతో కలిసి ప్రభుత్వం ఏర్పాటుచేసారు. అనంతరం జరిగిన తిరుగుబాటులో సేననేత ఏక్‌నాథ్‌షిండే ముఖ్యమంత్రి కాగలిగారు. 2019 ఎన్నికల్లోను, రానున్న ఎన్నికల్లో కూడా ఎన్సీపీ చీలిక వర్గాలు అదే తీరులో పోటీ చేస్తున్నాయి. మహారాష్ట్ర రాజకీయ ముఖచిత్రంలో ఈసారి ఎన్నికలు మరింత ఉత్కంఠగా కొనసాగనున్నాయి.

# తైవాన్‌తో యుద్ధానికి సిద్ధం కావాలి!



## సైన్యానికి చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ పిలుపు

**బీజింగ్, అక్టోబరు 20:** తైవాన్, చైనా మధ్య మళ్లీ ఉద్రిక్త పరిస్థితులు తలెత్తే అవకాశమున్నట్లు తెలుస్తోంది. యుద్ధానికి సిద్ధం కావాలని చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ తమ దేశ సైనికులకు పిలుపునిచ్చినట్లు సమాచారం. ఈ మేరకు అక్కడి అధికారిక మీడియా సంస్థ కథనాలు ఉటంకించాయి. వార్తా సంస్థ తెలిపిన వివరాల ప్రకారం ఇటీవల పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ రాకెట్ ఫోర్స్‌కు చెందిన బ్రిగేడ్‌ను అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ సందర్శించారు. ఈ సందర్భంగా 'యుద్ధానికిసన్నాహాలను సమగ్రంగా బలోపేతం చేయాలి. దళాలు పటిష్టమైన పోరాట సామర్థ్యాలను కలిగి ఉండేలా చూడాలి. సైనికులు తమ వ్యూహాత్మక పోరాట సామర్థ్యాన్ని పెంపొందించుకోవాలి' అని పేర్కొన్నారు.

దేశ భద్రత, ప్రధాన ప్రయోజనాలను కాపాడాలని సైన్యానికి సూచించినట్లు ఆ వార్తా సంస్థ పేర్కొంది.

# పంజాబ్‌లో ఉప ఎన్నికలకు ఆప్ అభ్యర్థులు



**చండీఘర్, అక్టోబరు 20:** పంజాబ్ అసెంబ్లీకి జరిగే నాలుగుస్థానాల ఉప ఎన్నికకు గాను అధికారంలో ఉన్న ఆమ్ ఆద్మీపార్టీ అభ్యర్థులను ప్రకటించింది. వచ్చేనెల 13వ తేదీ పంజాబ్‌లోని నాలుగు అసెంబ్లీ స్థానాలకు ఎన్నికలు నిర్వహిస్తున్నారు. ఇందుకు సంబంధించి కేంద్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్‌కూడా ఇచ్చింది. గిద్దర్‌బాహా నియోజకవర్గంనుంచి మాజీ శిరోమణి అకాలిదళ్ నాయకుడు ఇటీవలే పార్టీలో చేరిన హర్‌దీప్‌సింగ్ డింపీ థిల్లాన్‌కు టికెట్ ఇచ్చింది. ఆప్ హోషియార్‌పూర్ ఎంపి రాజ్‌కుమార్ ఛబ్బేఆల్ కుమారుడు ఇషాన్ ఛబ్బేవాల్‌కు ఛబ్బేవాల్ ఎస్సీ స్థానంనుంచి పోటీకి ఎంపికచేసింది. సంగ్రూర్ ఎంపి గుర్మీత్‌సింగ్ మీట్ హయర్ సన్నిహితుడు హరీందర్‌సింగ్ ధలివాల్‌కు టికెట్‌ఇచ్చింది. ఆయన బర్నాలా స్థానంనుంచి పోటీచేస్తున్నారు. అలాగే దేరాబాబా నానక్‌స్థానంనుంచి గురుదీప్‌సింగ్ రణ్‌ధావా పోటీలో ఉన్నారు. ఈ నాలుగునియోజకవర్గాలనుంచి ఎన్నికైన గత ఎమ్మెల్యేలు లోక్‌సభకు ఎన్నికయ్యారు. వీరు కాంగ్రెస్ ఎమ్మెల్యే గిద్దర్‌బాహానుంచి ప్రాతినిధ్యం వహించిన అమరిందర్‌సింగ్ రాజా వారింగ్ లూథియానానుంచి ఎన్నికయ్యారు. కాంగ్రెస్ నుంచి ఆప్‌లోచేరిన మాజీ ఎమ్మెల్యే రాజ్‌కుమార్ ఛబ్బేవాల్ హోషియార్‌పూర్‌నుంచి లోక్‌సభకు వెళ్లారు. అలాగే దేరాబాబానానక్‌నుంచి ఎన్నికయిన సుఖ్జీందర్‌సింగ్ రణ్‌ధావా గురుదాస్‌పూర్‌నుంచి లోక్‌సభకు వెళ్లారు. గుర్మీత్‌షింగ్ మీత్ హేయర్ బార్నాలానుంచి గతంలో ఎమ్మెల్యేగా ఉంటూ సంగ్రూర్‌నుంచి లోక్‌సభకు ఎన్నికయ్యారు. రాజ్‌కుమార్ ఛబ్బేవాల్ గతంలో కాంగ్రెస్‌లో ఉంటూ పార్టీకి రాజీనామాచేసి లోక్‌సభ ఎన్నికలకుముందు ఆప్‌లో చేరారు. ఛబ్బేఆల్‌కు ఆయన సిట్టింగ్ ఎమ్మెల్యే. హోషియార్‌పూర్ రిజర్వుడు సీటునుంచి లోక్‌సభకు ఎన్నికయ్యారు. ఇపుడు ఆయన కుమారుడు ఇషాన్ ఈస్థానంనుంచి పోటీచేస్తున్నారు. ఇక 56 ఏళ్ల హర్‌దీప్‌సింగ్ అలియాస్ డింపి థిల్లాన్ గిద్దర్‌బాహా స్థానం అప్ అభ్యర్థిగా వచ్చారు. శిరోమణి అకాలిదళ్‌నుంచి రాజీనామాచేసి ఆప్‌లో చేరారు. అంతేకాకుండా సాద్ చీఫ్ సుఖ్‌బీర్‌సింగ్ బాదల్‌కు ఆయన అత్యంత విధేయుడు. రాష్ట్ర అధ్యక్షుడు సిఎం భగవంత్‌మాన్‌కు సన్నిహితుడు కావడంతో ఆయన పార్టీలో చేరారు. గతంలో రెండుసార్లు అసెంబ్లీ ఎన్నికల్లోపోటీచేసి ఓటమి చవిచూసారు. గిద్దేర్‌బాహా నుంచే 2017, 2022ల్లో ఆయన కాంగ్రెస్ చీఫ్ అమరిందర్‌సింగ్ రాజావారింగ్‌పై పోటీచేసి ఓటమి చవిచూసారు. సాద్ బిజెపి ప్రభుత్వంలో ఆయన ముక్తసర్‌లోని జిల్లా ప్రణాళికా కమిటీకి ఛైర్మన్‌గా కూడా పనిచేసారు. ఇక హరీందర్‌సింగ్ ధలివాల్ బర్నాలానుంచి పోటీలో ఉన్నారు. ఈ స్థానం నుంచే ఎమ్మెల్యేగా ఉంటూ లోక్‌సభకు వెళ్లిన ఎంపి గుర్‌మీత్‌సింగ్ మీట్ హేయర్‌కు అత్యంత సన్నిహితుడు. భగవంత్‌మాన్ ప్రభుత్వంలో ప్రస్తుత సంగ్రూర్ ఎంపి మంత్రిగా కూడా పనిచేసారు. అయితే పార్టీ లోక్‌సభ ఎన్నికల్లో పోటీచేయాలని సంగ్రూర్ టికెట్ ఇవ్వడంతో ఆయన గెలిచి లోక్‌సభకు వెళ్లారు. దీనితో బర్నాలానుంచి ఆయన సన్నిహితుడు హర్‌దీప్‌సింగ్‌నే పోటీకి దించారు. ఇటీవలి ఉప ఎన్నికలోనే పార్టీ జలంధర్‌వెస్ట్ స్థానాన్ని భారీ మార్జిన్‌తో దక్కించుకుంది. ఇపుడు అదే మైక్రోమేనేజ్‌మెంట్‌తో నాలుగుస్థానాలపై ఆప్ ఫోకస్ పెంచింది.



# స్లీపర్‌బస్, ఆటో ఢీ 12 మంది మృతి

**ధోల్‌పూర్(రాజస్థాన్), అక్టోబరు 20:** వేగంగా వెళుతున్న స్లీపర్ బస్, ఒక టెంపోను ఢీకొనడంతో 12 మంది ప్రయాణీకులు చనిపోయారు. రాజస్థాన్‌లోని ధోల్‌పూర్‌లో ఆదివారం ఈ సంఘటన చోటు చేసుకుంది. చనిపోయిన వారిలో చిన్నారులు కూడా ఉన్నారు. ముందు రోజు రాత్రి 11 గంటలు దాటిన తర్వాత ధోల్‌పూర్ నుంచి స్లీపర్ బస్సు ఒకటి జైపూర్‌కు వస్తున్నదని, అదే సమయంలో ఎదురుగా వస్తున్న టెంపోను ఢీకొనడంవల్ల 12 మంది స్పాట్‌లోనే చనిపోయారని పోలీస్ ఎస్‌హెచ్‌ఒ లహరీమీనా తెలిపారు. చనిపోయినవారిలో ముగ్గురు యువతులు, టెంపో డ్రైవర్, మరికొందరు చిన్నారులుకూడా ఉన్నారని తెలిపారు. రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్‌లాల్‌శర్మ మాట్లాడుతూ తీవ్ర గాయాలపాలయిన వారికి చికిత్స అందించాలని ఆదేశాలు జారీ చేసారు. కాంగ్రెస్ మాజీ సీఎం అశోక్ గెహ్లోత్ కూడా ఈ ప్రమాద ఘటనపట్ల సంతాపం ప్రకటించారు. ధోల్‌పూర్ ప్రమాద సంఘటన జరగడం ఎంతో విచారకరమని అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ కూడా ఈ ప్రమాదఘటనపై దిగ్భ్రాంతిని వ్యక్తం చేసారు. మృతుల కుటుంబాలను రాష్ట్రప్రభుత్వం ఆదుకోవాలని, చికిత్స పొందుతున్న క్షతగాత్రులకు అత్యంత మేలయిన వైద్య సేవలు అందించాలని ఆదేశాలు జారీ చేసారు.

# 60మంది భద్రతతో సల్మాన్ బిగ్‌బాస్ షూట్



**న్యూఢిల్లీ, అక్టోబరు 2:** కృష్ణ జింకల వేటకు సంబంధించి బిష్ణోయ్ గ్యాంగ్‌నుంచి ఓవక్క చంపేస్తామన్న హెచ్చరికలు అందుతున్నప్పటికీ భారీ బందోబస్తు మధ్య సల్మాన్‌ఖాన్ బిగ్‌బాస్ షో షూట్‌ను పూర్తిచేస్తున్నారు. లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ ముందు తక్షణం ఐదుకోట్లు చెల్లించాలని, లేనిపక్షంలో ప్రతీకారం తీవ్రంగానే ఉంటుందని కూడా వాట్సాప్ సందేశాలు పంపించారు. సొమ్ములు చెల్లించకపోతే సల్మాన్‌కు తీవ్ర పరిణామాలు తప్పవని మహారాష్ట్ర మంత్రి బాబా సిద్దికీ ఏమయ్యారో తెలుసుకదా అంటూ హెచ్చరికలు చేసినట్లు ముంబయి పోలీసులు కూడా ధృవీకరించారు. బిగ్‌బాస్ షూట్‌లో పాల్గొన్న కంటెస్టెంట్‌లందరూ బిక్కుబిక్కుమంటున్న నేపథ్యంలో సుమారు 60మందితో ఉన్న భద్రత మధ్య ఈ షూట్ పూర్తి చేసారు. తాను అసలు ఈ షూట్‌కు రాకూడదనుకున్నాను. షూట్‌లో పాల్గొంటే ఇంట్లోనివారు ఎలా ఆలోచిస్తున్నారన్న ధ్యాస ఉండకూడదని, అందుకే తాను రాకూడదనే అనుకున్నట్లు సల్మాన్ తెలిపాడు. అయితే ఇది తన వృత్తి అని వృత్తి ధర్మం పాటించేందుకే తాను ఈ షూట్‌ను పూర్తిచేసినట్లు తెలిపారు. ఆయన పాల్గొన్న బిగ్‌బాస్ మొదటి ఎడిషన్ ప్రసారం కూడా అయిందని నిర్వాహకులు చెప్పారు. సల్మాన్‌కు ఎదురవుతునన హెచ్చరికలను అనుసరించి ముంబయి పోలీసులు చాలా మందిని అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్నారు. లారెన్స్ బిష్ణోయ్‌గ్యాంగ్ సల్మాన్‌ను మట్టుబెట్టే కుట్రలు చేస్తోందని చెపుతున్నారు. ఇందుకోసం ఎకె సిరీస్ తుపాకులు పొరుగుదేశం పాక్‌నుంచి రప్పించినట్లు కూడా పోలీసుల విచారణలో నిందితులు తెలిపారు. అంతకుముందు ఇదే ఏడాది నవీముంబయి పోలీసులు 18 మందిపై ఎఫ్‌ఐఆర్ దాఖలు చేసారు. లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ సల్మాన్‌ఖాన్‌ను హత్యచేసేందుకు కుట్రచేస్తోందని పోలీసులు ధృవీకరించారు. దీనికి తోడు ఈ గ్యాంగ్ సభ్యులే సల్మాన్‌ఖాన్ బాంద్రా నివాసం వద్ద కాల్పులు జరిపిన సంఘటన ఈ కుట్రకు మరింత బలాన్నిచ్చింది. కాగా షూటింగ్‌లో పాల్గొన్న సిబ్బందిలో ఎవ్వరినీ కూడా షూట్ పూర్తయ్యేంతవరకూ బయటికి అనుమతించలేదు. అలాగే బయటి వ్యక్తులు ఎవ్వరినీ కూడా షూట్ పరిసరాల్లోకి అనుమతించలేదు.

# ఒక్క వారంలోనే 90 బాంబు బెదరింపుకాల్స్

## మళ్లీ మూడు సంస్థల సర్వీసులకు హెచ్చరికలు



**న్యూఢిల్లీ, అక్టోబరు 20:** వాణిజ్య విమాన సర్వీసులకు బాంబు హెచ్చరికలు మళ్లీ పెరిగాయి. ఒక్క ఈ వారంలోనే సుమారు 90కి పైగా విమాన సర్వీసులకు బాంబు హెచ్చరికలు వచ్చాయి. అత్యధికశాతం ఈ హెచ్చరికలు అన్నీ కూడా బోగస్ అనే తేలాయి. అధికార యంత్రాంగం కట్టడికి ఎన్ని చర్యలు తీసుకుంటున్నప్పటికీ యధావిధిగా హెచ్చరికలు అందుతూనే ఉన్నాయి. దీనితో అత్యవసర ల్యాండింగ్ ప్రోటోకాల్స్ తప్పనిసరిఅవుతూ ప్రయాణీకులకు ఎన్నో ఇబ్బందులు కల్పిస్తున్నాయి. విస్తారా, ఆకాశా ఎయిర్, ఇండిగో విమానాలకు మళ్లీ బాంబ్ బెదిరింపు కాల్స్ రావడంతో వాటిని అత్యవసర ల్యాండింగ్‌చేసినట్లు తెలుస్తోంది. లక్నో నుంచి ముంబయికి వచ్చే ఎయిర్ ఆకాశా విమానానికి బాంబు కాల్ వచ్చిందని సంస్థ నిర్వాహకులు తెలిపారు. ఆదివారం వెళ్లే ఈసర్వీసుకు కాల్‌రావడంతో సెక్యూరిటీ అలర్ట్ అందిందన్నారు. అలాగే విస్తారా ప్రతినిధి కూడా తమకు సెక్యూరిటీ అలర్ట్ వచినచందని ఆరు విస్తారా విమానాలకు ఈ హెచ్చరికలు వచ్చాయని తెలిపారు. ఢిల్లీ ఫ్రాంక్‌ఫర్ట్, సింగపూర్ ముంబయి, బాలినుంచి ఢిల్లీ, సింగపూర్‌నుంచి ఢిల్లీ, సింగపూర్‌ఖుంచి పూణె, ముంబయినుంచి సింగపూర్ వెళ్లే విమానాలకు ఈ హెచ్చరికలు రావడంతో సెక్యూరిటీ అలర్ట్ అయిందని, తక్షణ స్పందన బృందాలు రంగంలోకి దిగి పరిశీలిస్తున్నట్లు ప్రతినిధులు వెల్లడించారు. కర్ణాటకలోని బెలగావి ఎయిర్‌పోర్టుకు సైతం బెదిరింపు కాల్స్, ఇమెయిళ్లు వచ్చాయని అధికారులు తెలిపారు. పోలీసులు, బాంబు స్క్వాడ్ ఎయిర్‌పోర్టును తనిఖీచేసారు. తదనంతరం అలాంటిదేమీ లేదని తేల్చిచెప్పారు. మరో విమానం రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్‌లో అత్యతసరంగా ల్యాండ్‌చేయాల్సి వచ్చింది.

ఈ సర్వీసుకు కూడా బాంబు హెచ్చరికలే వచ్చాయి. అలాగే ఇండిగో ప్రతినిధి మాట్లాడుతూ జెడ్డానుంచి ముంబయి, కోజికోడ్‌నుంచి దమ్మమ్, ఢిల్లీనుంచి ఇస్తాంబుల్, ముంబయి నుంచి ఇస్తాంబుల్, పూణె జోధ్‌పూర్, గోవా నుంచి అహ్మదాబాద్‌లకు వెళ్లే విమాన సర్వీసులకు బాంబు హెచ్చరికలు అందాయి.



# కమలా పుట్టినరోజు.. మెక్‌డొనాల్డ్‌లో పనిచేస్తా

## డెమొక్రాట్ అభ్యర్థిపై ట్రంప్ సెటైర్లు

**న్యూయార్క్, అక్టోబరు 20:** అధ్యక్ష ఎన్నికలకు రోజులు సమీపిస్తున్న వేళ విస్తృత ప్రచారంతో అభ్యర్థులు నిమగ్నం అయి ఉన్నారు. డెమొక్రటిక్ అభ్యర్థి కమలా హ్యారిస్, రిపబ్లికన్ అభ్యర్థి డొనాల్డ్‌ట్రంప్ (78) వయసు అస్త్రంగా మలుచుకుంటూ ఆయన్ను ఇరకాటంలో పెట్టేందుకు ప్రయత్నాలుచేస్తున్నారు. దీనితో ఆదివారం కమలా హ్యారిస్ 60వ పుట్టినరోజు వేడుకలు చేసుకుంటుండగా ట్రంప్ తనదైనశైలిలో ఆమెను ఛలోక్తులతో విమర్శలుచేసారు. నవంబరు ఐదున జరిగే అధ్యక్ష ఎన్నికలఫలితాలపై ప్రభావం చూపే కీలక రాష్ట్రాల్లో ఇరునేతలు పర్యటిస్తున్నారు. ప్రత్యర్థుల బలహీనతలను ఎత్తిచూపుతూ ఓటర్ల మద్దతును కూడగట్టే ప్రయత్నం చేస్తున్నారు. ఈ క్రమంలో ఆదివారం జార్జియాలోని పలు చర్చినలను కమలా హ్యారిస్ సందర్శించారు. ట్రంప్ మాత్రం పెన్సిల్వేనియాలోని మెక్‌డొనాల్డ్ ఫుడ్‌కోర్టులో కొంతసేపు పని చేస్తున్నట్లు ప్రకటించారు. చిన్నతనంలో తాను మెక్‌డొనాల్డ్‌లో పనిచేసానని కమలా హ్యారిస్ గతంలో ప్రకటించింది. అదే అంశం గుర్తుచేసిన ట్రంప్ ఆమె మాటలను తాను నమ్మనని అన్నారు. కమలా హారిస్ పుట్టినరోజు తాను రెస్టారెంట్‌లో పనిచేస్తానని ఛలోక్తి విసిరారు. కాసేపు అక్కడ సరదాగా పనిచేస్తానని ట్రంప్ ప్రకటించడం అందరినీ నవ్వించింది.

# ఢిల్లీ సిఆర్‌పిఎఫ్ పాఠశాల వద్ద పేలుడు..ఉగ్ర కుట్రగా అనుమానం

**న్యూఢిల్లీ, అక్టోబరు 20, ప్రభాతవార్త:** దేశ రాజధాని ఢిల్లీలో ఆదివారం ఉదయం సంభవించిన పేలుడు స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. రోహిణి జిల్లా ప్రశాంత్ విహార్ వద్ద సిఆర్‌పిఎఫ్ పాఠశాల ప్రహారీ గోడకు ఆనుకుని ఉదయం 7.45 గంటల సమయంలో ఈ పేలుడు సంభవించింది. ఆ సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడం, సమీపంలోని దుకాణాలు కూడా మూసి వుండడంతో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు. పేలుడు ధాటికి రెండు కిలోమీటర్ల దూరం వరకు శబ్దం వినిపించగా, దీని ప్రకంపనల కారణంగా సమీపంలోని పలు భవనాల కిటికీల అద్దాలు ధ్వంసమయ్యాయి. ఈ పేలుడుకు ద్రవ రూపం లేదా, పౌడర్ రూపంలో వున్న బాంబు కా రణమై వుండవచ్చని, ఉగ్ర కుట్ర దాగి వుందని పోలీసులు భావిస్తున్నారు. దీనిపై ఢిల్లీ పోలీసులు విచారణ చేస్తున్నా పేలుడు జరిగిన ప్రాంతంలో కీలక విభాగాలు, విదేశీ రాయబార కార్యాలయాలు, విదేశీ ఉన్నతాధికారులు నివసిస్తుండడంతో జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్‌ఐఎ) కూడా రంగంలో దిగి ఆధారాలు సేకరించసాగింది. మ రోవైపు లెబనాన్, పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడులు చేస్తుండడంతో దానికి నిరసనగా భారత్‌లోని ఐసిస్ ఉగ్రవాదులు ఈ పేలుడుకు పాల్పడి వుంటారనే కోణంలోనూ విచారణ జరుగుతోంది. మూడేళ్ల క్రితం గణతంత్ర దినోత్సవ వేళ ఇజ్రాయిల్ ఢిల్లీలోని ఇజ్రాయిల్ రాయబార కార్యాలయం సమీపంలో జరిగిన పేలుడు ఇదే తరహాలో జరగడంతో దానికి, దీనికి లింకు వుండవచ్చనేక్రమంలోనూ పోలీసులు విచారిస్తున్నారు. నిరంతరం కట్టుదిట్టమైన భద్రత వుండే ఢిల్లీలో ఆదివారం ఉదయం సంభవించిన పేలుడు స్థానికులను తీవ్ర భయకంపితులను చేసింది. స్థానిక ప్రశాంత్ విహార్ వద్ద గల సిఆర్‌పిఎఫ్ పాఠశాల గోడ పక్కన ఈ పేలుడు సంభవించగా దీని కారణంగా పాఠశాల గోడ దెబ్బతినగా గొయ్యి ఏర్పడింది. పేలుడు కారణంగా ఈ ప్రాంతంలో దట్టమైన పొగ ఆవరించడంతో స్థానికులు కొంతసేపు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ఉదయం వేళ స్థానికులు వాకింగ్, జాగింగ్ చేస్తున్న సమయంలో ఈ పేలుడు సంభవించగా అందరు షాకకు గురయ్యారు. పేలుడుకు పలానా బాంబు కారణమని ఇప్పటి వరకు పోలీసులు నిర్ధారించలేదు. అయితే పేలుడు తీవ్రత రెండు కిలో మీటర్ల దూరం వరకు వినిపించింది. పేలుడు జరిగిన చోట ఎలాంటి ఇనుప మేకులు, బాల్ బేరింగులు, ఇతర ఇనుప వస్తువులు లభించలేదు. పేలుడు ధాటికి పరిసరా లలోని భవనాల కిటికీల అద్దాలు ధ్వంసమయ్యాయి. భవనాల అద్దాలు పగులడానికి పేలుడు తీవ్రత ఎక్కువగా వుండడం ఒక కారణమని పోలీసులు చెబుతున్నారు. దీనిని షాక్ వేవ్స్‌గా చెబుతున్నారు. పేలుడు జరిగిన ప్రాంతంలో సిఆర్‌పిఎఫ్ పాఠశాలతో పాటు పలు దుకాణాలు, ఇంకొంత దూరంలో పలు సర్కారీ విభాగాలు, ఉన్నతాధికారులుండే ప్రాంతం వుండడంతో దీని వెనుక ఉగ్ర కోణం వుండివుండవచ్చని పోలీసులు భావిస్తున్నారు.

> రెండు కిలోమీటర్ల దూరం వరకు పేలుడు శబ్దం, షాక్ వేవ్స్
>
> ఇజ్రాయిల్ దాడులకు ప్రతీకారంగా ఐసిస్ ఉగ్రవాదులు పేలుడుకు పాల్పడి ఉంటారనే కోణంలోనూ విచారణ

# ఒళ్లు గగుర్పొడిచే భయానక ఐసిస్ ఘాతుకాలు..

## యజిదీ శిశువులను చంపి వండిపెట్టేవారు: ఐసిస్ బందీ

**డెమస్కస్, అక్టోబరు 20:** కొన్నేళ్ల క్రితం ఐసిఎస్ అపహరించిన ఓ మహిళను ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ (ఐడిఎఫ్) రక్షించి ఆమె కుటుంబానికి అప్పగించింది. లెబనాన్ భూభాగంలో ఆమెను గుర్తించింది. పదేల్లపాటు ఐసిస్ చేతిలో బందీగా ఉండి.. బయటపడిన ఫౌజియా అమీన్ సిడో అనే యువతి ఇటీవల ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ఐసిఎస్‌లో తాను ఎదుర్కొన్న భయానక అనుభవాన్ని వెల్లడించింది. ఐసిస్‌లో బందీగా ఉన్న సమయంలో అక్కడి వారు యజిదీ శిశువులను హత్యచేసి వండి పెట్టేవారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఐసిస్ 2014లో 200 మంది మహిళలు, పిల్లలను బానిసలుగా చేసుకుందని వారిలో తానూ, తన సోదరులు ఉన్నట్లు ఫౌజియా తెలిపారు. అప్పుడు తన వయస్సు తొమ్మిదేళ్లని చెప్పారు. 'ఉగ్రవాదులు మమ్మల్ని బంధించిన తర్వాత మూడు రోజులపాటు ఆహారం పెట్టలేదు. తర్వాత మాకు అన్నం, మాంసం పెట్టారు. అది తింటున్న సమయంలో దుర్వాసన వచ్చింది. ఆహారం తిన్న వెంటనే కొందరిలో అనారోగ్య సమస్యలు మొదలయ్యాయి. అయితే ఆ మాంసం యజిదీ శిశువులదని వారు మాకు చెప్పారు. చిన్నారులను చంపి వండుతున్నప్పుడు తీసిన చిత్రాలను చూపిస్తూ మీ పిల్లలను మీరే తిన్నారని చూపించారు. ఆ సమయంలో ఓ మహిళ కనిపించకుండా పోయిన తన బిడ్డలను గుర్తుచేసుకొని కొన్నిక్షణాల్లోనే ప్రాణం విడిచింది' అని ఫౌజియా అక్కడి దారుణ పరిస్థితులను గుర్తు చేసుకున్నారు. ఉగ్రవాదులు తమను భూగర్భ జైలులో తొమ్మిది నెలలపాటు బందీగా ఉంచారని.. తమకు కలుషిత తాగునీరు ఇవ్వడంతో ఎందరో చిన్నారులు ప్రాణాలు కోల్పోయారని ఆమె తెలిపారు. తర్వాత తన పేరును 'సబయా'గా మార్చి జిహాదీ ఉగ్రవాదులకు విక్రయించారని.. ప్రస్తుతం తనకు ఇద్దరు పిల్లలు ఉన్నారని పేర్కొన్నారు. ఇన్ని యేళ్ల తర్వాత తనను ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ రక్షించిందని కానీ తన పిల్లలు ఇప్పటికీ ఐసిస్ చేతిలోనే ఉండి, అరబ్ ముస్లిలుగా పెరుగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

# హెజ్‌బొల్లా ఆయుధ స్థావరాలపై ఇజ్రాయెల్‌దాడులు

**బీరూట్, అక్టోబరు 20:** ఇజ్రాయెల్‌ప్రధాని బెంజమిన్ నెతన్యాహు నివాసంపై డ్రోన్ దాడి జరిగిన వెనువెంటనే ఇజ్రాయెల్ ఇక వేట ప్రారంభించింది. సేసారియాలోని బెంజమిన్ నివాసంపైకి డ్రోణులు దూసుకురావడం సంచలనం కలిగించిన సంగతి తెలిసిందే. హైఫా నగరానికి దక్షిణాన ఉన్న ఈ నివాసంపై హెజ్‌బొల్లా టార్గెట్ చేసింది. ఇజ్రాయెల్ ప్రధాని, ఆయన భార్య ఆసమయంలో ఇంటిలో లేకపోవడం కొంత ఊరటనిచ్చింది. నెతన్యాహు స్పందిస్తూ హెజ్‌బొల్లా తనను, తన భార్యను హత్యచేసేందుకు ఈ దాడులుచేసి పెద్ద తప్పు చేసిందని అన్నారు. డ్రోన్ దాడికి కొన్ని గంటల తర్వాత ఇజ్రాయెల్ దక్షిణ బీరూట్‌లోని హెజ్‌బొల్లా ఆయుధ స్థావరాలపై దాడులు చేసింది. ఉత్తర ఇజ్రాయెల్‌పై లెబనాన్ సాయుధ దళం రాకెట్లు దాడులు చేసిన తర్వాత ఇజ్రా యెల్ హెజ్‌బొల్లా స్థావరాలపై కన్నేసింది. ముందు హెజ్‌బొల్లా ఆయుధ స్థావరాలను ధ్వంసంచేయడమే లక్ష్యంగా ఇజ్రాయెల్ దాడులు చేసింది. వీటిలోనే హెజ్‌బొల్లా ఇంటెలిజెన్స్ కేంద్ర కార్యాలయం కమాండ్ సెంటర్ కూడా ఉంది. గాజాలో యుద్ధం ప్రారంభం అయిన ప్పటి నుంచి లెబనాన్ సరిహద్దులనుంచి హెజ్‌బొల్లా దాడులు ప్రారంభించింది. ఈ రెండుగ్రూపులమధ్య భీకర యుద్ధం కొనసాగుతూనే ఉంది. ముందురోజే ఇజ్రాయెల్ ఉత్తర గాజా పట్టణం బీట్ లహియాపై దాడిచేయడంతో 73 మంది చనిపోయారు. గాజాలోని సివిల్ డిఫెన్స్ ఏజెన్సీ ఒక ప్రకటనచేస్తూ రెండువారాల్లోనే తమ ఉత్తర ప్రాదేశికంలో ఇజ్రాయెల్ చేస్తున్న దాడులవల్ల 400 మందికిపైగా చనిపోయారని వెల్లడించింది. హమాస్ నేత యాహ్యా సిన్వర్ మరణంతో ఈప్రాంతంలో మరింతగా ఉద్రిక్తతలు పెరిగాయి. ఇజ్రాయెల్ విమానాలు దక్షిణగాజాలో కరపత్రాల ను విడుదలచేసాయి. ఈ చిత్రాల్లో సిన్వర్ చిత్రం తో పాటు ఇకపై గాజాలో హమాస్ ఎంతమాత్రం పాలించలేదని వ్యాఖ్యలు పోస్టుచేసింది.

# ఇరాన్‌పై వైమానిక దాడులకు ఇజ్రాయెల్ సన్నాహాలు

## రహస్యపత్రాలు లీక్‌చేసిన అమెరికా గూఢచార ఏజెన్సీ



**న్యూఢిల్లీ,అక్టోబరు 20:** ఇరాన్‌పై దాడికి సంబంధించిన ప్రణాళికలు వేసిన అత్యంత రహస్యమైన ఇజ్రాయెల్ డాక్యుమెంట్లను అమెరికా నిఘా వర్గాలు విడుదలచేసాయి. ఇరాన్‌పై దాడికి సంబంధించి ఈపత్రాల్లో మొత్తం ఉన్నట్లు న్యూయార్క్‌కు చెందిన నేషనల్ జియొటస్‌పేషియల్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ ప్రకటించింది. అమెరికా నిఘా శాటిలైట్లనుంచే ఈసమాచారం సేకరించినట్లు వెల్లడించింది. ఈనెల 15,16 తేదీలతో ఉన్న ఈ రెండు డాక్యుమెంట్లులో ఇరాన్ సానుకూల సెంటిమెంట్లకు సంబంధించిన వివరాలున్నాయి. టెలిగ్రామ్ ఛానెల్‌లో వీటిని విస్తృతంగా చెలామణి చేసారు. వాటిలో ఒక డాక్యుమెంట్‌లో ఇరాన్‌పై దాడికి ఇజ్రాయెఇల్ ఎయిర్‌ఫోర్స్ సన్నాహాలుచేస్తున్నట్లు ఉంది. ఇందుకోసం రిహార్సల్స్ కూడా ప్రారంభించిందని, గగనతలంలోనే ఇంధనం నింపుకునే టెక్నాలజీతో సహా తనిఖీలు, రక్షణ మిషన్లు అన్నింటిని సిద్ధంచేస్తోందని, క్షిపణి వ్యవస్థలను రిపొజిషన్ చేస్తోందని ఇరాన్ పై గగనతలం నుంచి దాడులు చేసేందుకు వీలుగా ఈ కసరత్తులున్నట్లు నిఘా ఏజెన్సీ వివరించింది. రెండో డాక్యుమెంట్‌లో వ్యూహాత్మకప్రాంతాలకు ఇజ్రాయెల్ తన మొత్తం మిలిటరీ ఆయుధ సంపత్తిని తరలిస్తున్నట్లు స్పైఏజెన్సీ వివరించింది. అయితే ఈ లీకులపై అమెరికా అధికారుల్లోనే రెండు వర్గాలుగా చీలిపోయారు. అత్యంత గోప్యత కలిగిన పత్రాలు కావడంతో ఈ లీకులను కొందరు కొట్టిపారేస్తే కొందరు ఖచ్చితత్వం ఉన్నదని వాదిస్తున్నారు. నవంబరులో జరిగే ఎన్నికలు దృష్ట్యానే అమెరికా ఇపుడు ఈ డాక్యుమెంట్ల లీక్‌పై ఇరకాటంలోపడింది. ఈ లీకులతో ఇపుడు మధ్యప్రాచ్యంలో మరింతగా ఉద్రిక్తతలు పెరుగుతాయని అమెరికా రక్షణ అధికారులు పేర్కొంటున్నారు. జర్మనీ పర్యటనకు వెళుతున్న క్రమంలో అధ్యక్షుడు జోబైడెన్‌ను ఇదే ప్రశ్నలు మీడియా వేసినపుడు అవును అవును అని క్లుప్తంగా సమాధానం ఇవ్వడం ఈ డాక్యుమెంట్ల లీకులకు మరింత బలాన్నిచ్చింది. ఈ లీకుల్లో ఉన్న మూలాలు మాత్రం బయటికి రావడం లేదని, అమెరికాలోని దిగువస్థాయి ఉద్యోగి ఈ పత్రాలను సాధించి ఉండవచ్చని చెపుతున్నారు. పెంటగాన్; అమెరికా ఇంటెలిజెన్స్ ఏజెన్సీలు ఇందుకు సంబంధించి విచారణ ప్రారంభించాయి. ఎఫ్‌బిఐ కూడా ఈడాక్యుమెంట్లు ఎలా లీక్ అయ్యాయన్న అంశంపైనే దర్యాప్తు ప్రారంభించాయి.

# దాడులకు ముందు సొరంగంలో గడిపిన సిన్వర్



**గాజాసిటీ, అక్టోబరు 20:** ఇజ్రాయెల్ ఇటీవల జరిపిన దాడుల్లో హమాస్ మిలిటెంట్ అధినేత యాహ్యాసిన్వర్ సొరంగాల్లోని కదలికలకు సంబంధించిన విడియోలను విడుదలచేసింది. ఒక సొరంగ మార్గంలోని సిన్వర్ ఆతడిభార్య వెళుతున్నట్లు విడియోలో కనిపించింది. గత ఏడాది అక్టోబరు ఏడోతేదీ నాటి దాడులకు కొన్ని గంటలముందు సిన్వర్ ఈసొరంగంలోకి వెళ్లి దాక్కునట్లు ఇజ్రాయెల్ దళాలు వెల్లడించాయి. సిన్వర్ ఆతడిభార్య పిల్లలు కలిసి పలు వస్తువులను పట్టుకుని సొరంగంలోకి ప్రవేశిస్తున్నట్లు ఈ విడియోలో ఉంది. ఈ సొరంగం ఆతడి ఇంటి కిందనే ఏర్పాటుచేసుకున్నాడని ఐడిఎఫ్ ప్రతినిధి డానియల్ హగేరీ అన్నారు. దాడుల తర్వాతనుంచి ఈసొరంగంలోనే సిన్వర్ ఎక్కువ కాలం గడిపాడు. తమదళాల తనిఖీల్లో దొరికిన నగదు పత్రాలకు సంబంధించిన ఫోటోలు కూడా హగేరి మీడియాకు విడుదలచేసాడు. ఇక ఐడిఎఫ్ విడుదలచేసిన విడియోలో సిన్వర్‌భార్య చేతిలో ఒక హ్యాండ్‌బాగ్ ఉందని దీనివిలువ 26 లక్షలకుపైగా ఉంటుందని ఇజ్రాయెల్ అధికారి తెలిపారు. గాజాలోని ప్రజలు కనీస అవసరాలకు సొమ్ముల్లేక ఇబ్బందిపడుతుంటేసిన్వర్ ఆతడిభార్యకు డబ్బుపై ఉన్న ప్రేమకు ఇదొక ఉదాహరణ అని చెప్పాడు. కాగా గతేడాది దాడులకు సూత్రధారి సిన్వర్ అని గుర్తించిన ఇజ్రాయెల్ ఆతడిని మట్టుబెట్టే ఏకైక లక్ష్యంతో పనిచేసింది. ఈ దాడుల్లోనే గతవారంలో సిన్వర్ మృతిచెందాడు. డిఎన్ఎ పరీక్షలతో మృతిచెందిన వ్యక్తి హమాస్ చీఫ్ యాహ్యాసిన్వరేనని ఇజ్రాయెల్ ప్రధాని సైతం ప్రకటించారు.

# అదుపులోకొచ్చిన డయేరియా

## డయేరియా వల్ల మరణించింది ఒక్కరే

### తాగునీటి కాలుష్యమే డయేరియా ప్రబలడానికి కారణం

### వైద్య ఆరోగ్య శాఖ స్పెషల్ సిఎస్ ఎం.టి.కృష్ణబాబు

**సచివాలయం. అక్టోబరు 20, ప్రభాతవార్త:** వైద్య ఆరోగ్య శాఖ, స్దానిక వైద్య సిబ్బంది పటిష్టమైన చర్యలు తీసుకోవడం వల్లవిజయనగరం జిల్లా గుర్లలో డయేరియా అదుపులోకి వచ్చిందని వైద్య ఆరోగ్య శాఖ స్పెషల్ సియస్ ఎం.టి.కృష్ణబాబు తెలిపారు. వైద్య ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశాల మేరకు డయేరియా ప్రబలిన ప్రాంతానికి వెంటనే పబ్లిక్ హెల్త్ డైరెక్టర్ డాక్టర్ పద్మావతిని విజయనగరం జిల్లాకు హుటాహుటిన పంపించి అక్కడ పరిస్దితిని ఆమె పర్యవేక్షిస్తున్నారన్నారు. అదేవిధంగా కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్‌ను కూడా విజయనగరం జిల్లాకు పంపించామన్నారు. స్దానిక వైద్యులతో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి డయేరియా వ్యాప్తికి గల కారణాలపై అధ్యయం చేసి సమగ్ర నివేదికను అందజేయాలని ఆదేశాలు జారీ చేశామన్నారు. తాగునీటి నమూనాలను ప్రయోగశాలకు పంపించగా కలుషితమైనట్లు తేలిందన్నారు. డయేరియా ప్రబలిన ప్రాంతంలో ప్రజలు బహిరంగ మల విసర్జన చేయడం వలన భూగర్బ జలం కలుషితమయిందన్నారు. నీరు కలుషితం కాకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజలకు ట్యాంకర్ల ద్వారా సురక్షితమైన నీరు అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 13వ తేదిన ఒక కేసుతో డయేరియా కేసులు మొదలు కాగా, 14న 55 కేసులు, 15న 65 కేసులు నమోదయినట్లు తెలిపారు. 16వ తేదిన 40 కేసులు, 17న 32 కేసులు, 18న 8 కేసులు, 19వ తేదిన ఒక్క కేసే నమోదయి డయేరియా తగ్గుముఖం పట్టిందన్నారు. 53 మంది ప్రస్తుతం చికిత్స పొందుతుండగా వీరిలో గుర్ల జిల్లా పరిషత్ మైస్కూల్‌ల్లో 17 మంది, వైజాక్ కేజిహెచ్, విజయనగరం జిజిహెచ్, ఘోషా ఆసుపత్రి, పిహెచ్‌సి చిపురపల్లిలలో 36 మంది చికిత్స పొందుతున్నట్లు తెలిపారు. గుర్ల మండలంలో డయేరియా వలన ఒక్కరు మాత్రమే చనిపోయారని, ఏడుగురు పలు ఇతర వ్యాధులతో మరణించారన్నారు. స్దానికంగా పరిస్దితుల్ని పర్యవేక్షిస్తున్న పబ్లిక్ హెల్త్ డైరెక్టర్ డాక్టర్ పద్మావతి నివేదికను రూపొందించి వైద్య ఆరోగ్యశాఖ స్పెషల్ సియస్ కృష్ణబాబుకు పంపారు. ఈ నివేదికను పరిశీలించి ముఖ్యమంత్రి కార్యాలయానికి వివరాలతో కూడిన సమాచారాన్ని వైద్య ఆరోగ్య శాఖ స్పెషల్ సియస్ కృష్ణబాబు అందించారని అధికారులు తెలిపారు.



భక్తులనడిగి సౌకర్యాల కల్పనపై వివరాలు తెలుసుకుంటున్న ఎండోమెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ, ఇఓ

# దుర్గమ్మ ఆలయంలో వేదోక్తంగా సూర్యోపాసన

**ఇంద్రకీలాద్రి, అక్టోబరు 20, ప్రభాతవార్త :** దుర్గమ్మవారి ఆలయంలో ఆదివారం సందర్భంగా వేదోక్తంగా సూర్యోపాసన పూజలు జరిపారు. స్వామివార్లకు దూప, దీప నైవేద్యాలు సమర్పించారు. భక్తులకు తీర్ధప్రసాద వినియోగం చేశారు.
**ఆగమోక్తంగా సంకటహరచతుర్ది:** దుర్గమ్మవారి ఆలయంలో సంకటహర చతుర్ది సందర్భంగా ఆదివారం వినాయక స్వామివార్లకు, సిద్ది, బుద్ది అమ్మవార్లకు అభిషేకాది క్రతువులు నిర్వహించారు. భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.
**భక్తుల సంతృప్తి :** ఆదివారం సందర్భంగా దుర్గమ్మవారి దర్శనానికి భక్తులు పెద్ద ఎత్తున



లిఫ్ట్‌చైర్ పరిశీలిస్తున్న ఇఓ కెఎస్ రామారావు

తరలివచ్చారు. రాష్ట్ర దేవదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్ సత్యనారాయణ ఆలయానికి విచ్చేసి అక్కడ భక్తుల సౌకర్యకల్పనపై ఇఓ కెఎస్ రామారావుతో చర్చించారు. భక్తులనడిగి వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. భక్తులు సౌకర్యాల కల్పనపై సంతృప్తి వ్యక్తం చేశారు.
**లిఫ్ట్‌చైర్ పరిశీలన:** దుర్గమ్మను దర్శించుకోడానికి వచ్చే వృద్దులు, వికలాంగుల సౌకర్యార్ధం ఏర్పాటు చేసిన లిఫ్ట్ చైర్‌ను ఇఓ కెఎస్ రామారావు ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఈఓ మాట్లాడుతూ వృద్దులు, వికలాంగులు ఈ లిఫ్ట్‌చైర్ సేవలను వినియోగించుకోవాలని కోరారు. **అలరించిన కర్నాటక సంగీతం:** దుర్గమ్మ ఆలయంలో ఆదివారం కళావేదికపై ఎ సింధూజ, సిరి చందన, పద్మప్రియలు, మహాగణపతిం, మామవయ శ్రీ సరస్వతి, కంజదళాయతాక్షి కామాక్షి, అమ్మమ్మ ఏమమ్మ అంటూ కొనసాగిన కర్నాటక సంగీతం భక్తులను అలరించింది.

# అనన్య ప్రాజెక్ట్ ఎండిపై చీటింగ్ కేసు నమోదు

## కోట్లాది రూపాయలు మోసగించారని ఫిర్యాదు

**హైదరాబాద్ (పంజగుట్ట), అక్టోబరు 20, ప్రభాతవార్త:** చెప్పిన మాట తప్పడమే కాకుండా ఒప్పందం ప్రకారం రిజిస్ట్రేషన్ చేయకుండా, కోట్లలో డబ్బులు తీసుకుని తమను ఇబ్బందులకు గురిచేస్తున్న వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు అందింది. పోలీసులు తెలిపిన వివ రాల ప్రకారం.. బంజారాహిల్స్ రోడ్డునంబర్ 10లో హెచ్ఎస్ఆర్ హోమ్స్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ ధీరజ్ 2018లో అబ్దుల్లాపూర్‌మెట్‌లోని 34 ఎకరాల స్థలాన్ని అనన్య ఇన్‌ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ నుంచి కొనుగోలు చేశాడు. ఇందుకుగాను రూ. 8.37 కోట్లను అనన్య ఎండి రాజ్‌కుమార్‌కు చెల్లించాడు. తర్వాత రాజ్‌కుమార్ ఈ స్థలాన్ని రిజిస్ట్రేషన్ చేయకుండా డబ్బులు ఇచ్చిన వారిని బెదరింపులకు గురిచేశాడు. దీంతో బాధితుడు బంజారాహిల్స్ పోలీసులను ఆశ్రయించాడు. రాజ్‌కుమార్ అక్రమాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఫిర్యాదును పరిశీలించిన పోలీసులు రాజ్‌కుమార్‌పై పలు సెక్షన్‌ల కింద కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# మలేసియా తెలంగాణ అసోసియేషన్ దశాబ్ది ఉత్సవాలకు కెటిఆర్‌కు ఆహ్వానం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 20:** మలేషియా తెలంగాణ అసోసియేషన్ 10 సంవత్సరాలు పూర్తి చేసుకున్న నేపథ్యంలో నిర్వహిం చనున్న దశాబ్ది ఉత్సవాలకు భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ హాజరు కావాలని అసోసియేషన్ ఆహ్వానించింది. వచ్చే నెల నవం బర్ 9న మలేషియాలోని కౌలాలంపూర్‌లో జరిగే ఈ దశాబ్ది ఉత్స వాలకు మలేసియాలోని తెలంగాణ వాసులు పెద్ద ఎత్తున హాజరవుతారని తెలిపింది. హైదరాబాద్‌లోని నందినగర్‌లో కెటిఆర్ నివాసంలో మలేషియా తెలంగాణ అసోసియేషన్ అధ్యక్షులు తిరుపతి, మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ ఆధ్వర్యంలో ప్రతినిధి బృందం కెటిఆర్‌కు ఆహ్వానం అందించారు. కేవలం మలేషియాలోని తెలంగాణ వాసులే కాకుండా అనేక దేశాల నుంచి ఈ ఉత్సవాలకు ప్రత్యేకంగా తెలంగాణ ప్రముఖులు హాజరు కానున్నారని కెటిఆర్‌కి తెలియజేశారు. మలేషియా తెలంగాణ అసోసియేషన్ దశాబ్ది ఉత్సవాలకు ఆహ్వానించినందుకు కెటిఆర్ ధన్యవాదాలు తెలిపారు.

# స్వర్ణముఖి నదీ హారతులకు ప్రాధాన్యత ఇవ్వాలి

## కార్తీక మాసంలో ప్రతి భక్తునికి సుదర్శనం కల్పించాలి: ఇఒ ఆజాద్ దిశానిర్దేశం

**శ్రీకాళహస్తి,అక్టోబరు 20 ప్రభాతవార్త:** ప్రతి ఏటా జీవనది స్వర్ణముఖి నదిలో కార్తీక మాసంలో నిర్వహించే నదీ హారతులను నభూతో అన్నట్లు నిర్వహించుటకు ఏర్పాట్లు చేయాలని ఆలయ ఇఒ ఎస్ ఎస్ చంద్రశేఖర్ ఆజాద్ పిలుపు నిచ్చారు. ఆయన ఆలయ అర్చకులు, వేదపండితులు, ఇంజనీరింగ్ విభాగం అధికారులకు దిశ దెశ నిర్దేశం చేసారు. గత ఐదేళ్ళ నుంచి శ్రీకాళహస్తీశ్వరాలయంలో కార్తీక మాసం సందర్భంగా ఉత్తర వాహిని స్వర్ణముఖి నదిలో 'స్వర్ణమ్మ హారతులను' నిర్వహిస్తున్నారు. సాధారణంగా 12 సంవత్సరాలకు ఒక సారి నిర్వహించే పుష్కరాలను శ్రీకాళహస్తీశ్వరాలయం స్వర్ణముఖి నదిలో ఏడాది కొక సారి నిర్వహిస్తున్నారు.
**కార్తీక మాసం ప్రతి భక్తునికి సుదర్శనం కల్పించాలి:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో కార్తీక మాసం మహిళల మనోభావాలకు అనుగుణంగా దర్శనాలు, దీపాలు వెలిగించుకొనుటకు అవకాశం, అలాగే ఉదయం ఆలయం తీసినప్పటి నుంచి రాత్రి ఆలయం మూసే వరకు వచ్చిన ప్రతి భక్తునికి ప్రసాదాలను



సమావేశంలో మాట్లాడుతున్న ఇఒ చంద్రశేఖర్ ఆజాద్

అందించాలని సమీక్షా సమావేశంలో ఆలయ ఇఒ తిరుపతి ఆర్‌జెసి ఎస్ ఎస్ చంద్రశేఖర్ ఆజాద్ సూచించారు. ఆలయ అర్చకులు, సిబ్బంది, ఇంజనీరింగ్ సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా ఇఒ చంద్రశేఖర్ ఆజాద్ మాట్లాడుతూ కార్తీక మాసంలో దీపాల కాంతితోముస్తాబు చేయాలని ఈ శక్తితో మనం చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలకు బలం చేకూరుతుందన్నారు. కార్తీక మాసం గతం కన్నా భిన్నంగా ఆలయాలను విద్యుత్ దీకరణకు అవకాశం కల్పించాలన్నారు.
**ప్రసాదాలు అందించాలి:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి కార్తీక మాసం వచ్చే ప్రతి భక్తునికి ఉదయం నుంచి సాయంత్రం వరకు తప్పని సరిగా ప్రసాదాలు అందించాలన్నారు. ఇటీవల పార్వేట ఉత్సవం సందర్భంగా వచ్చిన భక్తులకు ప్రసాదాలు ఇవ్వకుండా తనకు మాత్రం నీటి బాటిల్స్ ఇవ్వటం ఎంత వరకు సబబు అని ప్రశ్నించారు. కార్తీక మాసంలో అలా జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. క ఆగా ఒక్కొక్క సోమవారం ఒక్కొక్క కోనేరులో దీపాలు వెలిగించాలని ఇందులో భక్తుల భాగస్వామ్యం అవసరం అన్నారు. పట్టణంలో నారద పుష్కరిణి, వైష్ణవ కోనేరు భరద్వాజ తీర్థం ఉందని అయితే శుకబ్రహ్మాశ్రమం వద్ద ఓ కోనేరు శిధిలావస్తకు చేరిందని కార్తీక మాసంలో ఇక్కడ కనీసం దీపాలు వెలిగించుటకు సిద్దం చేయాలని సూచించారు. అలంకరాల్లో తాను రాజీ పడనన్నారు. శివయ్యకు అగ్నితో చేసే ఆరాధనతోనే శివయ్య శక్తిని ఇస్తారని శివం టు శివం రోడ్డు, మాస్టర్ ప్లాన్‌కు సంబంధించి స్పందించాలని ఇఒ సూచించారు.
**లక్ష దీపారాధనకు మూలవిరాట్టుకు ప్రాధాన్యత ఇవ్వాలి:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే లక్ష కుంకుమార్చన, దీపారాధనకు సంబంధించి ఇఒ అర్చకులను ప్రశ్నించగా ఉత్సవర్లకు మాత్రమే చేస్తున్నట్లు చెప్పగా అలాకాదని మూలవిరాట్టుకు నిర్వహించాలన్నారు.
ఈ అంశానికి సంబంధించి వైదిక కమిటి చర్చించి ఈ ఏడాది కార్తీక మాసంలో నిర్వహించే లక్ష దీపారాధన, కుంకుమార్చనలో మూలవిరాట్టుకు ప్రాధాన్యత ఇవ్వాలని ఇఒ అభిప్రాయపడ్డారు. అలాగే ఆలయంలో నిత్యం వేద పారాయణం ఎంతో అవసరం అన్నారు.

# శ్రీకాళహస్తి ఇండోర్ స్టేడియంకు మహర్దశ కల్పిస్తాం

## ఆధునీకరణకు ప్రత్యేక నిధులు మంజూరు చేస్తాం: శాప్ చైర్మెన్ రవికుమార్

**శ్రీకాళహస్తి,అక్టోబరు 20 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తిలో 2019లో తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో బొజ్జల గోపాలకృష్ణారెడ్డి సారధ్యంలో రూ.1.5కోట్లతో నిర్మించిన ఇండోర్ స్టేడియంను వైకాపా ప్రభుత్వ హయాంలో మందుబాబుల అడ్డాగా మార్చారని రాబోవు రోజుల్లో స్టేడియంకు వైభవాన్ని తీసుకువస్తామని, మహర్థశ కల్పిస్తామని శాప్ చైర్మెన్ రవికుమార్ అన్నారు. ఆదివారం ఆయన స్థానిక శాసనసభ్యుడు బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి ఆహ్వానం మేరకు శ్రీకాళహస్తిలో పర్యటించారు. ఎంతో కాలంగా నిర్లక్ష్యానికి గురైన శ్రీవిద్యాప్రకాశానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలోని ఇండోర్ స్టేడియంను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఇక్కడ బొజ్జల గోపాలకృష్ణారెడ్డి క్రిడాకారులను ప్రోత్సహించుటకు రూ.కోట్లు వెచ్చించి స్టేడియం నిర్మిస్తే రూపు రేఖలు మారిపోయి ఉన్నాయని తనకు బాధాకరంగా ఉందన్నారు. గతంలో ఈ ప్రాంతానికి చెందిన నాయకుడు రెండు సార్లు శాప్ చైర్మెన్‌గా ఉన్నారని రవి కుమార్ వివరించారు. మందుబాబుల అడ్డాగా మారినస్పోర్ట్స్



శ్రీకాళహస్తిలో శిథిలావస్థకు చేరుకున్న ఇండోర్‌స్టేడియంను పరిశీలిస్తున్న శాప్ చైర్మెన్, ఎంఎల్ఏ సుధీర్‌రెడ్డి

కాంప్లెక్సును ఆధునీకరించుటకు ప్రత్యేక నిధులు మంజూరు చేస్తామని ప్రకటించారు.
**ఎంఎల్ఏ ముందు చూపున్న నాయకుడు:** ఈ సందర్భంగా రవి కుమార్‌మాట్లాడుతూ శ్రీకాళహస్తి శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి ముందు చూపున్న నాయకుడు ఇక్కడి స్పోర్ట్స్ స్టేడియం గురించి తనకు వివరించి ఒక సారి పరిశీలించాలని కోరారన్నారు. తాను శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డితో కలసి పరిశీలించామన్నారు. టిడిపి హయాంలో నిర్మించిన కోట్ల నిర్మాణాలు నిరుపయోగంగా మారిందన్నారు. ఇకనకడ బ్యాడ్మింటన్, టెన్నిస్ లాంటి ఇ ండోర్ గేమ్‌లను ఆడుకొనుటకు శిక్షణ పొందుటకు అనుకూలంగా తీర్చి దిద్దుటకు ప్రత్యేక నిధులు అందిస్తామన్నారు.
**ఆడుకుందాం అంధ్రాలో కూడా పట్టించుకోలేదు: సుధీర్‌రెడ్డి:** గత వైకాపా ప్రభుత్వం ఆడుకుందాం ఆంధ్రా అంటూ హంగామా సృష్టించారని అయితే వచ్చిన నిధులు ఏమయ్యాయో ఏమో కానీ శ్రీకాళహస్తిలోని స్పోర్ట్స్ స్టేడియంను మాత్రం వైకాపా మందుబాబుల అడ్డాగా మార్చారన్నారు. తన తండ్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి కోటిన్నర మంజూరు చేసి ఇక్కడ ఇండోర్‌స్టేడియం ఆటలకు ప్రోత్సహిస్తూ నేడు యువతను ఆసక్తిగా ఆకర్షిస్తున్న క్రికెట్ స్టేడియంను నిర్లక్ష్యం చేసారన్నారు. గోపాలకృష్ణారెడ్డి ఆశయాలను ఆచరింపజేయుటకు ఆయన తనయుడుగా ప్రభుత్వం నుంచి ప్రత్యేకనిధులు సాధిస్తామన్నారు.
ఇక్కడ అన్ని వసతులు కల్పించి ఇండోర్ గేమ్స్ తో పాటు షటిల్, వ్యాయమం చేసుకునేందుకు వీలుగా అవసరమైన అన్ని క్రీడా పరికరాలు శాప్ సంస్థ నుంచి నిధులు సాధించుటకు చైర్మెన్‌ను అభ్య ర్థిస్తున్నట్లు సుధీర్‌రెడ్డి వివరించారు. ఆయనతో పాటు బిజెపి రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ కుమార్, మాజీ మార్కెట్ కమిటి చైర్మెన్ రంగినేని చెంచయ్య నాయుడు మాజీ మున్సిపల్ వైస్‌చైర్మెన్ మిన్నల్ రవి తదితరులు పాల్గొన్నారు.

# టి. పోలీస్‌లో ఎపి అధికారుల జోక్యంతో ముదురుతున్న పదోన్నతుల రగడ

## సమస్య పరిష్కరించాలని ముఖ్యమంత్రిని వేడుకున్న 1989, 1991 బ్యాచ్ అధికారులు


**హైదరాబాద్, అక్టోబరు 20, ప్రభాతవార్త:** తెలంగాణ పోలీసు శాఖలో పదోన్నతుల విషయమై ఎపి అధికారుల జోక్యం కారణంగా మరోమారు వివాదం చోటుచేసుకుంది. ఉమ్మడి ఎపి రెండు రాష్ట్రాలుగా విడిపోయిన తరువాత రెండు రాష్ట్రాల హోం బాధ్యతలను ఎపి పదేళ్లపాటు పర్యవేక్షించేలా కేంద్రం నిర్ణయం తీసుకోవడం తెలం గాణ పోలీసులకు శాపంగా మారింది. అడ్డగోలుగా జోన్లను విలీనం చేయడం, ఇష్టానుసారం పదోన్నతుల జాబితాను రూపొందించడం, సీనియారిటీని తుంగలో తొక్కడం వంటి అనేక కారణాల వల్ల రాష్ట్ర పోలీసు శాఖలో ఇంతకుముందు 1985 బ్యాచ్ ఎస్ఐలు తీవ్రంగా నష్ట పోగా ఇప్పుడు 1989, 1991 బ్యాచ్ అధికారులు కూడా నష్టపోవాల్సి వస్తోంది. 1989 బ్యాచ్ అధికారుల్లో సర్వీసులో వున్న కొద్దిమంది నాన్ కేడర్ ఎస్పీ కోసం, 1991 బ్యాచ్ అధికారులు అదనపు ఎస్పీ కోసం ఏళ్ల తరబడి వేచిచేస్తున్నా వారి కోరిక నెరవేరేలా కనిపించడం లేదు. ఈ నేపథ్యంలో తమ సమస్యను పరిష్కరిం చాలని, ఈ విషయంలో ఎపి సర్కారుతో మాట్లాడాలని ఈ రెండు బ్యాచ్‌ల అధికారులు సిఎం రేవంత్ రెడ్డిని వేడుకుంటున్నారు. తెలంగాణ ఏర్పడి పదేళ్లు దాటినా టి. పోలీసుల కష్టాలు మాత్రం ఇప్పట్లో తీరేలా కనిపించడం లేదు. ఇలా జరగడానికి అనేక కారణాలు వున్నా తెలంగాణ పోలీసుల పదోన్నతుల జాబితాను రూపొందించడం, దీనికి సంబంధించిన ప్రక్రియను చేబట్టేందుకు పదేళ్ల పాటు ఎపికి అధికారాలు అప్పగిస్తూ ఉమ్మడి ఎపి రెండు రా ష్ట్రాలుగా విడిపోయిన నాడు కేంద్రం నిర్ణయం తీసుకుంది. అప్పట్లో ఇది పెద్ద సమస్య కాదని టి.పోలీసులు భావించినా కాలం గడిచేకొద్దీ ఇది కాస్త బ్రహ్మ రాక్షసిని మించి పోయింది. మొదట్లో 1985 బ్యాచ్ అధికారులు దీనివల్ల తీవ్రంగా నష్ట పోయారు. అప్పట్లో ఎసిపిలుగా వున్న ఆ బ్యాచిలో చాలా మంది అదే ర్యాంకుతో పదవీ విరమణ చేయగా కొందరు మాత్రమే అదనపు డిసిపి, నాన్ కేడర్ ఎస్పి వరకు వెళ్లగలిగారు. ఆ తరువాత 1989 బ్యాచ్ అధికారుల వంతు వచ్చింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యే సమయానికి ఈ బ్యాచ్‌లో అందరు ఎసిపిలుగా వున్నారు. ఇందులో అతికొద్ది మంది మాత్రమే ఇప్పుడు నాన్ కేడర్ ఎస్పీలుగా వుండగా మెజారిటీ అధి కారులు ఇంకా అదనను ఎస్పీలుగానే వున్నారు. వీరి తరువాత 1991 బ్యాచ్ అధికారుల పరిస్థితి మరీ దారుణంగా వుంది. ఈ బ్యాచ్‌లో అతికొద్ది మంది మాత్రమే అదనపు ఎస్పీలుగా వుండగా చాలా మంది ఎసిపిలుగా వున్నారు. ఐదారుగురు నాన్ కేడర్ ఎస్పీ వరకు వెళ్లారు. 1989 బ్యాచ్‌లో చాలా మంది పదవీ విరమణ చేయగా 1991 బ్యాచ్‌లోనూ కొందరు పదవీ విరమణ చేయగా మరికొందరు త్వరలో చేయనున్నారు. ఇలా జరగడానికి ఎపి అధికారుల కర్ర పెత్తనం ప్రధాన కారణమని టి. పో లీసు అధికారులు చెబుతున్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక ఇక్కడి అధికారుల సీనియారిటీని, పదోన్నతులను ఇక్కడే నిర్ణయించాల్సి వుండగా ఎపిలో నిర్ణయించడం సరైంది కాదని టి.పోలీసు అధికారులం టున్నారు. సీనియారిటీ జాబితాను చిందరవందర చేయ డం, పదోన్నతుల జాబితాను ఇష్టానుసారం మార్చడం వల్ల అర్హులై న అనేక మందికి పదోన్నతులు రావడం లేదని టి.పోలీసు అధికారులంటున్నారు. ఈ విషయంలో తాము నెత్తీనోరు మొత్తుకుంటున్నా ప్రయోజనం వుండడం లేదని వారు వాపోతున్నారు. ఆఖరుకు విధిలేక కొందరు కోర్టులను ఆశ్రయించారని వారు తెలిపారు. ఇప్ప టికే అనేకమంది అర్హత వున్నా పదోన్నతులు రాకుండానే పదవీ విరమ ణ చేశారని, త్వరలో మరికొందరు ఇదే విధంగా విశ్రాంత ఉద్యోగులుగా మారనున్నారని టి. పోలీసు అధికారులంటున్నారు. తమ తరువాత 1995, 1996 ఆ తరువాతి బ్యాచ్‌ల అధికారులకు కూడా ఇదే గతి పడుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంలో ఎపి సర్కారుతో మాట్లాడాలని, తమకు న్యాయం జరిగేలా చూడాలని టి. పోలీసు అధికారులు సిఎం రేవంత్ రెడ్డిని వేడుకుంటున్నారు.

# ఆర్యవైశ్యులు ఉన్నతంగా జీవించాలి

## వారికి ప్రత్యేక గుర్తింపు : ఎంపి ఈటల రాజేందర్

## సంఘాల ఏర్పాటుతో ఆర్యవైశ్యులు ఏకతాటిపైకి రావాలి: మాజీ ఎంపి గిరీష్ సంఘీ

**కీసర, అక్టోబరు 20, ప్రభాతవార్త:** ఆర్యవైశ్యులు ఉన్నతంగా జీవించాలని మల్కాజిగిరి ఎంపి ఈటల రాజేందర్ అన్నారు. ఆదివారం కీసరలోని కెబిఆర్ ఫంక్షన్‌హాల్‌లో జరిగిన మేడ్చల్ జిల్లా ఆర్యవైశ్య అధ్యక్షుడు బెలిదే రమేష్‌గుప్తా ప్రమాణస్వీకార కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్య వైశ్యులకు సమాజంలో ప్రత్యేక గుర్తింపు ఉంటుందని, వారు ఆదర్శంగా ఉంటూ ఇతరులకు మేలు చేస్తారని ఆయన అన్నారు.
కులవృత్తిని నమ్ముకుని గ్రామీణ ప్రాంతాల్లో జీవిస్తున్న కొన్ని ఆర్యవైశ్య కుటుంబాలు ఆర్థికంగా వెనుకబడి ఉన్నాయని వారిని గుర్తించి ఆర్థిక సహాయం చేయాలని సూచించారు. మానవసేవే మాధవసేవ అన్నట్టుగా ఆర్యవైశ్య కుటుం బాలు విరాళాలు ఇస్తుంటాయని కొనియాడారు. ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న ఆర్యవైశ్యులకు సంఘాలు చేదోడు వాదోడుగా ఉంటూ ఆదుకుంటే వారి పిల్లల చదువులకు భవిష్యత్తుకు ఉపయోగపడుతుందని అన్నారు. ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి మాట్లాడుతూ ఆర్యవైశ్యుల సహాయ సహకారాలతోనే ప్రతి గ్రామంలో సామా జిక సేవా కార్యక్రమాలు కొనసాగు తాయ ని, వైశ్యులతోనే తాము అభివృద్ధి బాట లోకి వచ్చామని అన్నారు.
ఆర్యవైశ్య లంతా ఐక్యంగా ఉంటూ రాజకీయాల్లో సైతం రాణించాలని కోరారు. మేడ్చల్ జిల్లాలో ఉన్న ఏడు నియోజకవర్గాలు భవిష్యత్తులో 14 నియోజకవర్గాలుగా మారనున్నాయని, గ్రేటర్ హైదరా బాదులోని 150 డివిజన్లు 400 డివి జన్లుగా ఏర్ప డుతున్నాయని, కార్పొరేటర్లు, మేయర్లు, ఎమ్మెల్యేలు, మంత్రులు అయ్యే అవకాశం కల్పించుకోవాలని సూచించారు. మాజీ రాజ్యసభ సభ్యుడు గిరిష్ సంఘీ మాట్లాడుతూ ఆర్యవైశ్యులు ఉన్నతంగా జీవిస్తూ అన్ని రంగాల్లో రాణించాలని పిలుపు నిచ్చారు.
సంఘాల ఏర్పాటుతో ఆర్యవైశ్యులంతా ఏకతాటిపైకి రావాలని అ న్నారు. ఆర్యవైశ్యుల సంఘం ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య మహసభ మాజీ అధ్యక్షుడు పార్శి ప్రకాష్‌గుప్తా, నూతన కార్యదర్శి నాగేష్‌గుప్తా, ఆర్యవైశ్య నాయకులు, జిల్లాలోని వివిధ మండలాల ఆర్యవైశ్య సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



మాజీ రాజ్యసభ సభ్యుడు గిరీష్ సంఘీని సన్మానిస్తున్న జిల్లా ఆర్యవైశ్య అధ్యక్షుడు బెలిదే రమేష్ గుప్తా తదితరులు

# నేటి నుంచి ఎప్‌సెట్(బైపిసి) సర్టిఫికెట్ వెరిఫికేషన్

## 23 వరకు కొనసాగింపు.. రేపటి నుంచి వెబ్‌ఆప్షన్లు

## 28న సీట్ల కేటాయింపు, 9,531 సీట్లకు కౌన్సెలింగ్

**హైదరాబాద్, అక్టోబరు 20, ప్రభాతవార్త:** ఇంటర్మీడియట్‌లో బైపీసీ గ్రూపుకు సంబంధించిన విద్యార్థుల కౌన్సెలింగ్ ప్రక్రియలో భాగంగా ఎప్‌సెట్-2024లో (బైపీసీ) విభాగంలో కౌన్సెలింగ్ ఈ నెల 19 నుంచి ప్రారంభమైన నేపథ్యంలో.. నేటి(సోమవారం) నుంచి విద్యార్థుల సర్టిఫికెట్ వెరిఫికేషన్ ప్రారంభం కానుంది. ఈ నెల 23 వరకు సర్టిఫికెట్ వెరిఫికేషన్ కొనసాగ నుంది. ఎప్‌సెట్(బైపీపీ) కౌన్సెలింగ్‌లో భాగంగా.. బీఫార్మసీతో పాటు, ఫార్మా డీ, బయోటెక్నాలజీ, బయో మెడికల్ ఇంజనీరింగ్, ఫార్మాస్యూటికల్ ఇంజి నీరింగ్ కోర్సుల్లో అడ్మిషన్లను చేపట్టనున్నారు. అన్ని కోర్సుల్లో కలిపి 9531 సీట్ల కోసం కౌన్సెలింగ్ ప్రక్రియను కొనసాగిస్తున్నారు. ఈ నెల 19 నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ ప్రారంభించగా ... ఈ నెల 22 వరకు ఆన్‌లైన్‌లో అభ్యర్థి వివరాలను అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. ఈ నెల 22 నుంచి 25 వరకు విద్యార్థులకు వెబ్ ఆప్షన్లు ఇవ్వడానికి అవకాశ మిచ్చారు. ఈ నెల 28న మొదటి విడత సీట్ల కేటాయింపు చేయనున్నారు. సీటు పొందిన విద్యార్థులు ఈ నెల 28 నుంచి 30 వరకు ట్యూషన్ ఫీజు చెల్లించి సెల్ఫ్ రిపోర్టింగ్‌న చేయాల్సి ఉంటుంది. రాష్ట్రంలో 212 బీ ఫార్మసీ కాలేజీల్లో 7835 సీట్లు... 72 ఫార్మా డీ కాలేజీల్లో 1449 సీట్లు అందు బాటులో ఉన్నాయి. రెండు కాలేజీల్లో 51 బయో మెడికల్ ఇంజి నీరింగ్ సీట్లు.. 4 కాలేజీల్లో 166 బయో టెక్నాలజీ సీట్లతోపాటు ఒక కాలేజీలో 30 ఫార్మాస్యూటికల్ సీట్లు అందుబాటులో ఉన్నాయి.



తెలుగు విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడుగా పదవీబాధ్యతలు స్వీకరిస్తున్న ఆచార్య వెలుదండ నిత్యానందరావు, సూర్యధనుంజయ్, సిబ్బంది

# తెలుగు విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడుగా ఆచార్య నిత్యానందరావు పదవీబాధ్యతల స్వీకరణ

**హైదరాబాద్ (నాంపల్లి), అక్టోబరు 20, ప్రభాతవార్త :** సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం నూతన ఉపాధ్యక్షుడుగా ఆచార్య వెలుదండ నిత్యా నందరావు పదవీబాధ్యతలు స్వీకరించారు. ఈమేరకు ఆదివారం మధ్యాహ్నం నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్ వద్దనున్న విశ్వవిద్యాలయంలోని ఉపాధ్యక్షుల చాంబర్‌లో ఆయన విశ్వవిద్యాలయం 12వ ఉపాధ్యక్షుడుగా సంబంధించిన దస్త్రాలపై సంతకాలు చేసి బాధ్యతలను స్వీకరించారు. అనంతరం విశ్వ విద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య భట్టురమేష్ పుష్పగుచ్ఛాన్ని అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నిత్యానందరావు మాట్లాడుతూ విశ్వ విద్యాలయానికి గురుస్థానంలోనున్న ఎందరో ప్రముఖులు ఉపాధ్య క్షులుగా పనిచేశారని గుర్తుచేస్తూ వారి సరసన తానూ చేరడం అదృష్టంగా భావిస్తు న్నానని, వారి స్ఫూర్తితో తెలుగు విశ్వవిద్యాలయం సర్వతో ముఖా భివృద్ధికి తన వంతు కృషిచేస్తానని తెలిపారు. సిబ్బంది సహకారంతో విశ్వ విద్యాలయాన్ని ప్రగతిపథంవైపు తీసుకెళ్లడానికి శక్తివంచన లేకుండా శ్రమి స్తానని అన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన చాకలి ఐలమ్మ మహిళా విశ్వ విద్యాలయం ఇన్‌చార్జి ఉపాధ్యక్షురాలు ఆచార్య సూర్యధనుంజయ్, తెలు గు విశ్వవిద్యాలయం పూర్వరిజిస్ట్రార్ ఆచార్య గౌరీశంకర్, ఆచార్య చెన్న కేశవ రెడ్డి, డా. జుర్రు చెన్నయ్య నిత్యానందరావుకు శుభాభినందనలు తెలి పారు. నూతన ఉపాధ్యక్షుడిని సత్కరించిన వారిలో సిబ్బంది ఆచార్యరెడ్డి శ్యామల, ఆచార్య బూక్యా బాబురావు, ఆచార్య కోట్ల హనుమంతరావు, ఎ.ఎన్. జగ దీష్, డా. రత్నశ్రీ, డా. సుధాకర్ తదితరులతోపాటు ఉపాధ్యక్షుడు ఆచార్య వెలుదండ నిత్యానందరావు కుటుంబసభ్యులు, స్నేహితులున్నారు.

# విహెచ్‌పి ఆధ్వర్యంలో జనవరి 5న హైందవ శంఖారావం బహిరంగ సభ

**హైదరాబాద్, అక్టోబరు 20, ప్రభాతవార్త :** తిరుమల లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి వ్యవహారం హిందువుల మనోభావాలను దెబ్బతీసిందని విశ్వహిందూ పరిషత్ (విహెచ్‌పి) కేంద్రీయ సంయుక్త ప్రధాన కార్యదర్శి డా.సురేంద్ర జైన్ ఆవేదన వ్యక్తం చేశారు. విజయవాడ నగరంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భక్తుల విశ్వాసాలు, మనోభావాలే కాకుండా దేవాలయాల వ్యవస్థ పెను ప్రమాదంలో పడిందని పేర్కొన్నారు . ఈ నేపథ్యంలో హిందువుల మనోభావాలు, సమస్యలను ప్రభుత్వాలు అర్థం చేసుకోవాలని డిమాండ్ చేస్తూ వచ్చే ఏడాది జనవరి 5న విజయవాడలో హైందవ శంఖారావం పేరుతో బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆలయాల్లో భక్తులు సమర్పించే ముడుపులు అధికారులు పాలక మండళ్ల ద్వారా దుర్వినియోగం అవుతున్నాయన్న వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయని చెప్పారు.

# పురుగులమందు తాగి దంపతుల ఆత్మహత్య

**ఝరాసంగం, అక్టోబరు 20, ప్రభాతవార్త:** పురుగుల మందు తాగి దంపతులు ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఆదివారం సాయంత్రం మండల కేంద్రమైన ఝరాసంగంలో చోటు చేసుకుంది. ఎస్ఐ నరేష్ కథనం ప్రకారం... ఝరాసంగం గ్రామానికి చెందిన ప్రతాప్‌సింగ్ (60), కళావతి (50)లు శ్రీ కేతకి సంగమేశ్వర ఆలయ ముందు హోటల్‌ను నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నారన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా హోటల్‌లో వ్యాపారం సక్రమంగా సాగకపోతుండటంతో కుటుంబ పోషణ భారంగా మారడంతో మనస్థాపానికి గురై స్వంత పొలం వద్ద పురుగుల మందు సేవించారన్నారు. విషయాన్ని తెలుసుకున్న కుటుంబ సభ్యులు సంఘటన స్థలానికి చేరుకుని దంపతులను 108 వాహనంలో ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో కానరాని లోకాలకు చేరిపోయారన్నారు. సత్యనారాయణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నరేష్ వివరించారు.

# పెండింగ్ డిఎలు, బిల్లుల కోసం నవంబర్ 23న ఉపాధ్యాయ ధర్మాగ్రహ దీక్ష

**హైదరాబాద్, అక్టోబరు 20, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఉపాధ్యాయుల పెండింగ్ డీఏలతోపాటు పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేసేలా చర్యలు తీసుకోవాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(తపస్) డిమాండ్ చేసింది. డీఏలతోపాటు, పెండింగ్ బిల్లుల కోసం రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలను చేపట్టాలని నిర్ణయించినట్లు సంఘం రాష్ట్ర అధ్యక్షులు హన్మంతరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవాత్ సురేష్ తెలి పారు. ఈ నెల 22 నుంచి చేపట్టనున్న నిరసన కార్యక్రమాలకి సంబం ధించిన పోస్టర్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డి ఆదివారం హైదరా బాద్‌లో ఆవిష్కరించారు. తపస్ రాష్ట్ర కార్యవర్గం హైదరాబాద్‌లో జరుగగా.. ఎమ్మెల్సీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా తపస్ నాయకులు మాట్లాడుతూ ఉపాధ్యాయులకి అందవలసిన పెండింగ్ బిల్లులను, డిఎలను మరియు పీఆర్‌సీలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యా యులకి చెల్లించవలసిన బిల్లులను చెల్లించకపోవడంతో ఈ నెల 22 నుంచి ఉపాధ్యాయ కార్యాచరణను తీసుకోవల్సి వచ్చిందని తెలిపారు. ఈ నెల 22న పాఠశాలల్లో నల్లబ్యాడ్జిలతో నిరసన కార్యక్రమాలను చేపట్టాలని, 29న తహశీల్దార్ ఆఫీసుల ముందు ధర్నా చేపట్టాలని, నవంబర్ 5న జిల్లా కలెక్టరేట్ల దగ్గర ధర్నా చేయాలని.. చివరిగా 23న ఇందిరాపార్క్ దగ్గర ఉపా ధ్యాయ ధర్మాగ్రహదీక్ష పేరుతో ధర్నా చేపట్టాలని నిర్ణయించినట్లు తెలిపారు.

# ముంపు గ్రామాల నిర్వాసితులపై కాంగ్రెస్ కపట ప్రేమ



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న మాజీమంత్రి హరీశ్‌రావు

## గతంలో కెసిఆర్ కట్టించిన డబుల్‌బెడ్ ఇళ్లనే ఇప్పుడు ఇస్తున్నారు

## గచ్చిబౌలిలో మూసీ బాధితులకు ఇళ్లు కట్టించి ఇవ్వాలి: మాజీమంత్రి హరీశ్‌రావు

**గజ్వేల్, అక్టోబరు 20, ప్రభాతవార్త:** కాంగ్రెస్ నాయకులు మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్ ముంపు గ్రామాల నిర్వాసితులపై కపట ప్రేమ చూపిస్తున్నారని సిద్దిపేట ఎమ్మెల్యే, మాజీమంత్రి తన్నీరు హరీశ్‌రావు విమర్శించారు. ఆదివారం గజ్వేల్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మాట్లా డుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మూసీ ప్రాజెక్టు బాధితులకు గతంలో మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు నిర్మించిన డబుల్ బెడ్ ఇళ్లను ఇస్తూ దారి ఖర్చులకు రూ.25వేలు ఇస్తున్నట్లు గొప్పలు చెప్పుకుంటున్నారన్నారు. మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్‌లో భూములు కోల్పోయిన నిర్వాసితులకు గ్రామాల్లో ఉన్న పాత ఇంటికి ఆర్అండ్‌బి ద్వారా ఎస్టి మేట్ వేసి సుమారు 694 కోట్లు ఇవ్వడం జరిగిం దన్నారు. ఇంటి యజ మానికి, భార్య భర్తకు రూ.7.50 లక్షల ప్యా కేజీ, పెళ్లికాని యువతీయువకులకు ఉపాధి కింద రూ.5 లక్షలు అన్ని వసతులతో కలిసి డబుల్ బెడ్ ఇండ్ల నిర్మాణం, పెళ్లి కాని పిల్లలకు 250 గజాల స్థలం, దారి ఖర్చుల కోసం రూ.30వేల నుండి రూ.50వేల వరకు గజ్వేల్ పట్టణ నడిబొడ్డున దేశంలో ఎక్కడా లేనివిధంగా 675 ఎకరాల విస్తీ ర్ణంలో సింగిల్ వెంచర్‌ను చేసి అన్ని హంగులతో సకల వసతులు కల్పించి నిర్వాసితులను మెప్పించి రూ. 2వేల కోట్లు ఖర్చుచేసి ఇచ్చామన్నారు. అదే తరహాలో రేవంత్‌రెడ్డి గచ్చిబౌలి ప్రాంతంలో 500 ఎకరాల విస్తీర్ణం ఉందని అందులో మూసీ నది ప్రాజెక్టు బాధితులకు వెంచర్ ఏర్పాటుచేసి అన్ని వసతులతో ఇళ్లను నిర్మించాలని డిమాండ్ చేశారు. కెసిఆర్ పేదల కోసం ఇళ్లను కట్టిస్తే మూసీ బాధితులకు ఇచ్చేసి తన ప్రభుత్వంలో నిర్మిం చినట్లు సిఎం గొప్పలు చెప్పుకుంటున్నారన్నారు. రేవంత్‌రెడ్డికి దమ్ము ధైర్యం ఉంటే మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్ భూనిర్వాసితులకు మరో 200 కోట్లు కేటాయించాలని, అంతకన్నా ఎక్కువ కేటాయించినా మీకు దగ్గరుండి నేనే సన్మానం చేస్తానని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే మోసం, దగా, గత సంవత్సర కాలంగా మల్లన్న సాగర్, కొండపోచమ్మసాగర్ బాధితులకు ఒక్క రూపాయి ఇచ్చిన పాపాన పోలేదన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ యాదవరెడ్డి, మాజీ ఎఫ్‌డిసి ఛైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, మున్సిపల్ వైస్ ఛైర్మన్ జకియొద్దీన్, మాజీ జెడ్‌పిటిసి పంగ మల్లేశం, గజ్వేల్ మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ మాదాసు శ్రీనివాస్, నాయకులు దేవి రవీందర్, నవాజ్‌మీరా, నూనె కుమార్ యాదవ్, యూత్ అధ్యక్షుడు గడియారం స్వామి చారి కూరాకుల సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగం పట్టుకుని రాహుల్ కొంగజపం

## బిజెపి ఎంపి డా.లక్ష్మణ్

**హైదరాబాద్, అక్టోబరు 20, ప్రభాతవార్త :** రాజ్యాంగాన్ని చేతిలో పట్టుకుని రాహుల్‌గాంధీ కొంగ జపం చేస్తున్నారంటూ బిజెపి ఎంపి డా.లక్ష్మణ్ ఆరోపించారు. ఆదివారం ఢిల్లీలో మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ వెంటనే అశోక్‌నగర్ రావాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు రాహుల్‌గాంధీ సిటీ లైబ్రరీకి వచ్చి అరచేతిలో వైకుంఠం చూపించా రన్నారు. రాజ్యాంగాన్ని చేతిలో పట్టుకుని కొంగ జపం చేస్తున్నారంటూ మండిపడ్డారు. యువత చేస్తున్నడిమాండ్‌ను అర్థం చేసుకోవాలన్నారు. రిజర్వేషన్‌లను ఎత్తివేసేందుకు కుట్ర చేస్తున్నాన్రన్నారు. అభ్యర్థులపై లాఠీలు ఝుళిపించి తలలు పగుల గొడుతున్నారని అన్నారు. సంవత్సరంలో రెండు లక్షల ఉద్యోగాలు అన్నారు. దీనిపై రాహుల్‌గాంధీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఎన్నికలు రాగానే కాంగ్రెస్ గ్యారెంటీల పేరుతో మోసం చేస్తున్నారని అన్నారు. హర్యానా ఎన్నికలు ఇందు నిదర్శనం అన్నారు. కాళేశ్వరం పేరుతో బిఆర్ఎస్ దోచుకుంటే మూసి పేరుతో కాంగ్రెస్ దోచుకునేందుకు సిద్ధమవుతున్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలు చేయకుండా డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని, రైతులు,రుణమాఫీ, హామీలపై ప్రశ్నిస్తుంటే పక్కదారి పట్టిస్తున్నారని అన్నారు. లక్షల మందికి రుణమాఫీ జరగలేదన్నారు. జిఓనెంబరు.29తో లక్షల మందికి అవకాశాలు కొల్లగొడుతున్నారని, ఈ విషయంలో మంత్రులు ఎందుకు మాట్లాడటం లేదు అంటూ ప్రశ్నించారు. గ్రూప్ 1 అభ్యర్థులకు బిజెపి బాసటగా నిలుస్తోందని హామి ఇచ్చారు.

# ప్రభుత్వాన్ని కూల్చేందుకు బిఆర్ఎస్, బిజెపి కుట్ర




ఆదివారం హైదరాబాద్‌లోని సిపిఐ రాష్ట్ర కార్యాలయం ముగ్ధుమ్‌భవన్‌లో మీడియాతో మాట్లాడుతున్న పార్టీ రాష్ట్ర కార్యదర్శి కూనం నేని సాంబశివరావు

## కబ్జాలపై ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలి

## పేదల జోలికి వస్తే ఉపేక్షించబోం

## గ్రూప్-1పై నిరుద్యోగులతో చర్చించాలి

## సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు

**హైదరాబాద్, అక్టోబరు 20, ప్రభాతవార్త :** రాష్ట్రంలో ప్రజల చేత ఎన్నుకోబడిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చేందుకు బీఆర్ఎస్, బీజేపీలు కుట్ర చేస్తున్నా యని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనం నేని సాంబశివరావు విమర్శించారు. బీజేపీ, బీఆర్ఎస్‌ల చర్యలను సీపీఐ తీవ్రంగా ఖండి స్తోందన్నారు. హైడ్రా అత్యు త్సాహంతో అనాలో చితంగా పేదలు, మధ్యతరగతి ప్రజల ఇళ్లు కూల్చు తుందని, దీనిని ఆసరగా చేసుకున్న బడా బాబులు తప్పిం చుకునే ప్రయత్నం చేస్తున్నారని.. ప్రభుత్వం అప్రమత్తంగా ఉండాలని మిత్రపక్షంగా సూచి స్తున్నామని కూనం నేని తెలిపారు. సీపీఐ జాతీయ కార్యదర్శి అజీజ్ పాష, జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్‌రెడ్డితో కలిసి కూనంనేని సాంబశివరావు హైదరాబాద్‌లోని సీపీఐ రాష్ట్ర కార్యాలయం ముగ్ధూమ్ భవన్‌లో మీడియాతో మాట్లాడారు.

మూసీ పునరుజ్జీవంపై అన్ని రాజకీయ, ప్రజాసంఘాలు, మేధావులు, పర్యావరణవేత్తలతో అఖిలపక్ష సమావేశం నిర్వ హించి అందరికీ ఆమోదయోగ్యమైన నిర్ణయాలు తీసుకోవాలని కూనంనేని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు తమ చీకటి ఒప్పందంలో భాగంగా ఒకరిని ఒకరు విమర్శించుకుంటున్నట్టు నాటకమాడుతూ రాష్ట్రంలో అసలు సమస్యలను పక్కదారి పట్టిస్తూ చిన్న అంశాలను కూడా సాకుగా చేసుకుని కృత్రిమ అలజడి సృష్టిస్తున్నాయని కూనంనేని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

రాష్ట్రంలో అలజడి ద్వారా సమస్యలను సృష్టించి అశాంతి వాతావరణాన్ని నెలకొల్పి కేంద్రప్రభుత్వం జోకయం చేసుకునేలా చేసి శాంతిభద్రతలను సాకుగా చూపి ప్రజల చేత ఎన్నికైన ప్రభుత్వాన్ని కూల్చేప్రయత్నం చేస్తు న్నారని కూనంనేని విమర్శించారు.

హైడ్రా పేదల జోలికి వస్తే సిపిఐ ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించ బోదని, మిత్రపక్షం మిత్రపక్షమే.. పోరాటం పోరాటమేనని కూనంనేని స్పష్టం చేశారు.

# భూముల తనఖా ద్వారా రూ.10 వేల కోట్ల సేకరణ

## రిజర్వ్‌బ్యాంక్‌కు రాష్ట్ర అర్థిక శాఖ ప్రతిపాదన

**హైదరాబాద్, అక్టోబరు 20, ప్రభాతవార్త:** ఆర్థిక ఇబ్బందుల్లో కొట్టుమిట్టాడుతున్న రాష్ట్ర ఖజానాకు వాటిని సమకూర్చుకునేందుకు తెలంగాణ సర్కార్ ప్రయత్నాలు ముమ్మరం చేసింది. ఇందులో భాగంగా ఆర్థిక వనరుల సమీకరణకు భూములను తనఖా పెట్టి కనీసం 10 వేల కోట్ల రూపాయల మేర రుణాలను సేకరించాలని నిర్ణయం తీసుకుంది. ఈ నేపథ్యంలో దీనికి సంబంధించిన ప్రతిపాదనలను రిజర్వ్ బ్యాంక్‌కు రాష్ట్ర ఆర్థిక శాఖ సమర్పించింది. ముఖ్యంగా ఈ విధంగా తీసుకునే రుణాలను ఫిజికల్ రెస్పాన్సిబిలిటీ మేనేజ్‌మెంట్ (ఎఫ్ఆర్ఎంబి) పరిధిలోకి రాకుండా చూడాలని రిజర్వ్ బ్యాంక్‌ను కోరినట్లు తెలియవచ్చింది. తెలంగాణ పారిశ్రామిక మౌలిక సదుపాయల అభివృద్ధి సంస్థ (టిజిఐఐసీ) ఆధీనంలోని భూములను తనఖా పెట్టాలని నిర్ణయించినట్లు రిజర్వ్ బ్యాంక్‌కు పంపిన ప్రతిపాదనల్లో పేర్కొంది.

ఈ విధంగా టిజిఐఐసీ భూమ ఉలను తనఖా పెట్టి 10 వేల కోట్ల రూపాయలను అప్పుగా తీసుకునేందుకు అనుమతించాలని కోరింది. టిజిఐఐసీ పేరిట ఈ రుణాలను సమకూర్చు కుంటామని, దీనికి సెక్యూరిటీగా భూములను తనఖా పెడతామని వెల్లడించింది.

ఈ రుణాలను ఎఫ్ఆర్ఎంబి పరిధిలోకి తీసుకోవద్దని, అయితే బడ్జెట్ రుణాలకు వెలుపల తీసుకున్న రుణంగా పరిగణించాలని విజ్ఞప్తి చేసింది. ఇందుకు గాను అవసమైన ఆడిట్‌ను కూడా త్వరలో పూర్తి చేసి రిజర్వ్ బ్యాంక్‌కు పంపాలని ఆర్థిక శాఖ నిర్ణయించినట్లు సమాచారం.

# డిజిటల్ పంట సర్వేపై పునరాలోచించాలి

## వ్యవసాయ విస్తరణ అధికారుల (ఎఇఒల) సమస్యలు ప్రభుత్వం పరిష్కరించాలి

## రాష్ట్రస్థాయిలో ఎఇఒల ఆత్మీయ సమ్మేళనం

## రాష్ట్రస్థాయి ఎఇఒల అడ్‌హాక్ కమిటీ ఏర్పాటు



తూంకుంటలో జరిగిన రాష్ట్రస్థాయి ఎఇఒల ఆత్మీయ సమ్మేళనంలో ఐక్యత చాటుతున్న ఎఇఒల దృశ్యం

**శామీర్‌పేట, (మేడ్చల్ జిల్లా ప్రతినిధి) అక్టోబరు 20, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం వెంటనే వ్యవసాయ విస్తరణ అధికారుల సమస్యలను పరిష్కరించాలని, గ్రామాల్లో వ్యవసాయ సహాయకులను ఏర్పాటు చేయాలని, డిజిటల్ పంట సర్వే విషయంలో ప్రభుత్వం పునరాలోచించాలని రాష్ట్ర ఎఇఒల అడ్‌హాక్ కమిటీ డిమాండ్ చేసింది. సమస్యల పరి ష్కారం కోసం రెగ్యులర్ ఎఇఒలు, ఔట్‌సోర్సింగ్ ఎఇఒలు, ఆత్మ ఎఇఒలు ఐక్యతగా ఉండి రాష్ట్ర స్థాయిలో పోరాడాలని నిర్ణయించారు. ఆదివారం మేడ్చల్ జిల్లా శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీ కేంద్రంలోని మొగుళ్ల రామకృష్ణరెడ్డి పంక్షన్‌హాల్‌లో రాష్ట్రస్థాయి వ్యవసాయ విస్తరణ అధికారుల (ఎఇఒల) ఆత్మీయ సమ్మేళనం జరి గింది. దీనిలో 32 జిల్లాల నుంచి ఎఇఒలు, ఔట్ సోర్సింగ్ ఎఇఒలు, ఆత్మ ఎఇఒలు పాల్గొన్నారు. ఎఇఒలు ఐక్యతకు సమస్యల పరిష్కారం కోసం రాష్ట్రస్థాయిలో అడ్‌హాక్ కమిటీని ఈ ఆత్మీయ సమ్మేళనంలో ఎఇఒలు ఎన్నుకున్నారు. ఎఇఒల రాష్ట్ర అడ్‌హాక్ కమిటీ ఛైర్మన్‌గా రాజ్‌కుమార్ బాదావత్ (నిర్మల్ జిల్లా) ఎన్నికయ్యారు. అదే విధంగ రాష్ట్ర కన్వీనర్‌లుగా కల్లెపల్లి పర్శరామ్, పంజాల రాజు, బందేలా సుమన్, కళ్యాణిలతో పాటు ప్రతి జిల్లా నుంచి రాష్ట్ర అడ్‌హాక్ కమిటీకి కోకన్వీనర్లుగా 32మందిని ఎన్నుకోవటం జరిగిందని వారు తెలిపారు. ఈ సందర్భంగ ఎఇఒల రాష్ట్ర అడ్‌హాక్ కమిటీ నూతన ఛైర్మన్ బాదావత్ రాజ్‌కుమార్ మాట్లాడుతూ వ్యవసాయ శాఖలో రాష్ట్ర వ్యాప్తంగ 2600మంది ఎఇఒలు విధులు నిర్వహిస్తున్నట్లు, 2100మంది 2017,2018సంవత్సరాలలో నియమితులైనట్లు, గత ఏడు సంవత్సరాలుగ విధులు నిర్వహిస్తూ ఉన్నట్లు తెలిపారు. ఎఇఒల సమస్యల పరిష్కారం కోసం, ఐక్యతకై రాష్ట్ర స్థాయిలో సమావేశమై ఆత్మీయ సమ్మేళనం జరుపుకున్నట్లు దీనిలో సమస్యలు, పురోగతి పలు అంశాలపై చర్చించుకోవటం జరిగిందన్నారు. ప్రభుత్వం 5వేల ఎకరాలకు ఒక క్లస్టర్ ఏర్పాటు చేసినట్లు ప్రభుత్వం చెబుతున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో పరిశీలిస్తే వాస్తవాలు వేరేలా ఉంటాయని వివరించారు. తమ సమస్యలు పరిష్కరించే దిశగా కృషి చేయాలని ఉన్నతాధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా ఎలాంటి ఫలితం లేకుండా పోయిందన్నారు. భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి సూచనల మేరకు నిబంధనలను ఎఇఒలు పని చేసేలా ఉండాలని కోరారు. రైతుభరోసా, రైతు భీమా, పిఎం కిసాన్, పంట నష్టం సర్వేలు, ధా న్యం సేకరణ, కొనుగోలు పలు పంటల సాగు, రైతు వేదికల నిర్వాహణ విషయాల్లో ఎఇఒల పాత్ర కీలకంగ మారిందని, క్లస్టర్స్, ఎఇఒల సంఖ్యను పెంచాలని, గ్రామంలో వ్యవసాయ సహాయకులను ఇవ్వాలని వారు కోరారు.

# పంతాలు పట్టింపులకు పోకుండా జిఓ నం.29ను ఉపసంహరించుకోవాలి

## ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కేంద్రమంత్రి బండి సంజయ్ లేఖ

**హైదరాబాద్, అక్టోబరు 20, ప్రభాతవార్త:** ఎస్సీ, ఎస్టీ, బిసి రిజర్వేషన్లకు గొడ్డలిపెట్టుగా ఉన్న జిఓనెంబరు.29ని రద్దు చేయాలని, గ్రూప్ 1 పరీక్షలను రీ షెడ్యూల్ చేయాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కోరారు. ఈ మేరకు బహిరంగ లేఖ రాసారు. ఈనెల 21వ నిర్వహించబోయే గ్రూప్ 1పరీక్షలపై రాష్ట్ర వ్యాప్తంగా నిరుద్యోగుల్లో తీవ్రమైన ఆందోళన నెలకొని ఉందన్నారు. ప్రధానంగా గ్రూప్ 1 పరీక్షలకు సన్నద్ధమవుతున్న అభ్యర్థుల్లో తీవ్ర ఆందోళన కనిపిస్తుందన్నారు. దీనికి ప్రధాన కారణం రాజ్యాంగ స్ఫూర్తికి భిన్నంగా 2024 ఫిబ్రవరి 8న జిఓనెంబరు 29 పేరుతో జారీ చేసిన ఉత్తర్వులతో తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు.

గ్రూప్ 1 నోటిఫికేషన్ వివరాల ప్రకారం 563 పోస్టులను భర్తీ చేయాల్సి ఉండగా, 354 పోస్టులు ఎస్సీ, ఎస్టీ, బిసి ఇతర రిజర్వ్ కేటగిరి అభ్యర్థులకు కేటాయించారన్నారు. రిజర్వేషనున లపోగా మిగిలిన 209 పోస్టులకు 1:50 చొప్పున టాప్ 10450 ర్యాంకులు సాధించిన వారిని ఎంపిక చేయాలి అన్నారు. వీటిలో టాప్ మార్కులు సాధించిన ఎస్సీ, ఎస్టీ బిసి అభ్యర్థులు కూడా ఉంటారన్నారు. కానీ రిజర్వేషన్‌తో పనిలేకుండా 28150 ర్యాంకులు సాధించిన వారందరిని ఎంపిక చేశారన్నారు.

ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వ చర్యల వల్ల నిరుద్యోగులు తీవ్రమైన మానసిక వేదనలో ఉన్నారన్నారు. తాను శనివారం అశోక్‌నగర్ వెళ్లినప్పుడు చాలా మంది అభ్యర్థులు తమ వెలిబుచ్చారన్నారు. జిఓనెంబరు 29ను ఉపసంహరించుకుని గ్రూప్ 1 పరీక్షలను రీ షెడ్యూల్ చేయకపోతే ఆత్మహత్యే శరణ్యమని వాపోయారన్నారు.

ఈ జీఓ కారణంగా కాంగ్రెస్ ప్రభుత్వం భవిష్యత్తులో మొత్తం రిజర్వేషన్లను ఎత్తివేయబోతుందని ఆందోళన కూడా వ్యక్తమవుతుందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పంతాలు పట్టింపులకు పోకుండా రాజకీయాలను పక్కనపెట్టి మానవతా హృదయంతో ఆలోచించాలన్నారు. నిరుద్యోగుల కుటుంబాల ఆవేదనను అర్థం చేసుకో వాలన్నారు. రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమైన జిఓను ఉపసంహరించుకునేలా ఆదేశాలు ఇవ్వాలని, పరీక్షలను రీ షెడ్యూల్ చేయాలని లేఖలో కోరారు. గ్రూప్ 1 అభ్యర్థులు పడుతున్న తీవ్రమైన ఆందోళనకు ముగింపు పలకాలని లేఖలో పేర్కొన్నారు.

# ప్రముఖ సంగీత విద్వాంసుడు మల్లికార్జునశర్మ కన్నుమూత



సంగీత కళానిధి ఆకెళ్ల మల్లికార్జునశర్మ

**హైదరాబాద్ (రవీంద్రభారతి), అక్టోబరు 20, ప్రభాతవార్త :** భారతీయ శాస్త్రీయ సంగీతం వయోలిన్‌లో సంగీత కళా నిధిగా ప్రఖ్యాతిగాంచిన ఆకెళ్ల మల్లి కార్జునశర్మ ఆదివారం ఉదయం తుది శ్వాస విడిచారు. ఆయన వయస్సు 86 సంవత్సరాలు. 6నెలలకుపైగా వృద్ధాప్య అనారోగ్య సమస్యలతో పోరా డుతూ మంచానికే పరిమిత మయ్యా రు. ఆదివారం తెల్లవారుజామున 4 గంటలకు సికిందరాబాద్‌లోని మల్కా జ్‌గిరి రాధికా థియేటర్ సమీపంలోని గృహంలో మరణించిన ఆయనకు మధ్యాహ్నం పటేల్‌నగర్ స్మశానవాటిల్లో అంత్యక్రియలు నిర్వహించారు. మల్లికార్జునశర్మ ఆంధ్రప్రదేశ్‌లోని తూర్పు గోదావరి జిల్లా అమలాపురం ప్రస్తుత అంబేద్కర్ కోనసీమ ఇందుపల్లిలో 15 జూన్ 1938లో జన్మించారు. భార్య కామేశ్వరి, ముగ్గురు కుమారులు ఆకెళ్ల అశ్వథ నారాయణమూర్తి, భాస్కర్, నరసింహస్వామి ఉన్నారు. రెండో కుమారుడు ఆకెళ్ల భాస్కర్ తబల కళాకారుడు. మల్లికార్జునశర్మ నగరంలో రామ్‌కోఠి, సికిందరాబాద్ ప్రభుత్వ సంగీత కళాశాలల్లో లెక్చరర్‌గా, ప్రభు త్వం సంగీత కళాశాలలు సికిందరాబాద్‌లో పూర్తి ప్రిన్సిపాల్‌గా, వరంగల్, మంథనీ కళాశాలల్లో ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్‌గా ఒకే సమయంలో పనిచేయడం విశేషం. ప్రఖ్యాత కర్ణాటక సంగీతగాత్ర విద్వాంసుడు నేదునూరి కృష్ణమూర్తి ఆయన గురువు. కృష్ణమూర్తి గాత్రం, కమలాకరరావు మృదంగం, మల్లి కార్జునశర్మ వయోలిన్ వాద్యంలో 1980లో అమెరికాలో 3 నెలలపాటు 30కిపైగా ప్రదేశాల్లో కచేరీలు నిర్వహించారు. ఆకెళ్ల మల్లికార్జునశర్మ ఎంద రికో ప్రత్యక్ష గురువు, మరెందరికో పరోక్ష గురువుగా శిష్యుల్లోని లోపాలను ఇట్టే పసిగట్టి సులువైన రీతిలో నేర్పిస్తూ శిష్యవాత్సల్యానికి మారుపేరుగా పేరొందిన ఆయనకు ప్రముఖులు విశ్రాంత ఐఎఎస్ అధికారి, ప్రభుత్వ మాజీ సలహాదారు డా. కె.వి.రమణాచారి, ప్రభుత్వ భాషా సాంస్కృతికశాఖ సంచాలకుడు డా. మామిడి హరికృష్ణ తదితరులు ఘననివాళులర్పించగా అశేష శిష్యులు కన్నీటి పర్యతమయ్యారు.



# సమగ్ర కులగణనకు బాసటగా నిలబడతాం

## ఉద్యమ స్ఫూర్తితో కార్యక్రమాన్ని విజయవంతం చేస్తాం

## రౌండ్‌టేబుల్ సమావేశంలో అఖిలపక్ష నేతలు, బిసి సంఘాలు

**హైదరాబాద్, అక్టోబరు 20, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సమగ్ర కులగణన చేపట్టి బిసి రిజర్వేషన్లలను 42శాతానికి పెంచాలని గత ఆరునెలలుగా పార్టీలకు అతీతంగా చేస్తున్న పోరాటం విజయవంతం అయిందని ప్రభుత్వం జీవో నెంబర్18విడుదల చేయడాన్ని స్వాగతిస్తున్నట్లు అఖిలపక్ష రాజకీయ నేతలు వెల్లడించారు. ఈ మేరకు ఆదివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో సమగ్ర కులగణనకు మద్దతుగా అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కాంగ్రెస్‌నేత వి.హనుమంతరావు, బిఆర్ఎస్‌నేతలు మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్, బిఆర్ఎస్ శాసనసభపక్ష నేత మధుసూదనాచారి, శాసనమండలి ఉపసభాపతి బండప్రకాశ్, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు తదితరులు హాజరయ్యారు. ఈసందర్భంగా జాజుల మాట్లాడుతూ రాష్ట్రంలో కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం సమగ్రకులగణన చేపట్టాలన్నారు. రాష్ట్రంలో కులగణన ప్రక్రియ ప్రారంభమైందని కులగణన విజయవంతం చేయడానికి రాష్ట్ర ప్రజల్లో విస్తృతమైన ప్రచారం చర్చ గావించడానికి రాజకీయపార్టీలు బాధ్యత తీసుకోవాలన్నారు. బిఆర్ఎస్‌నేతలు మధుసూధనచారి, శ్రీనివాస్‌గౌడ్, బండా ప్రకాశ్‌లు మాట్లాడుతూ సమగ్రకులగణన చేపట్టడానికి రాష్ట్రప్రభుత్వం జీవో నెంబర్ 18 తీసుకురావడం పట్ల బిఆర్ఎస్ పార్టీ తరపున స్వాగతిస్తు న్నామన్నారు. ప్రభుత్వం నిర్వహించే సమగ్రకులగణనకు తమపార్టీ తరపున సంపూర్ణ సహాయసహకారాలు అందిస్తామని ప్రకటించారు. సిపిఐ ఎమ్మెల్యే కూనంనేని మాట్లాడుతూ కులగణనకు తమపార్టీ సంపూర్ణ మద్దతు తెలుపుతుందని ప్రధాని మోడీ నిజయమైన బిసిఅయితే దేశవ్యాప్తంగా కులగణన చేపట్టి జనాభా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ నేత వి.హనుమంతరావు మాట్లాడుతూ ప్రణాళికశాఖద్వారా ఇప్పటికే కులగణన ప్రక్రియ ప్రారంభమైందని బిసి కమిషన్ బిసిరిజర్వేషన్లు పెంచడానికి అన్నిచర్యలు తీసుకుంటుందని వెల్లడించారు. సమావేశంలో కన్వీనర్ బాలగోని బాలరాజుగౌడ్, కుల్కచర్ల శ్రీనవాస్, ఐలి వెంకన్న, చంద్రశేఖరగౌడ్ తదతితరులు పాల్గొన్నారు.

# 'మెకానిక్ రాకీ' ట్రైలర్ లాంచ్



**మాస్‌కా దాస్ విశ్వక్ సేన్** అప్ కమింగ్ మూవీ 'మెకానిక్ రాకీ' ఫస్ట్‌గేర్, సాంగ్స్‌తో హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. డెబ్యూటెంట్ రవితేజ ముళ్లపూడి దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీని ఎస్ఆర్‌టి ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై రామ్ తాళ్లూరి నిర్మిస్తున్నారు. మేకర్స్ ఈ రోజు 'మెకానిక్ రాకీ' ట్రైలర్ 1.0 లాంచ్ చేశారు. ట్రైలర్ మెయిన్ క్యారెక్టర్స్ పరిచయం చేస్తూ సినిమా యాక్షన్ ప్యాక్డ్ హ్యామరస్‌గా వుంటుంది. రాకీ చదువులో ఫెయిల్ అయిన తర్వాత, తన తండ్రి మెకానిక్ షాప్‌ని టేకోవర్ చేసుకొని, లేడిస్ కోసం డ్రైవింగ్ స్కూల్ ప్రారంభిస్తాడు. హీరోయిన్స్ పాత్రలు పోషించిన మీనాక్షి చౌదరి, శ్రద్ధా శ్రీనాథ్‌లని ఫ్లర్ట్ చేస్తాడు. పవర్‌ఫుల్ మ్యాన్ సునీల్‌తో తలపడటం క్యూరియాసిటీని పెంచింది. ట్రైలర్‌లో యాక్షన్, హ్యూమర్, రొమాన్స్, మాస్ అన్నీ ఎలిమెంట్స్ అద్భుతంగా వున్నాయి. డైలాగులు ప్రేక్షకులను అలరించాయి. రవితేజ ముళ్లపూడి తన డైరెక్షన్‌తో ఆకట్టుకున్నాడు. విశ్వక్‌సేన్ హ్యూమర్, చరిష్మాతో స్ట్రాంగ్ పెర్ఫార్మెన్స్‌తో కట్టిపడేశాడు. మీనాక్షిచౌదరి క్లాసిక్, ట్రెడిషనల్‌గా పాత్రలో మెరిసింది. శ్రద్ధా శ్రీనాథ్ మోడరన్ అమ్మాయి పాత్రను పోషించింది. నరుష్, వైవా హర్ష కామెడీ రిలీఫ్‌ను అందించగా, సునీల్‌మెయిన్ విలన్‌గా చిల్లింగ్ ఇంప్రెషన్‌ని కలిగించాడు. మనోజ్ కటసాని స్టైలిస్ట్ విజువల్స్, జెక్స్ బెజోయ్ ఎనర్జిటిక్ స్కోర్ ఎక్స్‌పీరియన్స్ మరింతగా ఎలివేట్ చేసింది. నిర్మాణ విలువలు అత్యున్నత స్థాయిలో ఉన్నాయి. ఈ ట్రైలర్ 1.0రాకీ మాస్ అప్పీల్‌ను ఇంపాక్ట్‌ఫుల్‌గా ప్రజెంట్ చేసింది. నవంబర్ 22న విడుదల కానున్న సినిమాపై భారీ అంచనాలు పెంచింది. ట్రైలర్ లాంచ్‌లో మాస్‌కా దాస్ విశ్వక్‌సేన్ మాట్లాడుతూ, ఇప్పుడున్న పరిస్థితుల్లో ఏడాదికి మూడు సినిమాలు రిలీజ్ చేయడం చాలా తక్కువమందికి కుదురుతుంది. ఇంత దూరం వచ్చారంటే ఈ జర్నీలో ఇద్దరే ఉన్నారు. ఒకటి నేను, రెండు మీరు. నన్ను ఇక్కడి వరకు తీసుకొచ్చింది మీ అభిమానమే. నవంబర్ 22న సినిమా రిలీజ్. చాలా కాన్ఫిడెంట్‌గా వున్నాను. నవంబర్ 21న ప్రిమియర్స్ వేస్తాం. యూఎస్ షోకంటే ముందే చూసుకోండి అంత కాన్ఫిడెంట్‌గా చెబుతున్నా. సినిమా ఎడ్జ్ ఆఫ్ ది సీట్‌ఎక్స్‌పీరియన్స్ చేస్తారు. రెండో సారి చూసే రేంజ్‌లో వుంటుందని అన్నారు. హీరోయిన్ శ్రద్ధా శ్రీనాథ్ మాట్లాడుతూ, అందరికీ థాంక్‌యూ మీ అందరీ ఎనర్జీ చూస్తుంటే చాలా హ్యాపీగా వుంది. నవంబర్ 22న థియేటర్స్‌లో కలుద్దాం అన్నారు. డైరెక్టర్ రవితేజ్‌మాట్లాడుతూ, విశ్వక్ అభిమాను మీడియాకి అందరికీ థాంక్‌యే ట్రైలర్ అందరికీ నచ్చిందనే అనుకుంటాను. నవంబర్ 22న సినిమా విడుదలౌతుంది. అందరూ చూసి పెద్ద హిట్‌కొట్టాలని ఆశిస్తున్నానని అన్నారు. నిర్మాత రామ్ తాళ్లూరి మాట్లాడుతూ, హాలో ఎవ్రీవన్. ట్రైలర్ మీ అందరికీ నచ్చడం ఆనందంగా వుంది. సినిమా కూడా మాస్‌కాదాస్ రేంజ్‌లో వుంటుంది. నవంబర్ 22న థియేటర్స్‌లో మాస్ జాతర వుంటుంది. అందరూ థియేటర్స్‌కి వచ్చి చూసి ఎంజాయ్ చేయండి అన్నారు.

## 'భవానీ వార్డ్ 1997' టీజర్ విడుదల

**హారర్,సస్పెన్స్,** థ్రిల్లర్ జానర్‌లు ఎప్పుడూ ఆసక్తికరంగానే ఉంటాయి. థియేటర్లో అయినా ఓటీటీలో అయినా ఈ జానర్ చిత్రాలను ఆడియెన్స్ ఎక్కువగా చూస్తుంటారు. ప్రస్తుతం ఇలాంటి ఓ కాన్సెప్ట్‌తోనే 'భవానీ వార్డ్ 1997' చిత్రం రాబోతోంది. జీడీ ఆర్ మోషన్ పిక్చర్, విభూ మీడియా సమర్పణలో చంద్రకాంత సోలంకి, జీడీ నరసింహా నిర్మించిన ఈ మూవీకి జీడీ నరసింహా దర్శకత్వం వహించారు. ఈ చిత్రంలో గాయత్రీగుప్తా, గణేష్ రెడ్డి, పూజా కేంద్రే, సాయిసతీష్, జబర్దస్త్ అప్పారావు, ఈశ్వరీబాబు ధూళిపూడి తదితరులు నటించిన ఈ చిత్రానికి సంబంధించిన పోస్టర్లు, ఫస్ట్‌లుక్‌లు ఇలా అన్నీ కూడా




అందరినీ ఆకట్టుకున్నాయి. తాజాగా ఈ మూవీ టీజర్‌ను సత్యంరాజేష్ విడుదల చేశారు. అనంతరం సత్యంరాజేష్ మాట్లాడుతూ, టీజర్ చాలా బాగుందని చెబుతూ టీంకు ఆల్‌ది బెస్ట్ తెలిపారు.

గాడ్‌విల్ ప్రకారం.. మనిషి చనిపోయిన తర్వాత సోల్ ఆ దేవుడి దగ్గరకు వెళ్లాలి. అలా వెళ్లకపోతే.. ఆ సోల్ ఈవిల్ స్పిరిట్‌గా మారిపోతోంది. అనే డైలాగ్స్‌తో ప్రారంభమైన టీజర్‌ను కట్ చేశారు. ఈ మూవీకి అరవింద్ బి కెమెరామెన్‌గా పని చేసారు. త్వరలో ఈ చిత్రానికి సంబంధించిన రిలీజ్ డేట్‌ను ప్రకటించనున్నారు.

నటీనటులు : గాయత్రీగుప్తా, గణేష్‌రెడ్డి పూజాకేంద్రే, సాయిసతీష్, జబర్దస్త్ అప్పారావు, ఈశ్వర్‌బాబు ధూళిపూడి తదితరులు.

## 'మట్కా' నుంచి సాహుగా నవీన్ చంద్ర లుక్



**మెగా ప్రిన్స్** వరుణ్ తేజ్ ఎవైటెడ్ మూవీ 'మట్కా' రిలీజ్‌కు రెడీగా వుంది. వైర ఎంటర్‌టైన్‌మెంట్స్ ఎస్ఆర్‌టి ఎంటర్‌టైన్‌మెంట్స్ డాక్టర్ విజయేందర్ రెడ్డి తీగల, రజనీ తాళ్లూరి నిర్మిస్తున్న ఈ చిత్రానికి కుమార్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రానికి సంబంధించిన ప్రచార కార్యక్రమాలు కూడా జోరందుకున్నాయి. టీజర్‌కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. ఫస్ట్ సింగిల్ లే లే రాజా చార్ట్ బస్టర్ రెస్పాన్స్‌తో మ్యూజికల్ ప్రమోషన్స్ స్టార్ట్ అయ్యాయి. ఈ మూవీలో నవీన్‌చంద్ర ఓ ఇంపార్టెంట్ కార్యరెక్టర్‌లో నటిస్తున్నారు. నవీన్ చంద్ర క్యారెక్టర్‌ని సాహుగా పరిచయం చేస్తూ ఫస్ట్‌లుక్‌ని రిలీజ్ చేశాయి. నవీన్ చంద్ర స్కూటర్‌పై కూర్చుని ఇంటెన్స్‌గా చూస్తున్న పోస్టర్ క్యూరియాసిటీని క్రియేట్ చేసింది. మట్కా వరుణ్‌తేజ్ మోస్ట్ ఎక్స్‌పెన్సీవ్ మూవీ. మీనాక్షి చౌదరి, నోరాఫతేహి హీరోయిన్స్‌గా నటిస్తున్నారు.

మట్కా నవంబర్ 14న సినిమా గ్రాండ్‌గా విడుదల కానుంది.

# 'నరుడి బతుకు నటన' ప్రీ రిలీజ్ ఈవెంట్



**శివకుమార్** రామచంద్రవరపు, నితిన్ ప్రసన్న ప్రధాన పాత్రల్లో తెరకెక్కించిన చిత్రం 'నరుడిబ్రతకు నటన'. శృతి జయన్, ఐశ్వర్య అనిల్‌కుమార్, వైవా రాఘవ ఇతర ప్రముఖ తారాగణంతో రాబోతోన్న ఈ చిత్రానికి రిషికేశ్వర్ యోగి దర్శకత్వం వహించారు. టిజి విశ్వప్రసాద్, సుకుమార్ బోరెడ్డ, డాక్టర్ సింధు రెడ్డి, ఈ సినిమాను నిర్మించగా.. వివేక్ కూచిభొట్ల సహ నిర్మాతగా వ్యవహరించారు. ఈ మూవీ అక్టోబరు 25న రాబోతోంది. ఈ క్రమంలో ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ఈ ఈవెంట్‌కు సుధీర్‌బాబు, దర్శకులు వీరశంకర్, వీజే సన్నీ, శ్రీరామ్ ఆదిత్య, వితిక షెరు వంటివారు ముఖ్య అతిథులుగా విచ్చేశారు అనంతరం.. సుధీర్‌బాబు మాట్లాడుతూ, టీజీ విశ్వప్రసాద్‌ని పదేళ్ల క్రితం కలిశాను. ఆయనకు సినిమాలంటే ఫ్యాషన్. ఈ మూవీ ట్రైలర్ చూశాను. శివ, నితిన్ ప్రసన్న ఎంతో ఇంటెన్స్‌గా నటించారు. రిషి అద్భుతంగా తీశాడు. ఈ మూవీ చాలా కొత్తగా, రిఫ్రెషింగ్‌గా ఉండబోతోందనిపిస్తోంది అక్టోబరు 25న ఈ చిత్రం రాబోతోంది. అందరూ చూసి సక్సెస్ చేయండని అన్నారు.

టీజీ విశ్వప్రసాద్ మాట్లాడుతూ నేను ప్రారంభంలో కొన్ని చిత్రాలు నిర్మించాను. అవి ఇంటర్నేషనల్ స్టేజ్ మీద ప్రదర్శించగలిగాను కానీ థియేట్రికల్ రిలీజ్ చేయలేకపోయాను. ఈ నరుడి బ్రతకు నటన టీంని చూసినప్పుడు నాకు పాత రోజులు గుర్తుకొచ్చాయి. అక్టోబర్ 25న ఈ చిత్రం రాబోతోంది. అందరూ చూసి టీంని సపోర్ట్ చేయండి అన్నారు.

డైరెక్టర్ రిషికేశ్వర్ యోగి మాట్లాడుతూ, మా సినిమాను టేకప్ చేసిన టీజీ విశ్వప్రసాద్‌కి థాంక్స్. మా ఈవెంట్‌కు వచ్చిన సుధీర్‌బాబుకి, శ్రీరామ్ ఆదిత్యకి థాంక్స్ .శివ,నితిన్ లేకుంటే ఈ సినిమా ఇంత బాగా వచ్చేది కాదు. నాకు సపోర్ట్ చేసిన మా టెక్నికల్ టీంకు థాంక్స్ అన్నారు.

శ్రీరామ్ ఆదిత్య మాట్లాడుతూ, శివ, నితిన్ చక్కగా నటించారు. ట్రైలర్ చూశా. నాకు చాలా నచ్చింది. అందరూ ఇంటెన్స్‌గా నటించారు. విశ్వప్రసాద్ ఈ ప్రాజెక్ట్ టేకప్ చేశారు. వర్షం పడితే వచ్చే మట్టివాసనలా ఈ సినిమా అనిపిస్తుంది. అందరూ ఈ సినిమా ఖచ్చితంగా చూడండని అన్నారు.

వీజే సన్నీ మాట్లాడుతూ, ట్రైలర్ చూశాను. చాలా బాగా నచ్చింది. కొత్త వాళ్లు చేసిన ఈ ప్రయోగాన్ని అందరూ ఆదరించాలి. ఇలాటి చిత్రాలను ఆడియెన్స్ ఆదరించినప్పుడే ఇంకా కొత్త ప్రయోగాలు చేసేందుకు అందరూ ముందుకు వస్తుంటారు. టీజీ విశ్వప్రసాద్ లాంటి వారు ఇలాంటి ఓ డిఫరెంట్ మూవీని ఎంచుకుని,సాయం చేయడం ఆనందంగా వుంది అన్నారు. శివకుమార్ రామ చంద్రవరపు మాట్లాడుతూ, నాకు ఇంత మంచి అవకాశం ఇచ్చిన దర్శక, నిర్మాతలకు థాంక్స్. సినిమా చాలా బాగా వచ్చింది. అన్నీ పరిస్థితులు అనూకూలిస్తే.. నేషనల్ అవార్డు కూడా వస్తుంది. మొదట్లో చిన్న చిత్రంగా స్టార్ట్ అయింది. పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ టీజీ విశ్వప్రసాద్ రాకతో రూపురేఖలు మారిపోయాయి అన్నారు.

నితిన్ ప్రసన్న మాట్లాడుతూ, మేం మా దర్శకుడు రిషిని నమ్మి ఈ ప్రాజెక్ట్‌ని చేశాం. ఈ మూవీ చిన్నగా స్టార్ట్ అయింది. ఏ రోజు జరిగిన షూట్‌ను ఆరోజు ఎడిట్ చేసి మాకు చూపించేవాడు. ఆయన చాలా టాలెంటెడ్ అన్నారు. నిర్మాత డా. సింధురెడ్డి మాట్లాడుతూ,మా సినిమాను ప్రెజెంట్ చేస్తున్న విశ్వప్రసాద్‌కి థాంక్స్ రిషికి మంచి టాలెంట్ ఉంది. శివ చక్కగా నటించాడు. ఈ చిత్రం చాలా మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈమూవీ కంటెంట్‌నచ్చి విశ్వ ప్రసాద్ గారు ముందుకు వచ్చారు. మాకు పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ హెల్ప్ దొరికింది. అన్నారు.

# 'జాత్' ఫస్ట్‌లుక్ పోస్టర్ విడుదల



**బాలీవుడ్ స్టార్** సన్నీ డియోల్ యాక్షన్ హీరోగా నాలుగు దశాబ్దాల తన సక్సెస్ ఫుల్ కెరీర్‌లో 100 మైల్ స్టోన్ మూవీకి చేరువయ్యారు. రీసెంట్ బ్లాక్ బస్టర్ గదర్ 2తో అలరించిన సన్నీడియోల్, ఇంటెన్స్ యాక్షన్ ఎంటర్‌టైనర్స్‌తో అలరించే మాస్ డైరెక్టర్ గోపీచంద్ మలినేనితో చేతులు కలిపారు. ఈ కొలాబరేషన్ దేశవ్యాప్తంగా ప్రేక్షకులను అలరించే గ్రేట్ సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ అందించబోతోంది. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాతలు వీన్‌యెర్నేని, వై రవిశంకర్, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మాత టి.జి విశ్వప్రసాద్‌తో కలిసి నిర్మిస్తున్న ఈ ప్రాజెక్ట్‌కి 'జాత్' అనే పవర్‌ఫుల్ టైటిల్ ఖరారు చేశారు. సన్నీడియోల్ పుట్టిన రోజు సందర్భంగా మేకర్స్ ఈ సినిమా ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఫస్ట్‌లుక్ పోస్టర్ సన్నిడియోల్ తన శరీరమంతా బ్లడ్ మార్క్స్‌తో మ్యాసీవ్ ఫ్యాన్‌ని పట్టుకుని ఉన్న పోస్టర్ హై -ఆక్టేన్ డ్రామా, లార్జర్ -దేన్ -లైఫ్ -యాక్షన్ సీక్వెన్స్‌లని సూచిస్తుంది. 'జాత్' చిత్రంలో రణదీప్ హుడా, వినీత్ కుమార్ సింగ్, సయామి ఖేర్,రెజీనా కసాండ్రా కీలకపాత్రలలో నటిస్తున్నారు. ఈ సినిమాకి టాప్ నాచ్ టెక్నీషియన్స్ పనిచేస్తున్నారు. సెన్సేషనల్ కంపోజర్ థమన్ ఎస్ మ్యూజిక్ అందిస్తున్నారు. రిషి, పంజాబీ సినిమాటోగ్రఫీని నిర్వహిస్తుండగా, నవీన్ నూలి ఎడిటర్, అవినాష్ కొల్లా ప్రొడక్షన్ డిజైనర్. యాక్షన్‌కొరియోగ్రాఫర్లు పీటర్ హెయిన్, అన్ల్ అరసు, రామ్ లక్ష్మణ్ వెంకట్ బ్రెత్ టేకింగ్ స్టంట్స్, యాక్షన్ సీక్వెన్స్‌లను అందిస్తున్నారు. ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం హైదరాబాద్‌లో జరుగుతోంది 4:05 గంటలకు సినిమామోషన్ పోస్టర్‌ను విడుదలైంది.

నటీనటులు: సన్నీడియోల్, రణదీప్ హుడా, వినీత్ కుమార్‌సింగ్, సయామి ఖేర్, రెజీనా కసాండ్రా.

సాంకేతిక సిబ్బంది : రచన, దర్శకత్వం : గోపీచంద్ మలినేని, నిర్మాతలు : నవీన్‌యెర్నేని, వై. రవిశంకర్, టిజి విశ్వప్రసాద్, బ్యానర్లు, మైత్రీ మూవీ మేకర్స్, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ




## 'పొట్టేల్'లో చేసిన పటేల్ క్యారెక్టర్ టెర్రిఫిక్‌గా వచ్చింది: యాక్టర్ అజయ్



**యువచంద్ర కృష్ణ,** అనన్య నాగళ్ల లీడ్ రోల్స్‌లో సాహిత్ మోత్ఖూరి డైరెక్ట్ చేస్తున్న రూరల్ యాక్షన్ డ్రామా 'పొట్టేల్'. ఈ చిత్రంలో అజయ్ పవర్‌ఫుల్ రోల్ పోషిస్తున్నారు. నిసా ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై నిశాంక్ రెడ్డి కుడితి, ప్రజ్ఞ సన్నిధి క్రియేషన్స్ సురేష్‌కుమార్ సడిగే ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సినిమా ప్రమోషనల్ కంటెంట్‌కు స్ట్రాంగ్ బజ్ క్రియేట్ చేశాయి. శేఖర్ చంద్ర అందించిన సాంగ్స్ చార్ట్ బస్టర్ హిట్ అయ్యాయి. 'పొట్టేల్' అక్టోబరు 25న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. ఈ సందర్భంగా యాక్టర్ అజయ్ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాల్ని పంచుకున్నారు.

**'పొట్టేల్' జర్నీ ఎలా స్టార్ట్ అయింది?**

సాహిత్ కథ చెప్పాడు. మొదట నేను చాలా క్యాజువల్‌గా విన్నాను. ఒక రెండు గంటల నేరేషన్ తర్వాత ఈ సినిమాలో క్యారెక్టర్ డెఫినెట్‌గా చేయాలనిపించింది. నా క్యారెక్టర్‌ని చాలా బాగా చేయాలి, లేకపోతే సినిమా పాడైపోతుందనే ఫీలింగ్‌ని కలిగించగలిగారు. కథని ఎంత అద్భుతంగా చెప్పాడో సినిమాని కూడా అంత అద్భుతంగా తెరకెక్కించాడు.

**ఇందులో మిమ్మల్ని బాగా ఎక్సైట్ చేసిన ఎలిమెంట్ ఏంటి?**

కథ చాలా నచ్చింది. అదే నన్ను ఈ సినిమా చేయడానికి ఎక్సైట్ చేసింది. తర్వాత నా క్యారెక్టర్ నచ్చింది. నాదే కాదు. యువ, అనన్య వీళ్ల క్యారెక్టర్ అన్నీ చాలా అద్భుతంగా కుదిరాయి.

**విక్రమార్కుడిలో టిట్ల క్యారెక్టర్ తర్వాత పటేల్ క్యారెక్టర్ నచ్చిందని చెప్పడానికి కారణం?**

విక్రమార్కుడు తర్వాత అంతా టెర్రిఫిక్ విలన్ వేషాలు తక్కువే వచ్చి ఉంటాయి. అవి కూడా చాలా వరకు రాజమౌళి సినిమాలోను ఉన్నాయి. టిట్ల లాంటి క్యారెక్టర్స్ రెగ్యులర్‌గా రావు. ఈ సినిమాలో చేస్తున్న పటేల్ క్యారెక్టర్స్‌లో చాలా షెడ్స్ వున్నాయి. అందుకే చాలా రోజుల తర్వాత నాకు నచ్చిన రోల్ దొరికిందని చెప్పాను. యాక్టర్‌గా హ్యాపీనెస్ ఇచ్చిన రోల్ ఇది.

**ఈ సినిమాలో మూఢనమ్మకాల గురించి ఉంటుందా?**

మూఢనమ్మకాలు, మూఢనమ్మకాల్ని అడ్డం పెట్టుకుని బతికే మనుషుల గురించి, మొండితనం గ్రామదేవతల గురించి.. ఇలా మల్టీ లేయర్స్‌లో ఈ సినిమా వుంటుంది.

**ఈ సినిమాకి ఇండస్ట్రీ నుంచి వచ్చిన బెస్ట్ కాంప్లిమెంట్ ఏంటి?**

కొరటాల శివకి నా వెల్ విషర్‌గా ఈ సినిమా చూపించాను. దేవర పనుల్లో బిజీగా వుండి కూడా ఆయన వచ్చి ఈ సినిమా చూశారు. ఆయనకీ చాలా నచ్చింది. సందీప్ రెడ్డి వంగా చూశారు. ఆయనీ నచ్చింది. కమర్షియల్ సక్సెస్ తో పాటు అవార్డ్స్ కూడా ఈ సినిమాకు వస్తాయిని డైరెక్టర్‌తో ఆయన చెప్పారు.

# 'ది షార్ట్ కట్' ట్రైలర్ రిలీజ్



**డిఎల్ ఎంటర్టైన్మెంట్** పతాకంపై ఆట సందీప్ హీరో శగ్నశ్రీ హీరోయిన్‌గా రామకృష్ణ కంచి దర్శకత్వంలో తెరకెక్కిన ది షార్ట్‌కట్ సినిమా ట్రైలర్ రిలీజ్ కార్యక్రమం హైదరాబాద్‌లోని ప్రసాద్ ల్యాబ్‌లో ఘనంగా జరిగింది. ప్రముఖ కొరియోగ్రాఫర్ శేఖర్ మాస్టర్ ఈ సినిమా ట్రైలర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా శేఖర్ మాస్టర్ మాట్లాడుతూ ఆట సందీప్ హీరోగా ఎదగడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. అయితే హరోగా ఎంత ఎత్తుకు ఎదిగినా కొరియోగ్రాఫీని మాత్రం విస్మరించవద్దని చెప్పారు. ది షార్ట్‌కట్ సినిమాలో ఉన్న డైలాగులు కొన్ని సినిమా వాళ్ల జీవితాలకు అతి దగ్గరగా ఉన్నాయని అన్నారు. దర్శకుడు రామృష్ణ సినిమాను చాలా బాగా తీశారని, ఈ సినిమా తప్పకుండా హిట్ అవుతందని శేఖర్ మాస్టర్ అన్నారు. దర్శకుడు రామకృష్ణ సినిమాను చాలా బాగా తీశారని, ఈ సినిమా తప్పకుండా హిట్ అవుతుందని శేఖర్‌మాస్టర్ అన్నారు. దర్శకుడు రామకృష్ణ కంచి మాట్లాడుతూ హైదరాబాద్ లాంటి మెట్రోపాలిటన్ సిటీలో రోజు రోజుకు పెరుగుతున్న డ్రగ్ కల్చర్‌పై సినిమా తీశారని అన్నారు. డ్రగ్స్ వల్ల సమాజానికి ఎంత ప్రమాదం అనే అంశాన్ని చెబుతూనే డ్రగ్స్ నివారణ కోసం ఏం చేయాలనే విషయాన్ని కూడా సినిమాలో చెబుతున్నామని అన్నారు. హీరో ఆట సందీప్‌కు కథ చెప్పగానే ఒప్పుకున్నందుకు థాంక్స్ చెప్పారు. హీరో ఆట సందీప్ మాట్లాడుతూ కథ బాగా నచ్చింది. అని అన్నారు. కామెడీతోపాటు యాక్షన్ నేపథ్యంలో సాగే సినిమా అని అన్నారు. ఈ సినిమాలో రీ రికార్డింగ్‌కు ఎంతో ప్రాధాన్యత ఉంటుంది అన్నారు. సినిమా ఇండస్ట్రీలో డైరెక్టర్ అవుదామని ప్రయత్నిస్తున్న యువకుడి జీవితం ఎలా మారింది అనేది సినిమా అని చెప్పారు. హీరోయిన్ శగ్నశ్రీ మాట్లాడుతూ తను చాలా మంచి పాత్ర పోషించానని అన్నారు. ఈ సినిమాలో నటించే అవకాశం ఇచ్చి దర్శకుడు రామకృష్ణకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో సినిమాకు పనిచేసిన సాంకేతిక నిపుణులు పాల్గొన్నారు.

# 'లవ్ రెడ్డి' సక్సెస్ మీట్



**గీతాన్స్ ప్రొడక్షన్స్,** సెహెరి స్టూడియో, ఎమ్జీఆర్ ఫిలిమ్స్ బ్యానర్స్ సంయుక్తంగా నిర్మించిన చిత్రం 'లవ్‌రెడ్డి' అంజన్ రామచంద్ర, శ్రావణి రెడ్డి హీరో హీరోయిన్లుగా నటించారు. కొన్ని వాస్తవ సంఘటనల ఆధారంగా స్వచ్ఛమైన ప్రేమకథగా నూతన దర్శకుడు స్మరన్‌రెడ్డి ఈ చిత్రాన్ని రూపొందించారు. ప్రొడ్యూసర్స్ సునంద బి. రెడ్డి, హేమలత రెడ్డి, రవీందర్ జి. మదన్‌గోపాల్ రెడ్డి, నాగరాజ్ బీరప్ప, ప్రభంజన్ రెడ్డి, నవీన్ రెడ్డి 'లవ్‌రెడ్డి' చిత్రాన్ని నిర్మించారు. మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూటర్స్ ద్వారా 'లవ్‌రెడ్డి' సినిమా (18వ తేదీ) గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు వచ్చి ప్రేక్షకుల నుంచి సూపర్ హిట్ టాక్ తెచ్చుకుంది. ఈ నేపథ్యంలో మూవీ సక్సెస్‌మీట్‌ను హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్స్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రొడ్యూసర్ మదన్‌గోపాల్ రెడ్డి మాట్లాడుతూ, 'లవ్‌రెడ్డి ' సినిమా చూస్తున్న ప్రేక్షకులు ఎమోసనల్ అవుతున్నారు. లవ్‌రెడ్డి సినిమాతో మా హీరోకు, హీరోయిన్‌కు,డైరెక్టర్‌కు పేరొచ్చింది. నిర్మాతగా ఆ సంతృప్తి చాలు. 'లవ్‌రెడ్డి' లాంటి మంచి చిత్రానికి మరింతగా మీ ఆదరణ చూపిస్తారని కోరుకుంటున్నామని అన్నారు. డైరెక్టర్ స్మరణ్‌మాట్లాడుతూ, మా 'లవ్‌రెడ్డి' సినిమాకి అమేజింగ్ రెస్పాన్స్ వస్తోంది. ప్రేక్షకులు థియేటర్‌లో చూడాలని మేమంతా కోరుకుంటున్నామని అన్నారు. హీరోయిన్ శ్రావణి మాట్లాడుతూ, 'లవ్‌రెడ్డి' సినిమా ప్రేక్షకుల నుంచి మంచి రెస్పాన్స్ తెచ్చుకుంటోంది. ఎంతటి రాతి గుండెలైన కరిగించేలా క్లైమాక్స్ ఉందని మూవీ చూసిన వారు చెబుతున్నారు అన్నారు. హీరో అంజన్ రామచంద్ర మాట్లాడుతూ, మా మూవీకి ఆడియెన్స్‌నుంచే కాకుండా ప్రెస్ నంచి కూడా మంచి రివ్యూస్ వచ్చాయి. చూసిన వాళ్లంతా బాగుందని అంటున్నారు. తెలుగు ఆడియెన్స్ ఎప్పుడూ మంచి సినిమాను ఆదరించడంలో ఫెయిల్ కాలేదు. వాళ్ల ఫెయిల్‌చేయొద్దనే ఈ ప్రెస్‌మీట్ పెట్టామన్నారు.

# తడి జుట్టుతో నిద్రపోతే !




కొందరు రాత్రి పూట తలస్నానం చేసి, జుట్టు తడిగా ఉండగానే నిద్రపోతుంటారు. అయితే దీనివల్ల సౌందర్యపరంగా పలు సమస్యలు తప్పవంటున్నారు నిపుణులు. ఇలా జరగక్కూడదంటే కొన్ని జాగ్రత్తలు తీసుకోవడం ముఖ్యమంటున్నారు.

★ వీలు కుదుర్చుకొని ఉదయాన్నే తలస్నానం చేయడం మంచిది. తద్వారా రాత్రి పడుకునే సమయానికి కేశాలు సహజసిద్ధంగా ఆరిపోతాయి. కాబట్టి హెయిర్ డ్రయర్స్ ఉపయోగించే అవసరం ఉండదు. తద్వారా జుట్టు డ్యామేజ్ కాకుండానూ కాపాడుకోవచ్చు.

★. తలస్నానం చేశాక కాటన్ టీ-షర్ట్ లేదంటే కాటన్ టవల్‌తో జుట్టును పొడిగా తుడుచుకోవాలి. కాటన్ వస్త్రం వెంట్రుకల్లోని తేమను సులభంగా పీల్చేసుకుటుంది తద్వారా జుట్టు త్వరగా ఆరిపోతుంది.

★ వెంట్రుకలు దృఢత్వాన్ని కోల్పోకూడదంటే తలస్నానం చేశాక కండిషనర్ రాసుకోవడం మర్చిపోవద్దు.

★ ఒక వేళ తప్పనిసరి పరిస్థితుల్లో పడుకునే ముందే తలస్నానం చేయాల్సి వస్తే సిల్క్ దిండు కవర్‌ను ఉపయోగించమంటున్నారు నిపుణులు. తద్వారా దిండుకు, వెంట్రుకలకు మధ్య రాపిడి తక్కువగా జరిగి జుట్టు డ్యామేజ్ కాకుండా కొంతవరకు రక్షించుకోవచ్చంటున్నారు.



★. రాత్రుళ్లు జుట్టు ఆరబెట్టుకునే సమయం లేని వారు తక్కువ వేడితో బ్లో-డ్రయర్స్ ఉపయోగించి వెంట్రుకల్ని ఆరబెట్టుకుంటే జుట్టు మరీ ఎక్కువగా డ్యామేజ్ కాకుండా జాగ్రత్తపడచ్చంటున్నారు.

★ తడి జుట్టుకు కొబ్బరి నూనె రక్షణ కవచంలా పనిచేస్తుందని కొన్ని అధ్యయనాల్లో రుజువైంది. అందుకే తప్పని పరిస్థితుల్లో తడి జుట్టుతోనే నిద్రపోవాలనుకునే వారు కొన్ని చుక్కల కొబ్బరి నూనెను జుట్టు చివర్లకు రాసుకుంటే సరి.

★ దిండు కవర్లను ఎపనపటికప్పుడు మారనచడం వల్ల కూడా వాటిపై చేరిన బ్యాక్టీరియా, ఫంగస్‌ల నుంచి కుదుళ్లను, ముఖ చర్మాన్ని కాపాడుకోవచ్చు.

# దేశంలోనే పొడవైన బాస్కెట్‌బాల్ క్రీడాకారిణి

గోల్ కోసం ప్రత్యర్థులు తీవ్రంగా ప్రయత్నిస్తుంటే, విజయం ఎవరికి దక్కుతుందనే ఉత్కంఠ అందరిలో నిండిపోయింది. అంతలో పూనమ్ చతుర్వేది రావడం, ప్రత్యుర్థుల దగ్గర నుంచి బంతిని చేజిక్కించుకుని సునాయసంగా నెట్‌లో వేయడం క్షణాల్లో జరిగింది. దాంతో ఆమె జట్టు విజేతగా నిలిచింది. ఎవరికీ సామాన్యంగా సాధ్యంకాని గోల్‌ను పూనమ్ తేలికగా చేయడానికి కారణం ఆమె పొడవే. ఏడు అడుగుల ఎత్తుతో దేశంలోనే అత్యంత పొడవైన బాస్కెట్‌బాల్ క్రీడాకారిణిగా గుర్తింపు ఉందీమెకు. ఇదే ఆమెను ఇండియన్‌విమెన్స్ బాస్కెట్‌బాల్ జట్టులో స్థానం సంపాదించేలా చేసింది. మెదడులో కణితి బాధించినా, దాన్నుంచి కోలుకొని, ఆటలో తనను తాను నిరూపించుకుంటున్న పూనమ్ స్ఫూర్తి తెలుసుకుందాం..



కాన్పూర్‌లోని మారుమూల ప్రాంతానికి చెందిన కుటుంబం పూనమ్‌ది. పుట్టుకతోనే పై పెదవి చీలినట్లు ఉండేది కాదు. దీంతో స్కూల్‌లో తోటి పిల్లలు హేళన చేసేవారు. అయినా చదువుతోపాటు క్రీడల్లోనూ ఉత్సాహంగా పాల్గొనేదీమె. స్కూల్‌లో చదువుతున్నప్పుడు 6.3 అడుగులున్న ఈమెను బంధువు ఒకాయన చూసి బాస్కెట్‌బాల్‌లో శిక్షణ ఇప్పిస్తే రాణిస్తుందని చెప్పాడు. ఆ సలహా మేరకు ఈమెను ఛత్తీస్‌గఢ్‌లో బాస్కెట్‌బాల్ కోచ్ రాజేష్ పాటిల్ వద్ద చేర్పించారు. అతి తక్కువ కాలంలోనే ఈమె ఆటలో నైపుణ్యాలనుగుర్తించిన కోచ్ స్థానిక పోటీలకు పంపడం మొదలు పెట్టారు. గోల్స్ సునాయసంగా వేసే ఈమె ఆట తీరుకు క్రమేపీ అవకాశాలు పెరుగుతున్న సమయంలో 2013లో తీవ్ర అనారోగ్యానికి గురైంది. వైద్యపరీక్షల్లో మెదడులో కణితి ఉన్నట్లు తేలింది. సర్జరీ చేయక పోతే ప్రాణానికే ముప్పు అన్నారు. రెండు శస్త్ర చికిత్సలు నిర్వహించడంతో ఆటకు తాత్కాలికంగా విరామమివ్వాల్సి వచ్చింది.

**ఇబ్బందులతోనే..** అయిదేళ్లపాటు ఈ వ్యాధితో పోరాడి పూనమ్ చివరకు గెలిచింది. 2019 ఆరోగ్యవంతురాలిగా తిరిగి క్రీడామైదానంలోకి అడుగుపెట్టింది. పొడవు కారణంగా అందరిలా ఉండలేం.ప్రతిచోట ఏదో ఒక ఇబ్బంది ఎదురవుతుంది. కారులో కూర్చున్నప్పుడు గదిలోకి వెళ్లేటప్పుడు, షూలు కొనేటప్పుడు ఇలా ప్రతి సందర్భంలోనూ సమస్యలొస్తాయి. వీటిని దాటి ఆటలో



నైపుణ్యాలను పెంచుకోవడానికి కృషి చేశా. నాఎత్తు ఇప్పుడు ఏడడుగులు. ఈ ఎత్తును లోపంగా చూడకుండా, దాన్ని ఆటలో ఉపయోగించడమెలాగో నేర్చుకున్నా. జీవితంలో సమతుల్యత, పనితీరు, ఫిట్‌నెస్ ప్రాముఖ్యతవంటి వాటిపై అవగాహన పెంచు కున్నాను. టీమ్ అందిస్తున్న సహకారం, ప్రోత్సాహంతో జట్టు గెలుపు కోసం పాటుపడుతున్నా. ఇండియన్ విమెన్స్ బాస్కెట్‌బాల్ జట్టులో స్థానాన్నీ సంపాదించడంలో నావంతు సహకారం అందించా. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలనే లక్ష్యంతో ఉన్నానని చెబుతోంది గేమ్ చేంజర్.

# చర్మం మృదువుగా..

బొగ్గు పొడితో (యాక్టివేటెడ్ చార్‌కోల్) తయారుచేసిన కొన్ని పూతలు చర్మాన్ని తాజాగాఉంచుతా యంటున్నారు నిపుణులు.

★ కాలమేదైనా కొంతమందిని జిడ్డు చర్మం ఇబ్బంది



పెడుతుంటుంది. ఇలాంటి వారు యాక్టివేటెడ్ చార్‌కోల్‌లో తయారుచేసిన మాస్క్ క్లెన్సర్‌ని వాడితే అతిగా విడుదలయ్యే నూనెలు మారుతుంది. అలాగే ఈ మాస్క్ క్లెన్సర్ చర్మం సహజ నూనెల్ని కోల్పోకుండా చేస్తుంది.

★ వాతావరణంలో ఉండే దుమ్మూ-ధూళి చర్మంపై చేరడం వల్ల స్వేద రంధ్రాలు మూసుకుపోయే అవకాశం ఉంటుంది. ఈ క్రమంలో కొద్దిగా బొగ్గుపొడి కలిసిన ఫేస్ మాస్క్ ఉపయోగిస్తే అది మృతకణాలను తొలగిస్తుంది.మురికి బయటకు వచ్చేలా చేస్తుంది. ★ అయితే ఈ మాస్కులు వాడేవిషయంలో వ్యక్తిగత సౌందర్య నిపుణుల సలహా మేరకు చర్మతత్వాన్ని బట్టి ఎంచుకోవాల్సి ఉంటుంది.

# ఇంట్లోనే వర్కవుట్ చేయిస్తాయి !

బరువు తగ్గే క్రమంలో ఆహారానికి ఎంత ప్రాధాన్యమిస్తామో.. వ్యాయామాలకూ అంతే ప్రాధాన్యమిస్తా. అయితే ఇందుకోసం కొంతమందికి జిమ్‌కి వెళ్లే సమయం ఉండదు. మరికొందరు నలుగురిలో వ్యాయామాలు చేయడానికి ఇబ్బంది పడుతుంటారు. ఇలాంటి వారి కోసం వర్చువల్ ట్రైనర్స్ అందుబాటులో ఉన్నారు


అంటే.. వర్కవుట్ యాప్స్ ద్వారా సంబంధిత నిపుణుల సలహా మేరకు ఇంట్లోనే వ్యాయామాలు చేయడానికి ఇబ్బంది పడుతుంటారు. ఇలాంటి వారి కోసం వర్చువల్ ట్రైనర్స్ అందుబాటులో ఉన్నారు అంటే.

మర్కవుట్ యాప్స్ ద్వారా సంబంధిత నిపుణుల సలహా మేరకు ఇంట్లోనే వ్యాయామాలు చేయడమన్నమాట! 'హోమ్ వర్కవుట్' జిమ్ వర్కవుట్ ట్రాకర్.. వంటి వివిధ రకాల యాప్స్ మొబైల్‌లో డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. లేదంటే కొంతమంది ఫిట్‌నెస్ నిపుణులూ



ప్రత్యేకంగా యాప్స్ నక్రియేట్ చేసుకుంటారు. కొంత మొత్తం చెల్లిస్తే వాటిని డౌన్‌లోడ్ చేసుకొని వ్యాయామ చిట్కాలు పొందచ్చు. అయితే ఇక్కడ మనం చేసే వ్యాయామాల్ని బట్టి ఆయా జిమ్ పరికరాల్ని కొనుక్కోవడం మంచిది. ఇక కొంతమంది యూట్యూబ్ వీడియోలు చూస్తూ వర్కవుట్లు చేస్తుంటారు. కానీ కొన్ని రకాల వ్యాయామాల్ని నిపుణుల పర్యవేక్షణలోనే చేయాల్సి ఉంటుంది. కాబట్టి కొత్తగా వ్యాయామాలు ప్రారంభించే వారైనా లేదంటే అప్పటికే అలవాటున్న వారైనా.. సంబంధిత యాప్స్ డౌన్‌లోడ్ చేసుకొని లైవ్ సెషన్స్ ద్వారా ఎక్సర్‌సైజ్ మొదలు పెట్టడం సురక్షితం.

# యాపిల్ చిత్రాలు







మనలో కాసింత కళాహృదయం ఉండాలే గానీ.. కాగితాలు, కాన్వాస్ మీద బొమ్మలేయడమే కాదు..దేన్నయినా అందంగా తయారుచేయొచ్చు. ఎర్రెర్రని యాపిల్‌పండు భలే ఉంటుంది కదూ ! ఆ అందానికి చిత్రిక పట్టి.. ఎన్నో చిత్రాలు చేశారు. మనమూ ప్రయత్నిద్దామా !
















# నాణ్యత పసికట్టేస్తుంది..

వర్షాకాలంలో.. ఆకుకూరలు, కాయగూరలు, చేపలు, మాంసాహారంపై బ్యాక్టీరియా ఎక్కువగా వృద్ధి చెందుతూ ఉంటుంది. అందుకే ఫ్రిజ్‌లోంచి తీసిన వెంటనే లేదా బజారు నుంచి తెచ్చిన వెంటనే వండేయడానికి సిద్ధపడిపోకుండా కాస్త వాటి నాణ్యతను



ఆరాతీయండి. అదెలా అంటారా? ఇందుకోసం డిజిటల్ ఫుడ్ టెస్టర్లు మార్కెట్లో అందుబాటులో ఉన్నాయి. మాంసం, పండ్లు, కాయగూరలని ఈ టెస్టర్‌తో గుచ్చి చూస్తే చాలు. ఇందులో మెతాదుకు మించి క్రిమిసంహారాల వాడకం ఉంటే ఆ విషయాన్ని తెరపై చూపిస్తుంది. అలాగే నీళ్ల పరిశుభ్రతనూ చిటికెలో చెప్పేస్తుంది. ఇవేకాదు బ్యాక్టీరియా వంటివి ఉంటే వాటినీ పసికట్టేస్తుంది.

# ఉన్నా కనిపించవు..

ఆధ్యాత్మికం

భూమి ప్రయాణించడం, వాతావరణమంతా ఆక్రమించుకున్న గాలి ప్రసరించడం లాంటివేవీ మన కళ్ళకు కనిపించవు. వాటిని మనం చూడనంత మాత్రాన అవి లేవని కాదు కదా! అలాంటివి అసంఖ్యాకంగా ఉన్నాయి. ఆధునిక సాంకేతికత వెలికి తీసినెన్నో ఆవిష్కరణలు లఅనాదిగా సృష్టిలో ఉన్నవే. వాటిని కనుక్కోటానికే శతాబ్దాల సమయం పట్టింది. ఆత్మ, పరమాత్మల విషయమూ అంతే.ఒక ప్రాణి గతించిన తర్వాత జరిగే పయనం కూడా మన చుట్టూనే అల్లుకొని ఉంటుందం టారు.కానీ మనకు అంతు పట్టదు. మనం సంసార సాగరాన్ని దాటడానికి ఎంత ప్రయత్ని స్తామో ఆత్మను చైతన్య వంతం చేసుకోవడా నికి కూడా అంతే కృషి చేయాలి.



వయసులో కష్టపడి ఆర్జించిన ధనాన్ని పొదుపు చేస్తే.. వృద్ధాప్యంలో ఆదుకున్నట్లు మనం సాధించుకున్న ఆత్మ చైతన్య దీప్తి దేహ, జన్మ మార్పుల యానంలో అక్కరకు వస్తుందన్నది మహర్షుల ప్రబోధ.

# ఈ తరం అమ్మలు !

అమ్మాయిలు శారీరక, మానసిక ఆరోగ్యాల పట్ల అవగాహన ఉన్న వారు. ప్రెగ్నెన్సీ కారణంగా ఫిటినెస్ రొటీన్‌ను వదలాలనుకోరు. వైద్యుల సలహాతో ఈ సమయంలో చేయాల్సిన వర్కవుట్లను ప్రత్యేకించి రూపొందించుటారు. అలానే ఓ న్యూట్రిషనిస్టుని సంప్రదించి ప్రత్యేక డైట్ ప్రణాళిక కూడా వేసుకుంది. ఇప్పుడు ఓ బిడ్డకు జన్మనిచ్చింది. ఈ సమయంలోనూ ఆహార, వ్యాయామాలను నిపుణుల ద్వారా తెలుసుకుని పాటిస్తోంది. ఈ తరం

అమ్మలంతా సంపూర్ణ ఆరోగ్యానికి ప్రాధాన్యమిస్తున్నారు. నేల సారవంతంగా ఉంటేనే పంట ఏపుగా ఎదుగుతుంది. అలానే మనం ఆరోగ్యంగా ఉంటేనే పండంటి బిడ్డ పుడుతుంది. ఈ సూత్రంతోనే ఇప్పుడు ప్రినేటల్ ఫిట్‌నెస్‌కు ప్రాధాన్యం పెరిగింది. దాంతో కాబోయే తల్లులు యోగా, పిలాటీస్,స్ట్రెంత్ ట్రెనింగ్ లాంటి వాటిల్లో భాగస్వాములవుతున్నారు. అంతేకాదు, ఒకప్పుడు డెలివరీ తరవాత ఆరు నుంచి తొమ్మిది నెలల పాటు వ్యాయామం చేయకుండా వేచి చూసేవారు. ఇప్పుడు పోస్ట్ నేటల్ ఫిట్‌నెస్‌లో కూడా



అనేక మార్పులు వచ్చాయి. చాలామంది తల్లులు డయా స్టసిస్‌క్టి (ప్రసవం తరవాత కూడా పొట్ట లావుగా ఉండడం) సమస్య బారిన పడకుండా ఉండేందుకు వైద్యుల సూచన మేరకు వ్యాయామాలు సాధ్యమైనంత తొందరగా మొదలుపెడుతున్నారు. మంచం మీద కూర్చొని కూడా శరీరానికి ఎటువంటి హానీ లేకుండా తేలిగ్గా చేయగలిగేవి కావడం వల్ల సిజేరియన్ అయిన వాళ్లూ సౌకర్యంగా చేయొచ్చు. అంతేనా ఒకప్పుడు పత్యం పేరుతో చాలా రకాల ఆహారాలు తినేవారు కాదు. దాంతో పోషకాహార లోపం బారిన పడేవారు. ఇప్పుడు ఆ అపోహలకు చెక్‌పెట్టి సమతులాహారం తీసుకునే తల్లుల సంఖ్య పెరిగింది.

**మానసికంగానూ...** ఒకప్పుడు ఆరోగ్యమంటే చాలావరకూ శరీరానికి సంబంధించినదిగానే చూసేవారు. కానీ ప్రస్తుత పరిస్థితులు మారాయి. మానసిక ఆరోగ్యం పట్ల అవగాహన ఉంటోంది. దాంతో ఈ తరం అమ్మలు తాము ఎదుర్కొనే యాంగ్జయిటీ, డిప్రెషన్, పోస్ట్ పార్టమ్ బ్లూస్ లాంటి వాటిని గుర్తించగలుగుతున్నారు. అంత కాదు, ఇప్పుడు వైద్యులు కూడా ఎటువంటి మానసిక సమస్యలు లేనప్పటికీ థెరపీని ప్రెగ్నెన్సీ వెల్‌నెస్‌లో భాగంగా సూచిస్తున్నారు. థెరపీ వద్దనుకునే వాళ్లు ధ్యానం, బ్రీతింగ్ ఎక్సర్‌సైజ్ లాంటి సింపుల్ వ్యాయామలనూ ఎంచుకుంటున్నారు. మొత్తానికి ఈ తరం అమ్మలు సంపూర్ణ ఆరోగ్యంపై దృష్టి సారిస్తున్నారు.

# చేతి మీద పడుకోకుండా !

చాలా మంది మహిళలకు పక్కకు తిరిగి పడుకోవడం అలవాటు. చేతినే దిండుగా చేసుకుని పడుకోవడం సౌకర్యంగానూ భావిస్తుంటారు. అదీ కుదరకపోతే భర్త హ్యాండ్‌నే ఆసరాగా చేసుకుని నిద్రిస్తుంటారు. పిల్లలు అంతే! ఎంచక్కా అమ్మ పక్కన చేరి ఆ చేతి మీదేపడుకుంటారు. ఇంతవరకూ బాగానే ఉన్నా.. దీనివల్ల దీర్ఘకాలంలో చేయిపై ఒత్తిడి పడి నొప్పితో బాధపడే అవకాశమూ లేకపోలేదు. నిజమే అంటారా? ఆ బాదితుల్లో మీరూ ఉన్నారా? అయితే, ఇక మీకు ఆ చింత అక్కర్లేదు. ఎందుకంటే, చెయ్యిని పెట్టుకోవడానికి ప్రత్యేక ఏర్పాటుతో రూపొందించిన ఈ మెమరీఫోమ్ కడల్ పిల్లోలు



చేతిమీద ఏ మాత్రం భారం పడకుండా చేస్తాయి. హాయిగా నిద్రపుచ్చుతాయి. మీరూ ప్రయత్నించి చూడండి.

## జర్మనీతో సిరీస్‌కు భారత్ హాకీ

# టీం ఖరారు



**ఢిల్లీ:** సొంతగడ్డపై జర్మనీతో జరగబోయే రెండు మ్యాచ్‌ల ద్వైపాక్షిక సిరీస్‌కు భారత్ పురుషుల హాకీ జట్టు ఖరారైంది. ఈ నెల 23, 24 తేదీల్లో న్యూఢిల్లీలో జర్మనీతో ఈ మ్యాచ్‌లు జరగనున్నాయి. ఈ మేరకు 22 మందితో కూడిన భారత్ టీమ్‌ను ఆదివారం హాకీ ఇండియా ప్రకటించింది. భారత్ హాకీ టీమ్‌కు హర్మన్ ప్రీత్ సింగ్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. మిడ్ ఫీల్డర్ వివేక్ సాగర్ ప్రసాద్‌కు వైస్ కెప్టెన్‌గా బాధ్యతలు అప్పగించింది. అలాగే లైంగిక ఆరోపణలతో ఫిబ్రవరిలో జాతీయ జట్టుకు దూరమైన డిఫెండర్ వరుణ్ కుమార్ తిరిగి జట్టులోకి వచ్చాడు. లైంగిక ఆరోపణల కేసు నుండి బయటపడిన తర్వాతే వరుణ్ తిరిగి జట్టులోకి వచ్చాడని హాకీ ఇండియా వెల్లడించింది. అలాగే ఏషియన్ ఛాంపియన్స్ ట్రోఫీకి విశ్రాంతినిచ్చిన మన్‌దీప్ సింగ్ తిరిగి స్థానం సంపాదించాడు. అయితే మిడ్ ఫల్డర్ హార్ధిక్ సింగ్ గాయం కారణ:గా ఈ సిరీస్‌కు దూరమయ్యాడు. రాజిందర్ సింగ్, ఆదిత్య అర్జున్ తొలిసారిగా జాతీయ జట్టు నుండి పిలుపు అందుకున్నాడు. భారత్ హాకీ జట్టులో గోల్‌కీపర్స్‌గా క్రిషన్ బహదూర్ పాఠక్, సురాజ్, డిఫెండర్స్‌గా జర్మన్ ప్రీత్ సింగ్, అమిత్ రోహిదాస్, కెప్టెన్‌గా హర్మన్ ప్రీత్ సింగ్, వరుణ్ కుమార్, సంజయ్, సుమిత్, నీలం సంజీవ్, మిడ్‌ఫీల్డర్స్‌గా మన్‌ప్రీత్ సింగ్, వివేక్ సాగర్, విష్ణుకాంత్, నీలకంఠ, శంషేర్ సింగ్, మహ్మద్ రహీల్ మౌసీన్, రాజిందర్ సింగ్, ఫార్వార్డ్స్‌గా మన్‌దీప్ సింగ్, అభిషేక్, సుఖ్‌జీత్ సింగ్, ఆదిత్య అర్జున్, దిల్ ప్రీత్ షింగ్, శిలానంద లక్రా ఉన్నారు.

## జోహర్ కప్ హాకీ టోర్నీలో..

# జపాన్‌పై భారత్ ఘన విజయం



**ఢిల్లీ:** సుల్తాన్ జోహర్ కప్ హాకీ టోర్నమెంట్‌లో యువ భారత్ జట్టు ఘన విజయం సాధించింది. మలేషియాలో జరుగుతున్న ఈ హాకీ టోర్నమెంట్‌లో భారత్ 4-2తో జపాన్ చిత్తు చేసింది. హాకీ దిగ్గజం పీఆర్ శ్రీజేశ్ జాతీయ జూనియర్ జట్టు కోచ్‌గా బాధ్యతలు చేపట్టిన అనంతరం ఆడిన తొలి మ్యాచ్‌లో యంగ్ ఇండియా అదరగొట్టింది. భారత్ తరపున అమీర్ అలీ 12వ నిముషంలో, గుర్‌జోత్ సింగ్ 36వ నిముషంలో, ఆనంద్ సౌరభ్ 44వ నిముషంలో, అంకిత్ పాల్ 47వ నిముషంలో ఒక్కొక్కటి చొప్పున గోల్ చేశారు. జపాన్ తరపున సుబాస తనాకా 26వ నిముషంలో, రకుసై యమనకా 57వ నిముషంలో ఒక్కో గోల్ నమోదు చేశారు. ఒలింపిక్స్‌లో భరత్ జట్టు 2 కాంస్య పతకాలు సాధించడంలో కీలక పాత్ర పోషజంచి పారిస్ విశ్వక్రీడల తర్వాత కెరీర్‌కు వీడ్కోలు పలికిన గోల్ కీపర్ శ్రీజేష్ మార్గనిర్దేశనంలో కుర్రాళ్లు సత్తా చాటారు. తొలి క్వార్టర్‌లో జపాన్ రక్షణవలయాన్ని ఛేదించుకుంటూ ముందుకు వెళ్లిన అమీర్‌అలీ తొలిగోల్ అందించి జట్టుకు ఆధిక్యం అందించాడు. అంతర్జాతీయ స్థాయిలో సుదర్ఘ కాలంపాటు కొనసాగించాలంటే మ్యాచ్‌లో ఎక్కువశాతం ఫీల్డ్‌గోల్స్ కొట్టాలని పదేపదే చెప్పే శ్రీజేశ్ కోచ్‌గా తొలి మ్యాచ్‌లోనే కుర్రాలతో ఆ పని చేసి చూపించాడు. అయితే కాసేపటికే సుభాన తనకా గోల్ కొట్టడంతో జపాన్ స్కోరు సమం చేయగలిగింది. మూడో క్వార్టర్‌లో భారత్ రెండు గోల్స్ కొట్టి ఆధిక్యం కనబర్చగా, చివరి క్వార్టర్‌లో అంకిత్ పాల్ పెనాల్టీ కార్నర్‌ను గోల్‌గా మలిచి యంగ్ ఇండియా ఆధిక్యం మరింత పెంచగా, మరో మూడు నిముషాల్లో ఆట ముగుస్తుందనగా, జపాన్ ఓ గోల్ చేసింది.

# భారత్ చేతిలో పాక్ చిత్తు

## ఆసియా టి20లో శుభారంభం

**ఢిల్లీ:** ఎమర్జింగ్ కప్ ఆసియా టీ20 క్రికెట్ టోర్నమెంట్‌లో భారత్ ఎ జట్టు శుభారంభం చేసింది. ఒమన్ వేదికగా జరుగుతున్న ఈ టోర్నీలో దాయాది పాకిస్థాన్‌పై భారత్ విజయాన్ని అందుకుంది. గ్రూప్ బిలో భాగంగా జరిగిన ఈ పోరులో ఎ జట్టు 7 పరుగుల తేడాతో పాకిస్థాన్ షహీన్స్ జట్టును ఓడించింది. టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ ఎంచుకున్న భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 183 పరుగులు చేసింది. యువ భారత్ జట్టుకు సారధిగా వ్యవహరిస్తున్న హైదరాబాదీ క్రికెటర్ తిలక్ వర్మ 35 బంతుల్లో 44 పరుగులు, 2 ఫోర్లు, 2 సిక్సర్లతో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. ఓపెనర్లు అభిషేక్ శర్మ 22 బంతుల్లో 35 పరుగులు,5ఫోర్లు, 2సిక్స్‌లు,ప్రభ్‌సిమ్రాన్ సింగ్ 19 బంతుల్లో 36



పరుగులు, 3ఫోర్లు, 3సిక్సర్లతో రాణించారు. ఓపెనర్లు ఆకట్టుకోవడంతో పవర్‌ప్లే ముగిసే సరికి భారత్ జట్టు వికెట్ నష్టపోకుండా 68 పరుగులు చేసింది. ఆ తర్వాత నేహల్ వధేరా 25 పరుగులు, 2 ఫోర్లు, ఒక సిక్సర్‌తో ఫర్వాలేదనిపించాడు. పాకిస్థాన్ బౌలర్లలో సూఫియన్ ముఖీమ్ 2 వికెట్లు పడగొట్టాడు. అనంతరం లక్ష్య ఛేదనకు దిగిన పాకిస్థాన్ 20 ఓర్లులో 7 వికెట్లు నష్టానికి 176 పరుగులు చేసింది. అరాఫత్ మిన్హాస్ 29 బంతుల్లో 41 పరుగులు, 5 ఫోర్లు, ఒక సిక్సర్, యాసిర్ ఖాన్ 22 బంతుల్లో 33 పరుగులు, ఒక ఫోరు, 3 సిక్సర్లతో పోరాడినా ఫలితం లేకపోయింది. ఖాసిమ్ అక్రమ్ 27 పరుగులు, అబ్దుల్ సమద్ 25 పరుగులు, 2 ఫోర్లు, 2 సిక్సర్లతో మెరుపులు మెరిపించారు. విజయానికి చివరి రెండు ఓవర్లలో 24 పరుగులు అవసరమైన దశలో పాకిస్థాన్ జట్టు 16 పరుగులకే పరిమితమై పరాజయం వైపు నిలిచింది. భారత్ బౌలర్లలో అన్షుల్ కంబోజ్ 3 వికెట్లు పడగొట్టగా, రసిఖ్ సలామ్ 2 వికెట్లు, నిషాంత్ సలామ్ 2 వికెట్లు తీశారు. అన్షుల్‌కు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది.





# టీమిండియా ఘోర పరాజయం

## 1-0తో న్యూజిలాండ్ సూపర్ విక్టరీ

## భారత్‌లో 36 యేళ్ల తర్వాత గెలుపు

**ఢిల్లీ:** స్వంత గడ్డపై టెస్ట్ మ్యాచ్‌లో టీమిండియాను ఓడించి 36 ఏళ్ల తర్వాత న్యూజిలాండ్ చారిత్రాత్మక విజయాన్ని సాధించింది. స్వల్ప లక్ష్యాన్ని కూడా కాపాడుకోని భారత్ సంచలన విజయం సాధిస్తుందేమోనని ఆశించిన అభిమానులకు ఆఖరికి నిరాశే మిగిలింది. బెంగుళూరు వేదికగా ఆదివారం జరిగిన మ్యాచ్‌లో కేవలం 107 పరుగుల టార్గెట్‌ను 2 వికెట్లను మాత్రమే కోల్పోయి కివీస్ ఛేదించింది. ఓపెనర్లు టామ్ లేథమ్ ఒక్క పరుగు కూడా చేయకపోయినా, డేవన్ కాన్వే 17 పరుగులకే ఔటనప్పటికీ మరో వికెట్ పడనీయకుండా విల్ యంగ్ 45 పరుగులు, రచిన్ రవీంద్ర 39 పరుగులతో మూడో వికెట్‌కు హాఫ్ సెంచరీ భాగస్వామ్యాన్ని నిర్మించారు. భారత్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా 2 వికెట్లు పడగొట్టినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. మూడు టెస్టుల సిరీస్‌లో న్యూజిలాండ్ 1-0 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది.

అయితే చివరిసారిగా 1988లో భారత్‌లో న్యూజిలాండ్ టెస్టు మ్యాచ్‌లో విజయం సాధించడం గమనార్హం. ఈ ఏడాది ఇంగ్లండ్‌తో జరిగిన 5 టెస్టు సిరీస్‌లో తొలి మ్యాచ్‌ను టీమిండియా కోల్పోయింది. ఇక వర్షం కారణంగా మ్యాచ్ కాస్త ఆలస్యంగా ప్రారంభమైంది. దీంతో అంతకు ముందు మ్యాచ్‌లో 4 బంతులు వేసిన టీమిండియా బౌలర్ బుమ్రా, ఆ ఓవర్‌ను పూర్తి చేసేందుకు వచ్చాడు. అయితే బుమ్రా వేసిన రెండో బంతికే న్యూజిలాండ్ కెప్టెన్ టామ్ లేథమ్‌ను ఎల్బీగా పెవిలియన్‌కు చేర్చాడు. కానీ తొలి వికెట్ పడ్డాక విల్ యంగ్‌తో కలిసి డేవన్ కాన్వే ఇన్నింగ్స్‌ను ముందుకు తీసుకెళ్లాడు. అయినా మరోసారి బుమ్రా మాత్రం తన బౌలింగ్ స్కిల్స్‌తో కాన్వేను ఎల్బీ చేశాడు. ఆ టైమ్‌లో న్యూజిలాండ్ డీఆర్ఎస్ తీసుకున్నప్పటికీ ఉపయోగం లేకుండా పోయింది. చివరి రోజు మొదటల్లో పేస్‌కు అనుకూలంగా మారడ వల్ల బుమ్రా, సిరాజ్ అద్భుతంగానే బౌలింగ్ చేశారు. కానీ మ్యాచ్ జరిగే కొద్దీ కాస్త ఎండ రావడం వల్ల పిచ్ పరిస్థితుల్లోనూ మార్పులు చేకూరాయి. బుమ్రా కట్టుదిట్టంగా బంతులేసినప్పటికీ, సిరాజ్ మాత్రం వికెట్ తీయలేకపోయాడు. స్పిన్నర్లకూ పెద్దగా సహకారం కూడా లభించ లేదు. రచిన్, విల్ యంగ్ దూకుడుగా ఆడి జట్టును ముందుకు నడిపించారు. దీంతో భారత్ స్పిన్నర్లు కూడా ఏమీ చేయలేని పరిస్థితి నెలకొని ఓటమికి దారితీసింది. ఇక భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 46 పరుగులతో ఆలౌట్ కాగా, న్యూజిలాండ్ 402 పరుగులు చేసింది. రెండో ఇన్నింగ్స్‌లో భారత్ 462 పరుగులు చేసి ఆలౌట్ కాగా, న్యూజిలాండ్ 2 వికెట్ల నష్టానికి 110 పరుగులు చేసింది.

## సూపర్ లీగ్‌లో ముంబై

# తొలి విజయం

## గోవా ఫుట్‌బాల్ క్లబ్ ఓటమి

**ఢిల్లీ:** ఇండియన్ సూపర్ లీగ్ (ఐఎస్ఎల్)లో ముంబై సిటీ ఫుట్‌బాల్ క్లబ్ తొలి విజయం నమోదు చేసింది. మారగావ్‌లో జరిగిన పోరులో ముంబై జట్టు 2-1 తేడాతో గోవా ఫుట్‌బాల్ క్లబ్‌పై గెలుపొందింది. దీంతో గోవా ఫుట్‌బాల్ క్లబ్‌పై ముంబై సిటీ క్లబ్ వరుసగా 13వ విజయం నమోదు చేసినట్లయింది. ముంబై జట్టు తరపున నికోస్ కరెలిన్ 21వ నిముషంలో, యోల్ వ్యాన్ నిఫ్ 40వ నిముషంలో ఒక్కో గోల్ చేయగా, గోవా జట్టు తరపున అర్మాండో సాడికు 55వ నిముషంలో ఏకైక గోల్ సాధించాడు. తొలి అర్థభాగంలోనే 2 గోల్స్‌తో అదరగొట్టిన ముంబై సిటీ జట్టు ఆధిక్యంలోకి దూసుకెళ్లగా, గోవా జట్టు వెనుకబడి పోయింది. ద్వితీయార్థంలో పుంజుకునిపోరాడే ప్రయత్నం చేసినా ఒక గోల్‌తోనే సరిపెట్టుకుంది. తాజా సిజన్‌లో ముంబై సిటీ జట్టు ఇప్పటి వరకూ 4 మ్యాచ్‌లు ఆడగా, ఇదే తొలి విజయం, ఒక ఓటమి, 2 డ్రాలతో మొత్తంగా 5 పాయింట్లు ఖాతాలో వేసుకున్న ముంబై జట్టు పట్టికలో 7వ స్థానంలో నిలిచింది. మరోవైపు 5 మ్యాచ్‌లు ఆడిన గోవా ఫుట్‌బాల్ క్లబ్ ఒక విజయం, 2 పరాజయాలు, 2 డ్రాలతో 5 పాయింట్లతో ముంబై తర్వాతి స్థానంలో ఉంది, కాగా మరో మ్యాచ్‌లో మోహన్ బగాన్ సూపర్ జెయింట్ జట్టు 2-0తో ఈస్ట్ బెంగాల్ ఫుట్‌బాల్ క్లబ్‌పై విజయం సాధించింది, మోహన్ బగాన్ తరపున జెమీ మెక్‌లారెన్ 41వ నిముషంలో, దిమిత్రీ పెట్రాటోస్ 89వ నిముషంలో చెరో గోల్ చేశారు. ఈ విజయంతో మోహన్ బగాన్ జట్టు మూడో గెలుపు నమోదు చేసుకుని పాయింట్ల పట్టికలో 2వ స్థానానికి దూసుకెళ్లింది. మరోవైపు ఆడిన 5 మ్యాచ్‌ల్లోనూ ఓడిన ఈస్ట్ బెంగాల్ జట్టు పట్టిక అట్టడుగున ఉంది.

# వాణిజ్యం

# వచ్చే యేడాది జీతాలపై లేటెస్ట్ సర్వే..

**న్యూఢిల్లీ, అక్టోబరు 20:** ఏ సంస్థలో పనిచేసే ఉద్యోగిఅయిన యేడాదంతా కష్టపడి పనిచేస్తూనే కంపెనీ నుంచి తనకు ప్రోత్సాహం కావాలని కోరుకుంటాడు. దానిలో ప్రధానంగా యేటా ఇంక్రిమెంట్ ఇవ్వాలని ఆశిస్తాడు. అది కూడా తన కష్టానికి ప్రతిఫలంగా సంతృప్తి స్థాయిలో ఉండాలని కోరుకుంటాడు. తీరా సమయం వచ్చే సరికి ఆశించిన స్థాయిలో హైక్ పొందకపోతే ఉద్యోగుల్లో నిరాసక్తత ఆవరిస్తుంది. ఈ యేడాది అదే పరిస్థితి ఏర్పడింది. అనేక అనిశ్చిత పరిస్థితుల కారణంగా శాలరీ హైక్ 9.5 శాతంలోపే



వచ్చింది. వచ్చే యేడాది అంటే 2025లో కూడా అంతే స్థాయిలో సంస్థలు తమ ఉద్యోగులకు శాలరీ ఇంక్రిమెంట్ ఇచ్చే అవకాశం ఉందని ఒక రిపోర్టు స్పష్టం చేసింది. ఇది 2024లో చూసిన వాస్తవ శాలరీ హైక్‌కు అనుగుణంగానే ఉంది. 2025లో మన దేశంలో మీడియన్ జీతం 9.5శాతం పెరుగుతుందని నివేదిక అంచనా వేసింది. ఇది అంతకుముందు సంవత్సరంలో చూసిన 9.5శాతం పెరుగుదలకు సమానంగా ఉంది. అదే సమయంలో మిగిలిన దేశాల మార్కెట్లో పోలిస్తే మన వద్దే అధికంగా ఉంది. వియత్నాం7.6శాతం, ఇండోనేషియా6.5శాతం, ఫిలిప్పీన్స్ 5.6శాతం, చైనా 5శాతం, థాయ్‌లాండ్ 5శాతం జీతం పెంపు చేసే అవకాశం ఉంది. అంటే రాబోయే సంవత్సరంలో మన దేశంలో జీతం పెరుగుదల ఎక్కు వగా ఉన్నట్లు ఆ సంస్థ అంచనా వేసింది. మన దేశంలో ఏ సంవత్సరం ఎంత జీతం పెరుగుదలను చూసిందనే విషయాన్ని ఒకసారి పరిశీలిస్తే, 2021లో అంచనా 7శాతం ఉండగా, వాస్తవ జీతం పెరుగుదల 8.5శాతంగా ఉంది. 2022లో అంచనా పెరుగుదల 9.3శాతం కాగా, వాస్తవ పెరుగుదల 9.8శాతం, 2023లో అంచనా జీతం పెరుగుదల 9.8శాతం కాగా, వాస్తవ పెరుగుదల 10శాతం, 2024 లో అంచనా పెరుగుదల 9.8శాతం కాగా, వాస్తవ పెరుగుదల 9.5 శాతంగా ఉంది. వచ్చే యేడాది అంటే 2025 అంచనా పెరుగుదల 9.5శాతంగా సర్వే సంస్థ పేర్కొంది. మరి వాస్తవ పెరుగుదల ఎలా ఉంటుందో వేచి చూడాలి. సర్వే ఇచ్చిన నివేదిక వివిధ పరిశ్రమ రంగాల్లోని ఉద్యోగ గ్రేడ్ ల శ్రేణిని విశ్లేషించింది. తద్వారా జీతం పెరుగుదలను అంచనా వేసింది. 2025 అంచనాల ప్రకారం, వివిధ పరిశ్రమలలో జీతాల పెరుగుదల సాధారణ పరిశ్రమ సగటు 9.5శాతం కంటే ఎక్కువగా ఉంటుందని అంచనా. దానిలో ఫార్మాస్యూటికల్స్, తయారీ, బీమా, క్యాప్టివ్‌లు, ఎస్ఎస్ఒ సెక్టార్‌లు, రిటైల్ వంటి రంగాలు అనుభవంలోకి వస్తాయి. పరిశ్రమ సగటు కంటే జీతం పెరుగుతుంది. మరోవైపు సాఫ్ట్‌వేర్, బిజినెస్ సర్వీసెస్ రంగాల్లో మధ్యస్థం కంటే 9శాతం జీతం పెరుగుతుందని అంచనా వేసింది. వాస్తవానికి భారత్‌లోని కంపెనీలు వృద్ధిపై ఆశాజనకంగా ఉన్నప్పటికీ, వారు దానిని జాగ్రత్తగా బ్యాలెన్స్ చేస్తున్నారు. గ్రేట్ రిజిగ్రేషన్ అందరి మైండ్ ఉంది. దీంతో యజమానులు, ఉద్యోగులు ఇద్దరూ ఇప్పుడు స్థిరత్వాన్ని కోరుతున్నారని సర్వే పేర్కొంది.

# 2వేల మందికి 'ఇంటెల్' ఉద్వాసన

**వాషింగ్టన్, అక్టోబరు 20:** అమెరికాకు చెందిన టెక్ దిగ్గజ కంపెనీల్లో ఉద్యోగుల కోతలు కొనసాగుతూనే ఉన్నాయి. తాజాగా చిప్ తయారీదారు ఇంటెల్ మాస్ లేఆఫ్స్ ప్రకటించింది. దీని కింద అమెరికాలోని వివిధ ప్రాంతాల్లో పనిచేస్తున్న దాదాపు 2వేల మంది ఉద్యోగులను కంపెనీ ఇంటికి పంపించింది. వాస్తవానికి ఖర్చుల మదింపులో భాగంగానే ఈతొలగింపులు వచ్చాయని తెలుస్తోంది. ప్రాంతాల వారీగా పరిశీలిస్తే, లేఆఫ్స్ కారణంగా ఒరెగాన్‌లో దాదాపు 1,300 మంది ఉద్యోగులు, అరిజోనాలో 385 మంది ఉద్యోగులు, కాలిఫోర్నియాలో 219మంది ఉద్యోగులతో పాటు టెక్సాస్‌లో మరో 251 ఉద్యోగాల కోత ఉంటుందని నివేదికల ప్రకారం వెల్లడైంది. ఆగస్టుకు ముందు కంపెనీ ప్రకటించిన 15వేల తొలగింపుల్లో భాగంగా ప్రస్తుత తొలగింపులు వచ్చాయని ఇంటెల్ సిఇఒ పాట్ గెల్సింగర్ తెలిపారు. ఖర్చులను తగ్గించుకోవడానికి, చిప్-మేకింగ్ విభాగాన్ని పెంపొందించడానికి కొత్తదశలను వేస్తూ, ఇంటెల్ దాని చిప్-తయారీ, డిజైన్ కార్యకలాపాలను వేరు చేస్తుందని సెప్టెంబర్‌లో గెల్సింగర్ ప్రకటన చేశారు. ఈ విభజన కారణంగా అవి స్వతంత్రంగా ఫైనాన్సింగ్ పొందగలవని అన్నారు. కాంట్రాక్ట్ చిప్ మేకర్‌తో మరింత సాంస్కృతికంగా దానిని తీసుకురాగలదన్నారు. ఈ క్రమంలోనే కంపెనీ జర్మనీ, పోలాండ్ ఫ్యాక్టరీల్లో ప్రాజెక్టులను రెండేళ్ల పాటు నిలిపివేస్తోంది. డిమాండ్ తిరిగి పెరిగేంత వరకు మలేషియాలోని తయారీ యూనిట్ హోల్డ్‌లో ఉంచాలని నిర్ణయించింది. కంపెనీ 2025లో ప్రపంచవ్యాప్తంగా కొత్త ప్రాంతీయ ఎంగేజ్‌మెంట్ మోడళ్లను అమలు చేసేందుకు వీలుగా అనుభవజ్ఞుడైన దేవ్ గుజ్జీని బోర్డులోకి తీసుకొచ్చిన విషయం విదితమే. ఇదిలా



ఉండగా, అమెరికాకు చెందిన టెక్‌దిగ్గజం మెటా తన లేఆఫ్ స్పీడ్ కొనసాగిస్తూనే ఉంది. 2022నుంచి వరుసగా ఐదవసారి టెక్‌దిగ్గజం తన తొలగింపులను కొనసాగిస్తోంది. అమెరికాలో ద్రవ్యోల్బణం కుదుటపడడంతో ఇటీవల ఫెడ్‌చర్యలు ప్రపంచవ్యాప్తంగా జాబ్‌మార్కెట్లలో కొత్త సంతోషాన్ని నింపాయి. ఈ క్రమంలో రిక్రూట్‌మెంట్‌లు కూడా భారీగా పెరిగిన విషయం విదితమే. తాజాగా వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్, రియాలిటీ ల్యాబ్‌లతో సహా వివిధ విభాగాలలో ఉద్యోగులను తొలగించడం మెటా ప్రారంభించింది.

# క్రెడిట్ కార్డుల నిబంధనల్లో మార్పులు

**న్యూఢిల్లీ, అక్టోబరు 20:** క్రెడిట్ కార్డుల వినియోగం నేడు విపరీతంగా పెరిగింది. ప్రతి ఒక్కరి దగ్గరా తప్పనిసరిగా కనిపిస్తున్నాయి. వివిధ బ్యాంకులు తమ ఖాతాదారులకు పోటీపడి మరీ వీటిని అందచేస్తున్నాయి. దీనిలో భాగంగా వివిధ ఆఫర్లు కూడా ప్రకటిస్తున్నాయి. అయితే ఇప్పుడు ఈ క్రెడిట్ కార్డుల్లో కొన్ని మార్పులు చేశాయి. ప్రైవేట్‌రంగ బ్యాంకు అయిన ఐసిఐసిఐ తన క్రెడిట్ కార్డుల నిబంధనలను మార్పు చేసింది. ఖాతాదారులకు వివిధ ప్రయోజనాలను తగ్గించింది. సవరించిన రేట్లు ఈ యేడాది నవంబర్ 15 నుంచి అమల్లోకి వస్తాయి. కొత్త నిబంధనల ప్రకారం, ప్రభుత్వ లావాదేవీలపై ఎలాంటి రివార్డులు ఉండవు. ఇంధనంపై సర్‌ఛార్జీ మినహాయింపును నెలకు రూ.ఒక లక్షలకు పరిమితం చేశారు. దీనికి మించితే సర్‌ఛార్జి వర్తించదు. అలాగే స్పాయాక్సెస్ కోసం అందించిన డ్రీమ్ ఫోక్స్ కార్డును ఆపివేశారు. నెలకు రూ.50 వేలకు మించి యుటిలిటీ లావాదేవీలు చేస్తే ఒక శాతం ఫీజు విధిస్తారు. రూ.10వేలఫ్యూయల్ ట్రాన్సాక్షన్ విలువ దాటినా ఇంతే చెల్లించాలి. ఎస్‌బిఐ తన కొన్ని క్రెడిట్ కార్డులకు లావాదేవీల రుసుములను పెంచింది. అన్నికార్డులపై ఫైనాన్స్ ఛార్జీలను 3.75 శాతానికి పెంచింది. కానీ ఇవి శౌర్, డిఫెన్స్‌కు వర్తించవు. ఈ నిబంధన నవంబర్ 1వ తేదీ నుంచి అమల్లోకి రానుంది. ప్రస్తుతం ఈ రేటు 3.50శాతంగా ఉంది. అలాగే యుటిలిటీ చెల్లింపులు రూ.50 వేలు దాటితే ఒక శాతం ఛార్జి వసూలు చేస్తారు. ఈ యేడాది డిసెంబర్ 1 నుంచి ఈ నిబంధన అమలు చేయనున్నారు. టెలిఫోన్, మొబైల్, విద్యుత్ బిల్లులు, బీమా ప్రీమియాలను యుటిలిటీ బిల్లులు అంటారు. నిర్దిష్ట క్రెడిట్ కార్డుల కోసం ఈ బ్యాంకు లాయల్టీ ప్రోగ్రామ్‌ను అప్ డేట్ చేసింది. కొన్ని నిబంధనలను సవరించింది. అవి అక్టోబర్ ఒకటి నుంచి అమలవుతున్నాయి. ఈ మార్పులపై తమ



ఖాతాదారులకు ఇ-మెయిల్ పంపింది. స్మార్ట్ బై ప్లాట్ ఫాంలో ప్రతి కేలండర్ త్రైమాసికంలో ఆపిల్ ఉత్పత్తులకు పొందే రివార్డు పాయింట్ల రిడీమ్‌ను పరిమితం చేసింది. దీని వల్ల ప్రతి త్రైమాసికానికి ఒక సారి మాత్రమే చేసుకునే వీలుంటుంది. అక్టోబర్ 1 నుంచి ఈ నిబంధన అమల్లోకి వచ్చిన విషయం విదితమే.

# పెళ్లి చేసే కుటుంబాలకు వివాహ బీమా

**న్యూఢిల్లీ, అక్టోబరు 20:** వివాహ వేడుక స్థాయి, సర్వీసులను బట్టి బీమా కంపెనీలు ప్రీమియం నిర్ణయిస్తున్నాయి. భారీ కార్యక్రమం, విస్తృతమైన సర్వీసులకు కవరేజీ కావాలంటే ప్రీమియం కూడా ఎక్కువగా ఉంటుంది. సందర్భాన్ని బట్టి వెడ్డింగ్ ఇన్సూరెన్స్ కవరేజీ వివిధ రకాలుగా ఉంటుంది. లయబిలిటీ కవరేజీ, పాలసీదార్ల వల్ల ఇతరులకు ఏదైనా హాని, ఆస్తి నష్టం లాంటిది జరిగితే ఈ కవరేజీ వర్తిస్తుంది. అలాంటి సందర్భాల్లో ఏవైనా లీగల్ ఖర్చులు, చెల్లింపులు చేయాల్సి వస్తే ఇది ఉపయోగకరంగా ఉంటుంది. అయితే ఉద్దేశపూర్వకంగా చేసినట్లు తేలితే మాత్రం కవరేజీ వర్తించదని గుర్తుంచుకోవాలి. ఏదైనా కారణాల వల్ల పెళ్లి రద్దైనా లేదా వాయిదా పడినా క్యాన్సలేషన్ కవరేజీ ఉపయోగపడుతుంది. ఇలాంటి సందర్భాల్లో ఆర్థికంగా నష్టపోకుండా చూసుకునేందుకు ఇది తోడ్పడుతుంది. విలువైన వస్తువులుపాడైనా దాని కోసం ప్రత్యేకంగా కవరేజీ అందిస్తున్నారు. పేరొందిన బీమా కంపెనీలతో పాటు ప్రత్యేకంగా వెడ్డింగ్ ఇన్సూరెన్స్‌ను అందించే సంస్థలు కూడా ఉన్నాయి. కాబట్టి ఈ పాలసీని తీసుకునేటప్పుడు తమ నిర్దిష్ట అవసరాలపై ముందుగా ఒక అంచనాకురావాలి. ఎంత వరకు కవరేజీవస్తుంది. క్లెయిమ్‌ల ప్రక్రియ ఎలా ఉంటుంది మొదలైన వాటి గురించి బీమాసంస్థలను కనుక్కోవాలి. వెడ్డింగ్ ఇన్సూరెన్స్‌పాలసీల్లో యాడ్-ఆన్‌లు, రైడర్లు కూడా ఉంటున్నాయి. దుస్తులు మొదలుకుని హనీమూన్ వరకు ఇవి కవరేజినిస్తాయి. సాధారణంగా బడ్జెట్ మించిపోయినా, ఇతరత్రా మనసు మార్చుకుని వేరే ప్రణాళికలు వేసుకున్నా కవరేజీపైనా ప్రభావం ఉంటుంది. కాబట్టి పాలసీపరంగా దేనికి కవరేజీ ఉంటుంది, దేనికి మినహాయింపు ఉంటుందనే అంశాలను ముందుగా తెలుసుకోవాలి.



# ఐపిఒకు గోదావరి బయోరిఫైనరీస్

**ముంబై, అక్టోబరు 20:** 68యేళ్ల పురాతనమైన కంపెనీ గోదావరి బయోరిఫైనరీస్ తన ఐపిఒను మార్కెట్లో లిస్ట్ చేసేందుకు వస్తోంది. మెయిన్ బోర్డ్ కేటగిరీలో వస్తున్న ఐపిఒ దేశీయ స్టాక్ మార్కెట్ల నుంచి రూ.555 కోట్లను సమీకరించే లక్ష్యంతో ముందుకు వస్తోంది. ఈ క్రమంలో ఐపిఒ రిటైల్ ఇన్వెస్టర్ల కోసం అక్టోబర్ 23 నుంచి అక్టోబర్ 25 వరకు అందుబాటులో ఉండనుంది. ఇదే క్రమంలో యాంకర్ ఇన్వెస్టర్లకు ఐపిఒ ఒక రోజు ముందుగా అక్టోబర్ 22న తెరుచుకోనుంది. ఈ ఐపిఒ కోసం కంపెనీ తన ఒక్కో షేరు ప్రైస్ బ్యాండ్ ధరను రూ.334-352గా నిర్ణయించింది. కంపెనీ తన ఐపిఒలో తాజా ఇష్యూతో పాటు ఆఫర్ ఫర్ సేల్ కూడా ఉన్నట్లు వెల్లడించింది. మొత్తం ఐపిఒలో రూ.325కోట్లకు తాజా ఈక్విటీ షేర్లను ఇష్యూ చేస్తుండగా, మిగిలిన మొత్తం 65.3 లక్షల షేర్లను ప్రమోటర్లు ఆఫర్ ఫర్ సేల్ రూపంలో విక్రయించనున్నట్లు కంపెనీ వెల్లడించింది. ఈ క్రమంలో ప్రైవేట్ ఈక్విటీ సంస్థ మండల కేపిటల్ తనకున్న మొత్తం 49,26,983 వాటాలను కూడా ఆఫర్లో విక్రయానికి ఉంచింది. కంపెనీ తాజా ఐపిఒలో లాట్ పరిమాణాన్ని 42 షేర్లుగా ఉంచింది. దీంతో రిటైల్ ఇన్వెస్టర్లు కనీసం ఒక లాట్‌నకొనుగోలు కోసం రూ.14,748 పెట్టుబడిగా పెట్టాల్సి వస్తోంది. కంపెనీ షేర్లు ఈ క్రమంలో ఎన్ఎస్ఇ, బిఎస్ఇలో ఏకకాలంలో లిస్టింగ్ జరగనున్నాయి. ఇథనాల్ ఆధారిత కెమికల్స్‌తయారీ వ్యాపారంలో ఉన్న కంపెనీ వాస్తవానికి 1956లో స్థాపించబడింది. కంపెనీ ఉత్పత్తి పోర్ట్‌ఫోలియోలో బయో-ఆధారిత రసాయనాలు, చక్కెర, వివిధ రకాల ఇథనాల్, పవర్ ఉన్నాయి. ఈ ఉత్పత్తులు ఆహారం, పానీయాలు, ఔషధాలు, రుచులు-సువాసనలు, శక్తి, ఇంధనం, వ్యక్తిగత సంరక్షణ, సౌందర్య సాధనాల వంటి పరిశ్రమలలో ఉపయోగిస్తుంటారు.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.